ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం 19.07.2025 | సంపుటి : 11 సంచిక : 361 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370






## ప్రజా ఆస్తుల పరిరక్షణలో ముందున్నాం

- ఏడాదిలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాం
- రూ.30 వేల కోట్ల విలువైన స్థలాలను పరిరక్షించాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్(జనంసాక్షి):తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. హైడ్రా తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవ హారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరి చందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మిగతా 2లో..

## సీఎం దెబ్బకు కేసీఆర్ కుదేలు

ఏమీ చేయలేక ఫాంహౌజ్‌లో కూర్చున్నారు
కేదార్‌తో దుబాయ్‌లో పెట్టుబడులు పెట్టించిందెవరు?
సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల్లో తప్పేముంది? : ఎంపీ చామల



హైదరాబాద్(జనంసాక్షి): సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బకు కుదేలై మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చున్నారని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి మరింత మిగతా 2లో..

# పాలమూరు జిల్లాను పడావుజేసిండ్రు..



## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కంటే కేసీఆర్ పాలనలోనే ఎక్కువ అన్యాయం

### ఆదరించి ఎంపీగా చేస్తే మోసం చేసిండు

- ఆయన మోసపూరిత విధానాల వల్లనే నేడు పాలమూరు వెనకబాటుకు గురైంది
- శ్రీశైలం నిర్వాసితులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారు
- కాళేశ్వరం మూడేళ్లకే కూలడం నిర్లక్ష్యం కాదా?
- కేసీఆర్ పదేళ్ల పాలనపై ముఖ్యమంత్రి రేవంత్ ఘాటు విమర్శలు
- తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవద్దని ఏపీ సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి
- నాగర్‌కర్నూల్ జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ చేసిన ముఖ్యమంత్రి

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో (జనంసాక్షి):

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ లో దుఖిస్తున్నాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.అధికారం కోల్పోయి కాంగ్రెస్ పై చేస్తున్న విమర్శలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని , జిమ్మిక్కులు చేసినా పదేళ్ల పాటు నేనే ముఖ్యమం త్రిగా ఉంటానని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం జటప్రోల్ దగ్గర ప్రజాపాలన ప్రగతి బాటలో భాగంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవితో కలిసి భూమి మిగతా 2లో..



"తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగింది. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని పార్లమెంటుకు పంపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నా.. పాలమూరు-రంగారెడ్డికి అడ్డం పడొద్దు. డిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ అడ్డుకోవద్దు. ఒకనాడు పాలమూరును చంద్రబాబు దత్తత తీసుకున్నారు. మీరు బాధ్యతగా ఉండండి. మమ్మల్ని బతకనీయండి. మా ప్రాజెక్టులు మమ్మల్ని పూర్తి చేసుకోనివ్వండి. తెలంగాణ ప్రాజెక్టుల పూర్తికి మీరు సహకరించండి. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును రద్దు చేయండి. మీరు సహకరించకపోతే ఎలా పోరాడాలో మాకు తెలుసు. పాలమూరుకు పౌరుషముంది పోరాడి సాధించే శక్తి ఉంది. పోరాటానికి నాయకత్వం వహించే బాధ్యత నేను తీసుకుంటా"

– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## నగరంలో భారీ వర్షం



### హైదరాబాద్ ప్రధాన రహదారులన్నీ జలమయం

- పలు ప్రాంతాల్లో భారీగా వరద
- నీటిలో కొట్టుకుపోయిన వాహనాలు..కూలిన చెట్లు,
- పొంగిపొర్లుతున్న నాలాలు
- వర్షపునీరు నిలిచిపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు

హైదరాబాద్(జనంసాక్షి): నగరంలో భారీ వర్షం కురిసింది. ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. మియాపూర్, కూకట్‌పల్లి, ప్రగతినగర్, మూసాపేట, అమీంపేట, బేగంపేట, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, ఖైరతాబాద్, నాంపల్లి, కోఠి, చాదంఘాట్, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో వర్షం కురిసింది .సికింద్రాబాద్, అల్వాల్, తిరుమలగిరి, బోయిన్, మారేడ్‌పల్లి, తార్నాక, ఓయూ క్యాంపస్, హబ్సిగూడ, ఉప్పల్, నాచారం, మల్లాపూర్, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్, అశోక్‌నగర్, గాంధీనగర్, కవాడిగూడ, భోలక్‌పూర్, చిక్కడపల్లి, హిమాయత్‌నగర్‌లో వర్షం పడింది. మణికొండ, రాజేంద్ర నగర్, అత్తాపూర్, గండిపేట్, నార్సింగి, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో వర్షం కురవడంతో రోడ్లన్నీ నీటితో నిండిపోయాయి. పలుచోట్ల వర్షపునీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉప్పల్‌లో రోడ్డుపైకి మిగతా 2లో..

### రెండు రోజులు తెలంగాణలో భారీ వర్షాలు

వార్త 2లో

### వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండిఏ, వాటర్ వర్క్స్ , విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలి
- ఎస్డీఆర్‌ఎఫ్, హైడ్రా బృందాలు అప్రమత్తంగా ఉండాలి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

2లో

## రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులను ఆధునీకరిస్తాం

### తెలంగాణ వ్యాప్తంగా జలవిద్యుత్ కేంద్రాలను పర్యవేక్షిస్తున్నాం



- 1978లోనే రివర్స్ పంపింగ్ ఉన్న ప్రాజెక్టుగా ఘనత సాధించిన నాగార్జున సాగర్
- 10 సంవత్సరాలు బీఆర్ఎస్ నేతలు నీటి వాటాలు తేల్చకుండా నిద్రపోయారు
- ఇప్పుడు ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నాం
- సహకరించాల్సిందిపోయి.. విమర్శలు చేస్తారా..?: ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

నల్గొండ బ్యూరో(జనంసాక్షి):రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులన్నింటినీ పర్యవేక్షిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునీకరణ జరగాల్సి ఉందని చెప్పారు. నాగార్జునసాగర్ హైడ్రో పవర్‌ప్లాంట్‌ను భట్టి విక్రమార్క సందర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. "ఏడాదిలో 2వేల మెగావాట్ల అధిక విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అంచనాలకు మించి విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. హరిత విప్లవం కోసం కాంగ్రెస్ అనేక ప్రాజెక్టులు నిర్మించింది. ప్రపంచదేశాలకు పంట ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగింది" అని భట్టి విక్రమార్క అన్నారు.సీఎం స్థాయి వ్యక్తిని హౌలే, సన్నాసి అనడం ఏం భాష, ఏం సంస్కృతి టిఆర్ఎస్ నేతలు ప్రజాస్వామ్య పద్ధతిలో మిగతా 2లో..

## నేను లోకేశ్‌ను కలవలే..


### ఇది వట్టి బద్నాం..

లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న సీఎం రేవంత్
ఒక్క కేసులోనూ ఆధారం చూపడం లేదు
మీడియా సమావేశంలో కేటీఆర్ ఆగ్రహం

ఖమ్మం(జనంసాక్షి):తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని.. చివరికి గుండు సూదంత ఆధారం చూపలేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. ధైర్యం ఉంటే ఏం ఆధారాలు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం. దురలవాట్లకు ప్రజలు మిగతా 2లో..



## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..



కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టుల మృతి

చర్ల(జనంసాక్షి): ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్ జిల్లా అబూజ్‌మడ్ అడవుల్లో శుక్రవారం ఎన్‌కౌంటర్ జరిగింది. ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనాస్థలిలో మిగతా 2లో..

## కక్షతోనే పదేళ్లుగా మా బావను వేధిస్తున్నారు

### కేంద్రంపై రాహుల్ విమర్శలు



న్యూఢిల్లీ(జనంసాక్షి):గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావను (రాబర్ట్ వాద్రాను ఉద్దేశిస్తూ) వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు.ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీటు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు.గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. మిగతా 2లో..

## వినియోగంలోకి 'ఐఎన్‌ఎస్ నిస్తార్'

నౌకను ప్రారంభించి జాతికి అంకితం చేసిన కేంద్రమంత్రి సంజయ్ సేథ్



వార్త 9లో

## మూమునూరు ఎయిర్‌పోర్టుకు సహకరించని కేసీఆర్..

- ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూమి ఇవ్వలేదు
- వేగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు
- పనుల పరిశీలనకు వస్తున్న మంత్రి అశ్వినీ వైష్ణవ్
- యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిసి పొడిగింపునకు ఆమోదం: కేంద్రమంత్రికిషన్ రెడ్డి



హైదరాబాద్(జనంసాక్షి): వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట మిగతా 2లో..

## టీఆర్ఎఫ్..ఇకపై ఉగ్రవాద సంస్థ

### పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రకటించిన అమెరికా నిర్ణయాన్ని స్వాగతించిన భారత్

వాషింగ్టన్(జనంసాక్షి): పహల్గాం ఉగ్ర దాడికి సంబంధించి అగ్రరాజ్యం అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ దాడికి బాధ్యత వహించిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది.టీఆర్ఎఫ్ అనేది పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న 'లష్కరే తయిబా' ముసుగు సంస్థ అని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. "మా జాతీయ భద్రతా ప్రయోజనాలను కాపాడడం, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, పహల్గాం దాడికి న్యాయం కోసం అధ్యక్షుడు ట్రంప్ పిలుపునిచ్చారు. ఇదే మా పరిపాలన నిబద్ధతను చెబుతోంది" అని రూబియో తెలిపారు. 'ది రెసిస్టెంట్ ఫ్రంట్'ను విదేశీ ఉగ్రవాద సంస్థ గా, ప్రత్యేకంగా మిగతా 2లో..



## 1563 మంది భారతీయుల బహిష్కరణ

అమెరికా నుంచి స్వదేశానికి చేరుకున్న అక్రమ వలసదారులు
ప్రకటించిన భారత విదేశాంగ శాఖ

## జాతీయ భద్రత దృష్ట్యా భారత వాహనాలపై పన్నులు: అమెరికా

## నిబంధనలు పాటించడం తప్పనిసరి

దాడులకు పాల్పడినా, చోరీ చేసినా వీసా రద్దు
అమెరికా హెచ్చరిక

పై వార్తల వివరాలు 2లో

## మసూద్ అజార్ జాడ దొరికింది



పాక్ ఆక్రమిత కశ్మర్ పరిధిలోని గిల్జిట్ బాలిస్తాన్ ప్రాంతంలో సంచరించిన మసూద్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది

కరాచీ(జనంసాక్షి): గ్లోబల్ టెర్రరిస్టు, భారత మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు మసూద్ అజార్ తమ దేశంలో లేదని బుకాయిస్తు వస్తున్న పాకిస్తాన్ దొంగ బుద్ధి మరోసారి బయటపడింది.పాక్ చెబుతున్నది ఎంతమాత్రం నిజం కాదనే విషయాన్ని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు తేటతెల్లం చేశాయి. మసూద్ అజార్ పాక్‌లో ఉన్న విషయాన్ని భారత్ ఇంటెలిజెన్స్ నిఘా వర్గాలు పసిగట్టేశాయి.పీవోకే(పాక్ ఆక్రమిత కశ్మర్) పరిధిలో గిల్జిట్ బాలిస్తాన్ ప్రాంతంలో మసూద్ సంచరించిన మిగతా 2లో..

## ఆర్జీకార్ హత్యాచార నిందితులను టీఎంసీ కాపాడుతోంది

- మమతపై ప్రధాన మంత్రి మోదీ విమర్శలు
- బంగాల్ యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని వెల్లడి
- పశ్చిమబెంగాల్‌లో పలు అభివృద్ధి పనులకు ప్రధాని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



వార్త 2లో



## ఏసీపీ మహేష్ బాబు ఆకస్మిక మృతి

- పోలీసు ఉన్నతాధికారుల సంతాపం
- నేడు కరీంనగర్‌లో అంత్యక్రియలు

వార్త 12లో



సతీమణి డీఎస్పీ మాధవితో మహేష్‌బాబు

## భర్తతో శృంగారానికి నిరాకరించినా విడాకులు ఇవ్వొచ్చు

బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు

2లో

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
19.07.2025

# ప్రజా ఆస్తుల పరిరక్షణలో ముందున్నాం

వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు.

### ఒవైసీ కళాశాలపైనే పదేపదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు?

ఆక్రమణలను నివారించడంతో పాటు.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా. హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు.సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్‌లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం. ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి?ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకుముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదు" అని కమిషనర్ రంగనాథ్ అన్నారు.

# జాతీయ భద్రత దృష్ట్యా భారత వాహనాలపై పన్నులు: అమెరికా

వాషింగ్టన్(జనంసాక్షి):తాము భారత్ ఆటోమొబైల్, విడిభాగాలపై విధిస్తున్న పన్నులు ప్రపంచ వాణిజ్యసంస్థ నిబంధనల ప్రకారం రక్షణాత్మక వైఖరి కిందకు రావని అమెరికా తేల్చిచెప్పింది.తమ దేశ జాతీయ భద్రతను దృష్టిలోపెట్టుకొని మాత్రమే వాటిని విధించినట్లు పేర్కొంది. వీటిపై భారత్ ఎటువంటి ప్రతీకార సుంకాలు విధించడానికి అవకాశం లేదని వెల్లడించింది.

# నిబంధనలు పాటించడం తప్పనిసరి

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** అమెరికాలో నివసిస్తున్న విదేశీయులు అక్కడి నిబంధనలు కచ్చితంగా పాటించాలని భారత్‌లో అమెరికా రాయబార కార్యాలయం స్పష్టంచే సింది. ఒకవేళ ఇతరులపై దాడులకు పాల్పడినా, చోరీ చేసినా వీసా రద్దయ్యే ప్రమా దం ఉంటుందని పేర్కొంది.చట్టపరమైన చర్యలను ఎదుర్కోవడం తోపాటు భవిష్యత్తులో అమెరికా వీసా పొందడానికి కూడా అర్హత కోల్పోతారని తాజాగా ఒక ప్రకటనలో వెల్లడించింది. మళ్లీ అమెరికాలో అడుగుపెట్టే అవకాశం ఉండదని తేల్చిచెప్పింది. అమెరికాలో భారతీయ మహిళ ఒకరు దుకాణంలో చోరీ చేస్తూ పోలీసులకు దొరికిపోయిన నేపథ్యంలో అమెరికన్ ఎంబసీ ఈ హెచ్చరికలు జారీ చేసింది.

# 1563 మంది భారతీయుల బహిష్కరణ

- అమెరికా నుంచి స్వదేశానికి చేరుకున్న అక్రమ వలసదారులు
- ప్రకటించిన భారత విదేశాంగ శాఖ




**వాషింగ్టన్(జనంసాక్షి):** ఈ ఏడాది జనవరి 20న అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు అమెరికా 1,563 మంది భారతీయులను బహిష్కరించి స్వదేశానికి సాగనంపిందని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది.బహిష్కరించిన వారిలో ఎక్కువ మందిని వాణిజ్య విమానాల్లో తిప్పి పంపించిందని విదేశాంగ శాఖ అధికారి ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.ట్రంప్ తొలిసారిగా అధ్యక్షుడిగా సేవలందించిన కాలంలో మొదటి నెలలోనే 37,660 మంది వివిధ దేశాలకు చెందిన వలసదారులను బహిష్కరించడం గమనార్హం. జో బైడెన్ అధ్యక్షుడిగా ఉన్న కాలంలో కేవలం 3,000 మందిని మాత్రమే బహిష్కరించడం గమనార్హం. ప్రస్తుతం 18,000 వేలకుపైగా భారతీయులు సరైన పత్రాలు లేకుండా జీవిస్తున్నట్లు అమెరికా సిద్ధం చేసిన ఒక నివేదిక పేర్కొంది.

# పాలమూరు జిల్లాను పాడావుజేసిండ్రు..



పూజ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని అన్నారు.పాలమూరు జిల్లాలో నిర్మాణంలో ఉన్న పాలమూరు రంగారెడ్డి కల్వకుర్తి బీమా ప్రాజెక్టులను అడ్డుకోకుండా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు సహకరించాలని ఆయన సూచించారు. ముఖ్యం గా మహబూబ్ నగర్ జిల్లా ను ఎండబెట్టే రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించకపోతే ఉద్యమ బాట తప్పదని హెచ్చరించారు. ఐదేళ్ల కాలంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామని 18 నెలల్లో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని మరో ఏడాదిలో ఉద్యోగాలు ఇచ్చి చిత్తశుద్ధిని నిరూపించుకుంటామన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేదల సొంతింటి కలలును నిజం చేస్తున్నామన్నారు. రైతుల రుణభారాన్ని తీర్చడానికి ఒకే దఫా రెండు లక్షల రుణాన్ని మాఫీ చేసి 22 వేల కోట్లు ప్రభుత్వం భరించిందన్నారు. వరి వేస్తే ఉరి అని చెప్పిన టిఆర్ఎస్ చెప్పిందని,మేము అధికారంలోకి వచ్చిన తర్వాత గిట్టుబాటు ధరతో పాటు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతులను ఆదుకున్నామన్నారు. దట్టమైన అడవి కృష్ణా నది మధ్య ఉన్న కొల్లాపూర్ నేడు అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. బాక్రానంగం నాగార్జునసాగర్ జూరాల లాంటి భారీ ప్రాజెక్టులు నిర్మించే ఈ జిల్లా ప్రజలకు భరోసా కల్పించేందుకు పాలమూరు రంగారెడ్డిని రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. పాలమూరు నుండి ఎంపీగా నిలబడిన ప్రాజెక్టు నాసిరకంగా నిర్మించారన్నారు.నల్లగొండ రంగారెడ్డి మహబూబ్ నగర్ జిల్లాలకు సాగునీరు హైదరాబాద్ కు తాగునీరు ఇచ్చే భూములు ఇచ్చిన నిర్వాసితులకు 98 జీవో ఎందుకు అమలు చేయ లేదని ప్రశ్నించారు.బంజారాహిల్స్ లో ఉన్న తమ భూములు అమ్మేనా ఇల్లు నిర్మిస్తామని ఇచ్చిన హామీ ఏమైంది అన్నారు. హార్దిస్ ఆర్డీఎస్ ప్రాజెక్టు వరకు చేసిన పాదయాత్ర సందర్భంగా వాల్మీకిలను ఎస్టిలో చేర్పిస్తామన్న హామీ మర్చిపోయారని గుర్తు చేశారు. పాలమూరు రంగారెడ్డి జూరాల కెఎల్ఐ బీమా నెట్టంపాడు వంటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటామన్నారు. గతంలో ఈ జిల్లా మంత్రులుగా ఉన్న వారు కేసీఆర్ కు సద్దులు మోశారే తప్పా అభివృద్ధి చేయలేదన్నారుమహిళా సంఘాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వ కార్యాలయాలలో క్యాంటీన్లు ఆర్టీసీ బస్సులు పెట్రోల్ బంకులు వంటి నిర్వహణ వారికి ఇస్తున్నామన్నారు. శిల్పారామం దగ్గర మహిళల ఉత్పత్తుల ప్రదర్శన




ప్రపంచ దేశాలను ఆకట్టుకుందని గుర్తు చేశారు.ఈ భహిరంగ సభలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి జి మధుసూదన్ రెడ్డి చిక్కుడు వంశీకృష్ణ అనిరుద్ రెడ్డి కూచుకుల్ల రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్ డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి,సంపత్ కుమార్, సరిత తిరుపతయ్య, శివకుమార్, ఓబేదుల్లా కోత్వాల్ తదితరులు పాల్గొన్నారు.

**మదన గోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి**

కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో శ్రీ మదన గోపాల స్వామి దేవాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శుక్రవారం జటప్రోలులో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి హాజరైన సీఎం ఇక్కడి పురాతన మదన గోపాల స్వామి ఆలయంలో స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో సీఎం పేరిట అర్చన చేసిన అర్చకులు ఆయనను వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా సి ఎం రేవంత్ రెడ్డి ఆలయ చరిత్రను పూజారులను అడిగి తెలుసుకున్నారు. కాగా అంతకు ముందు సీఎం రేవంత్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, డాక్టర్ వాకిటి శ్రీహరి, జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ భట్టి మల్లు రవితో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్ పాల్గొన్నారు.

# టీఆర్ఎఫ్..ఇకపై ఉగ్రవాద సంస్థ

నియమితమైన గ్లోబల్ టెర్రరిస్ట్ ఆర్గనైజేషన్‌గా అమెరికా గుర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. 2008 ముంబయి ఉగ్రదాడి తర్వాత భారత్‌లో చోటుచేసుకున్న దాడుల్లో పహల్గాం ఘటనే అతిపెద్దదని అధికారిక ప్రకటనలో మార్క్ రూబియో వెల్లడించారు. భారత భద్రత దళాలపై గతంలో జరిగిన పలు దాడులకు టీఆర్ఎఫ్ బాధ్యత వహించిందని పేర్కొన్నారు.ఈ పరిణామాలను భారత్ స్వాగతించింది. "ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్-అమెరికా బలమైన సహకారానికి మరో నిదర్శనం ఇది. ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను ఉగ్ర సంస్థగా ప్రకటిస్తూ అమెరికా విదేశాంగ శాఖ తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తున్నాం. టీఆర్ఎఫ్ అనేది లష్కరే ముసుగు సంస్థ. పహల్గాంలో అనేక మంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంది. ఉగ్రవాదాన్ని ఎన్నటికీ సహించకూడదు" అని అమెరికాలోని భారత రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ పోస్ట్ చేశారు.ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ముష్కరులు విచక్షణారహితంగా విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. హిందువులను లక్ష్యంగా చేసుకొని ఈ దాడి నిర్వహించారు. దీంతో ప్రపంచమంతా ఈదాడిని ఖండించింది. అనంతరం భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్‌పై దాడులు చేపట్టి ఉగ్రమూకల క్యాంపులను ధ్వంసం చేసింది.

# వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ లో భారీ వర్షం నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఏ, వాటర్ వర్క్స్ , విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు.ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా బృందాలు, ఇతర విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షంతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతాల్లో ప్రజలు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# సీఎం దెబ్బకు కేసీఆర్ కుదేలు

దోచుకుంటామని కలలుగన్న కేసీఆర్ కుటుంబం ఆలోచనలను ప్రజలు ముందే గ్రహించి వారిని ఇంటికి పంపారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చామల మాట్లాడారు. "కేదార్ అనే వ్యక్తి దుబాయ్‌లో డ్రగ్స్ కారణంగా చనిపోయినట్లు తేలింది. ఆయనకు కేటీఆర్‌కు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దుబాయ్‌లో కేదార్‌తో పెట్టుబడులు పెట్టించిందెవరు? సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల్లో తప్పేముంది? గతంలో పదేళ్లు చర్చ లేకుండా అసెంబ్లీ నడిపారు. గతంలో జీవోలపై మంత్రులకే తెలియకుండా చేశారు. ఇప్పుడు రచ్చ, చర్చ అని ఆరోపణలు చేస్తున్నారు.కేంద్ర జలశక్తి శాఖ ఇరురాష్ట్రాల సీఎంలను దిల్లీకి పిలిపించింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలపై నెలకొన్న సమస్యలపై చర్చించేందుకే వారిని రప్పించినట్లు ప్రెస్‌నోట్‌కూడా విడుదల చేసింది. దానిని పక్కన పెట్టి బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చించారంటూ భారత రాష్ట్ర సమితి నేతలు ప్రెస్‌మీట్‌లు పెట్టి ఊదరగొట్టారు. ఇలా చేయడం సరికాదు" అని చామల పేర్కొన్నారు.

# మామునూరు ఎయిర్‌పోర్టుకు సహకరించని కేసీఆర్

యూనిట్‌ను కోచ్, వ్యాగన్ల నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు- పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని రెడ్డి గుర్తుచేశారు. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ శనివారం రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు.

# కక్షతోనే పదేళ్లుగా మా బావను వేధిస్తున్నారు

హరియాణాలోని శికోహ్‌పుర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. ఈ క్రమంలో గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్‌లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చింది. వాద్రాకు చెందిన రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను జప్తు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

ఏకే 47, ఎస్ఎల్ఆర్ రైఫిల్ సహా ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు.అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా సమాచారం మేరకు కేంద్ర బలగాలతో కలిసి రాష్ట్ర పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులు జరపగా.. భద్రతా దళాలు ప్రతిస్పందించాయి. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని, ఇందులో ఆరుగురు మావోయిస్టులు మరణించారని అధికారులు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని, ఆపరేషన్ ముగిసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

# హైడల్ ప్రాజెక్టులను ఆధునీకరిస్తాం

ఉండాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన నాగార్జునసాగర్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. మన భాషనే ప్రజలు నేర్చుకుంటారు.. టిఆర్ఎస్ నేతలు రాష్ట్ర ప్రజలకు ఏం నేర్పాలి అనుకుంటున్నారని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. పదేళ్లు అధికారం పోయింది అనే భాషతో సమాజం సిగ్గుతో తలదించుకునేలా టిఆర్ఎస్ నేతలు మాట్లా డుతున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన నీళ్ల తప్పులను సరిదిద్దుతున్నారు, 10 సంవత్సరాలు టిఆర్ఎస్ నేతలు ఏం తేల్చకుండా నిద్రపోయారు, వారు నిద్రపోతే మేము నీళ్ల వాటాలు తెలుస్తున్నాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. నీళ్లపై గట్టిగా వాదనను వినిపించి వస్తే దారాదత్తమని టిఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు.. అసెంబ్లీ ఎన్నికల్లో వీళ్ళకు ప్రజలు బుద్ధి చెప్పారు.. పార్లమెంటు ఎన్నికల్లో కారు సారు 16 అంటే.. గుండు సున్నా ఇచ్చారు అయినా టిఆర్ఎస్ నేతల తీరు మారడం లేదని విమర్శించారు. శ్రీశైలం ఎగువ భాగాన ఎత్తిపోతల పథకం ఎవరి పాలనలో ఏర్పాటు అయ్యింది అని ప్రశ్నించారు, ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీకి వెళ్లాలని పెద్ద ఎత్తున ఆందోళన చేసిన పోకుండా టిఆర్ఎస్ నేతలు నిద్రపోయి వాళ్ల ప్రాజెక్టులు కట్టుకునే అవకాశం కల్పించారు.. ఆ తర్వాత కెసిఆర్ ఆంధ్రప్రదేశ్ కు వెళ్లి బేసిన్లు లేవు.. బేషజాలు లేవు అని ప్రకటించారు, వారి కాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ప్రస్తుతం నీటి సమస్య వచ్చేది కాదని డిప్యూటీ సీఎం తెలిపారు. 10 సంవత్సరాల పాలనా కాలంలో టిఆర్ఎస్ నేతలు ఒక్క నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్టులను కట్టారా అని ప్రశ్నించారు. మీరు 8500 కోట్లు ఖర్చుపెట్టి మొదలుపెట్టిన సీతారామ ప్రాజెక్టు ఎందుకు పనికి రాకుండా పోతే మేము అధికారంలోకి రాగానే 100 కోట్లు ఖర్చుపెట్టి రాజీవ్ లింకు కెనాల్ ద్వారా గోదావరి నీటిని కృష్ణ కాలువలకు అనుసంధానం చేశామని తెలిపారు.పండిట్ నెహ్రూ మొదలుకొని ఇందిరా గాంధీ వరకు హరిత విప్లవం పేరిట దేశంలో ఆహార కొరత లేకుండా చేయడమే కాదు విదేశాలకు ఆహార పదార్థాలు ఎగుమతి చేసే స్థాయికి ఈ దేశాన్ని అభివృద్ధి పరిచారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రైతాంగ సోదరులకు తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసాం, అధికారంలోకి వచ్చిన మూడు నెలలు వ్యవధిలోనే 21 వేల కోట్లు బ్యాంకులకు జమ చేశామని వివరించారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపు సెట్లుకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తూ రైతుల పక్షాన ప్రభుత్వమే విద్యుత్ శాఖకు ప్రతి సంవత్సరం 12,500 కోట్లు జమ చేస్తుందనిఉపముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

# మసూద్ అజార్ జాడ దొరికింది

విషయాన్ని తాజాగా వెల్లడించాయి. మసూద్ అజార్ కదలికల్ని అత్యంత దగ్గరగా నిశితంగా పరిశీలిస్తున్న భారత్ ఇంటెలిజెన్స్.. బహవల్పూర్‌కు వెయ్యి కిలోమీటర్ల దూరంలో మసూద్ నివాస జాడలు ఉన్నట్లు తెలిపింది. ఇటీవల మసూజ్ అజాయర్ స్కర్దూ, సద్‌పారా ఏరియాల్లో కనిపించిన విషయాన్ని కూడా ఇంటెలిజెన్స్ స్పష్టం చేసింది. అక్కడ ప్రధానంగా పలు ప్రైవేటు, గవర్నమెంట్ గెస్ట్ హౌస్‌ల్లో మసూద్ కనిపించాడు. కాగా, ఇటీవల ఆల్ అజీరాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి బిల్వాల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ.. మసూద్ అజార్ తమ దేశంలో లేడంటూ చెప్పుకొచ్చారు.

# ఆర్జీకార్ హత్యాచార నిందితులను టీఎంసీ కాపాడుతోంది

**కోల్‌కతా(జనంసాక్షి):**అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలన్న భారత్ సంకల్పం గురించి ఇప్పుడు ప్రపంచమంతా చర్చ జరుగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. దేశంలో కనిపిస్తున్న మార్పులే అందుకు కారణమని, వాటిపైనే అభివృద్ధి చెందిన భారత్ అనే భవనం నిర్మితమవుతుందని చెప్పారు. బంగాల్‌లో ఆయిల్, గ్యాస్, పవర్, రైల్, రోడ్డు రంగాలకు సంబంధించి 5వేల 4వందల కోట్ల వ్యయంతో కూడిన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.



# నగరంలో భారీ వర్షం

భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాక పోకలకు అంతరాయం కలిగింది. ఉప్పల్ స్టేడియం నుంచి హబ్సిగూడ వరకు భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. యూస ఫ్‌గూడ, కృష్ణానగర్ ప్రాంతాల్లో కొన్నిచో ట్ల మ్యాన్‌హోళ్లు తెరుచుకున్నాయి. నా చారం భవానీనగర్‌లో మోకాలి లోతు వరద నీరు ప్రవహిస్తోంది.

### రెండు రోజులు తెలంగాణలో భారీవర్షాలు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో రెండు రోజుల పాటు భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శనివారం వరకు ఉరుములు మెరుపులతో భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. శుక్రవారం వరంగల్, మహబూబాబాద్, యాదాద్రి, ఉమ్మడి నల్గొండ, నాగర్‌కర్నూలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం హనుమకొండ, వరంగల్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీవర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది

# నేను లోకేశ్‌ను కలవలే..

దూరంగా ఉండాలి. నేను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. నేను ఏం చేసినా.. బాజాప్త చేస్తా. నేను ఏపీ మంత్రి లోకేశ్‌ను కలవలేదు.. ఒక వేళ కలిసినా తప్పేంటి? నారా లోకేశ్ నాకు మంచి మిత్రుడు.. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన పక్క రాష్ట్రం మంత్రి.. నాకు తమ్ముడి లాంటి వారు. డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. రేవంత్‌రెడ్డి 20 నెలల్లో చేసింది శూన్యం. నా విషయంలో ఓసారి డ్రగ్స్ అంటారు, ఓ సారి కార్ రేసింగ్ అంటున్నారు. రేవంత్‌రెడ్డి వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం చేకూరలేదు. గాసిప్‌ల మాయలో పడి.. ఆరు గ్యారంటీలను మర్చిపోదామా? బనకచర్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. దిల్లీ భేటీ అజెండాలో బనకచర్ల అంశమే లేదన్నా రు. దిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేశారు. చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నారు. 420 హామీల విషయంలో కాంగ్రెస్‌తో ఫుట్‌బాల్ ఆడటం ఖాయం అని కేటీఆర్ అన్నారు. శక్రవారం కెటిఆర్ ఖమ్మం జిల్లాలో పర్యటించారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ కార్యకర్తలతో ఏర్పాటు- చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేయించడం లేదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయటపెడతా అని అన్నారు. రేవంత్ ప్రెస్‌మీట్‌కు యువత దూరంగా ఉండాలను సూచించారు. రేవంత్ పిరికి సన్నాసాని.. చర్చకు రమ్మంటే పారిపోతున్నాడని ఫైరయ్యారు. రేవంత్‌రెడ్డి మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని... చిట్‌చాట్‌లో చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్‌లా తాను దొంగను కాదని.. సంచులు మోయలేదని అన్నారు. బనకచర్లపై చంద్రబాబును కలవబోనని చెప్పి.. ఢిల్లీలో కలిసి దొరికారని అన్నారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పజెప్పి తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. ఢిల్లీలో దొరికిన దొంగ అ-టె-న్షన్ డైవర్షన్ కోసమే పిచ్చివాగుడు వాగుతున్నదని సీఎంపై నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

# భర్తతో శృంగారానికి నిరాకరించినా విడాకులు ఇవ్వొచ్చు

బాంబే హైకోర్టు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**విడాకుల అంశానికి సంబంధించి బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భర్తతో శృంగారానికి నిరాకరించడం, వివాహేతర సంబంధాలున్నాయని అతడిని అనుమానించడం క్రూరత్వంతో సమానమని స్పష్టం చేసింది.విడాకులు పొందేందుకు వీటిని కారణాలుగా పేర్కొనవచ్చని తెలిపింది. ఫ్యామిలీ కోర్టు మంజూరు చేసిన విడాకులను సవాలు చేస్తూ ఓ మహిళ వేసిన పిటిషన్‌ను ఈ సందర్భంగా తోసిపుచ్చింది.విడాకులకు అనుమతిస్తూ ఫ్యామిలి కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ ఓ మహిళ బాంబే హైకోర్టును ఆశ్రయించింది. తనకు నెలకు రూ.లక్ష భరణం చెల్లించాలని విజ్ఞప్తి చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ రేవతి మోహితే డెరే, జస్టిస్ నీలా గోఖలేల ధర్మాసనం విచారించింది. తోటి ఉద్యోగులు, అతడి స్నేహితుల ముందు ఆమె ప్రవర్తించిన తీరు దారుణంగా ఉందని భావించాల్సి వస్తుందని పేర్కొంది. అంతేకాకుండా దివ్యాంగురాలైన భర్త సోదరి, ఆయన



కుటుంబీకుల పట్ల ఉదాసీనత చూపించడం కూడా అతడి బాధకు కారణాలుగా అభిప్రాయపడింది. 2013లో వివాహం చేసుకున్న ఆ జంట.. ఆ ఏడాది తర్వాతి నుంచి విడివిడిగా ఉంటోంది. శృంగారానికి నిరాకరించడంతోపాటు వివాహేతర సంబంధాలున్నాయని అనుమానిస్తూ వేధిస్తోందని.. కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగుల ముందు ఇబ్బంది పెడుతూ మానసిక వేదనకు గురి చేస్తోందని భర్త ఆరోపించాడు. పుట్టింటికి వెళ్లిపోయినప్పటి నుంచి తనను పట్టించుకోవడం లేదని వాపోయాడు.ఇలా భార్య ప్రవర్తనతో తీవ్ర వేదనకు గురవుతున్నానని, విడాకులు మంజూరు చేయాలని కోరుతూ 2015లో పుణెలోని ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించాడు. విచారణ జరిపిన న్యాయస్థానం అందుకు అనుమతించింది. దీనిని సవాలు చేస్తూ ఆ మహిళ బాంబే హైకోర్టును ఆశ్రయించగా అక్కడ చుక్కెదురయ్యింది. అయితే, అత్తమామలు మాత్రమే తనను వేధించారని, భర్తపై తనకు ప్రేమ ఉందని, విడిపోవాలని కోరుకోవడం లేదని భార్య పిటిషన్‌లో పేర్కొనడం గమనార్హం.

# అర్హులందరికీ రేషన్ కార్డుల మంజూరు

- ఉచిత బియ్యం పంపిణీతో కడుపు నిండా తిండి తింటున్న పేదలు
- ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం ఏర్పాటు
- ప్రతి నిరుపేద వ్యక్తి రేషన్ కార్డు పొందే హక్కు ఉంది
- ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా
- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు/వెంకటాపూర్,జూలై 18(జనం సాక్షి):** రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ప్రతి నిరుపేద వ్యక్తి రేషన్ కార్డు పొందే హక్కు ఉందని రాష్ట్ర పంచాయతిరాజ్,గ్రామీణ అభివృద్ధి,గామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామ పంచాయతీ లో రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి రేషన్ కార్డు పత్రాలను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా నూతన పథకాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. రేషన్ కార్డులు మంజూరు కోసం గతంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయడం జరిగిందని, నేడు అర్హులైన వారందరికీ నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో 222 రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా జిల్లా యంత్రాంగం పూర్తి చేసిందని సంబంధిత అధికారులను అభినందించారు. సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడంతో కడుపునిండా తిండి తిని కంటి నిండా నిద్రపోతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి పలు వ్యాపారాల్లో అవకాశం కల్పిస్తూ మహిళా గ్రూపు సంఘాలకు ప్రభుత్వం 26 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందజేసిందని, పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఎవరు నిరాశ చెందవద్దని విడతల వారీగా నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలను చూసి ఓర్వలేక కొందరు రాజకీయం చేస్తున్నరని, గత పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. రానున్న రోజులలో సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని తొమ్మిది మండలాల్లోని నిరుపేదలు దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించి 6 వేల 207 కొత్త కార్డులను, 20 వేల 609 కార్డులో కుటుంబ సభ్యుల చేర్చడం జరిగినదని, అర్హులకు నూతన కార్డులను పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లాలో మొత్తం 97వేల 634 రేషన్ కార్డులు ఉండగా వారందరికీ మూడు నెలల సన్న బియ్యాన్ని సరఫరా చేయడం జరిగిందని అన్నారు. వెంకటాపూర్ మండలం లో587 నూతన కార్డ్ లు,పిల్లల ఆడింగ్ 1674 మందికి రేషన్ కార్డ్ కు లబ్ది కి అర్హత పొందారు. అంతకుముందు వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో కోటి 25 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన అంతర్గత సిసి రోడ్లకు డ్రైనేజీలను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్రలతో కలిసి ప్రారంభించారు. అనంతరం లక్ష్మీదేవి పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణం లో 5 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మంత్రి ప్రారంభించారు. బూర్గుపేట మారేడుగొండ చెరువు నుండి నీటి విడుదలను చేశారు. అడవి రంగాపూర్ గ్రామంలో 3.5 కోట్ల అంచనా వ్యయం తో నిర్మించనున్న 33/11 కె వి విద్యుత్ ఉపకేంద్రం ను శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేని,డిఎం డిసిఎస్ ఓ.రాంపతి,ఎలక్ట్రిసిటీ ఎస్ఈ మన్సూర్ నాయక్, డిఈ నాగేశ్వర రావు, ఇరిగేషన్ ఈఈ జగదీశ్వర్, తహసిల్దార్ గిరి బాబు, ఎంపిడిఓ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

- ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం
- స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది
- బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్, జులై 18 (జనంసాక్షి) :** హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని, చెరువులను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు- చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతోపాటు స్థానిక ప్రజాప్రతి నిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తి స్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ దూకుడుగా వ్యవహరించడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్ మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటు-ంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆక్రమణలను నివారించడంతో పాటు-.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా అని, ఇదంతా హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్‌లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం. ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి? సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకుముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదని కమిషనర్ రంగనాథ్ అన్నారు.

## బెల్లంపల్లి పట్టణంలో
# ఏసీబీ దాడులు



**బెల్లంపల్లి, జులై 19, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలో ఏసీబీ దాడులు కలకలం రేపాయి. ముప్పై వేలు లంచం తీసుకుంటూ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీకి చిక్కారు. వివరాల్లోకి వెళితే బెల్లంపల్లి పట్టణానికి చెందిన నరాల శంకర్ అనే లేబర్ కార్మికుడు చనిపోతే అతనికి రావలసిన రూ.1 లక్ష 40 వేలు ప్రభుత్వ సహాయం కోసం మృతుని భార్య అర్జీ పెట్టారు. 40 వేల రూపాయల లంచం ఇస్తే కాని బిల్లు పాస్ కాదని అసిస్టెంట్ లేబర్ అధికారి సుకన్య మృతుని భార్యతో డిమాండ్ చేశారు. మృతుని భార్య చేసేదేమీ లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించ్చారు. 30 వేల రూపాయలు సుకన్య అసిస్టెంట్ రాజేశ్వరి కి బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి పార్కులో ఇస్తుండగా వరంగల్ ఏసీబీ సాంబయ్య పట్టుకున్నారు. ఏసిబి డిఎస్పి సాంబయ్య మాట్లాడుతూ శంకర్ కు రావలసిన 1 లక్ష 40 వేల రూపాయలు రావాల్సి ఉండగా అందుకుగాను 40 వేల రూపాయలు ఇస్తే గాని నీ బిల్ పాస్ కాదని డిమాండ్ చేయడంతో చేసేదేంలేక ఏసీబీని ఆశ్రయించినట్టు 30 వేల రూపాయలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్టు ఏసీబీ తెలిపారు.

# బీసీ సీఎంను చేసే దమ్ముందా?

- అలా చేస్తే..నేనూ రాజీనామా చేస్తా
- సిఎం రేవంత్‌కు బిజెపి అధ్యక్షుడు రామ్ చందర్‌రావు సవాల్



**మెదక్, జులై 18(జనంసాక్షి) :** బీజేపీ బీసీల పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా బీసీ వర్గానికి చెందినవారని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ బీసీని ముఖ్యమంత్రిగా నియమించాలి, అలా చేస్తే తాను కూడా పదవికి రాజీనామా చేస్తానని రామచందర్ రావు సవాల్ విసిరారు. కేంద్ర క్యాబినెట్‌లో 20 మంది బీసీలు ఉన్నారని గుర్తు చేశారు. బీసీల రిజర్వేషన్లకు 42 శాతం మద్దతు ఇస్తామని, ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొస్తే బీజేపీ సహకరిస్తుందని స్పష్టం చేశారు. బీసీల బిల్లులో 10 మంది ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే బీసీలకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా నర్సాపూర్‌లో జరిగిన కార్యక్రమంలోమాట్లాడారు. అంతకుముందు ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రరావు వెంట ఎంపి రఘునందనరావు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ.. మతప్రాధాన్యత రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తెలిపారు. దేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుందని, బీజేపీ అవినీతి రహిత పాలన సాగిస్తోందని రామచందర్ రావు అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీకి పునర్వైభవం తీసుకురావాలని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. బీజేపీ కేవలం పట్టణాల్లోనే కాదు, గ్రామాల్లో కూడా బలంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఇప్పటివరకు 12 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చిందని, బీజేపీ ఒక్క పైసా ఇవ్వలేదన్న ఆరోపణలు కావాలని చేస్తున్నారని రామచందర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 మోసపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఆరు గ్యారెంటీ-లను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని రామచందర్ రావు ఆరోపించారు. గత ప్రభుత్వం లో ఉమ్మడి మెదక్ జిల్లాకు ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి ఉన్నా అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. ఇంతకుముందు ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పటికీ, మెదక్ జిల్లాకు అన్యాయం జరిగిందని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, కొత్త రైల్వే స్టేషన్లు, కొత్త జాతీయ రహదారులు బీజేపీ వల్లే వచ్చాయని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ తప్పనిసరిగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపి రఘునందన్ రావు మాట్లాడుతూ బిజెపికి ఆదరణ పెరిగిందని, మోడీ పాలనపట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు. జిల్లాల్లోనూ బిజెపి పట్ల ప్రజలు మొగ్గ చూపుతున్నారని అన్నారు.

## భూముల కుంభకోణంలో
# లాలూకు చుక్కెదురు

- విచారణ నిలిపివేయాలన్న పిటిషన్ కొట్టివేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, జులై 18 (జనంసాక్షి) :** భూములకు ఉద్యోగాల కుంభకోణం లో బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కు చుక్కెదురైంది. ఈ కేసులో ట్రయల్ కోర్టు విచారణను నిలిపివేసేలా ఢిల్లీ హైకోర్టుకు ఆదేశాలివ్వాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో ఈ కేసు విచారణ యథాతథంగా కొనసాగ నుంది. ఇండియన్ రైల్వేస్ వెస్ట్ సెంట్రల్ జోన్ జబల్‌పూర్‌లో గ్రూప్-డి నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన కేసు ఇది. 2004-2009 మధ్య లాలూ ప్రసాద్ రైల్వేశాఖ మంత్రిగా ఉన్నారు. ఉద్యోగాలకు ప్రతిగా అభ్యర్థులు లాలూ కుటు-ంబసభ్యులు, సన్నిహితులకు భూములు బదలాయించారని ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీల ఆరోపణగా ఉంది. ఈ క్రమంలో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్‌ఐఆర్‌ను కొట్టివేయాల్సిందిగా లాలూ ప్రసాద్ అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. అయితే అత్యున్నత న్యాయస్థానం ఇందుకు నిరాకరించింది. విచారణను త్వరతగతిన పూర్తి చేయాల్సిందిగా ఢిల్లీ హైకోర్టును న్యాయమూర్తులు ఎంఎం సుంద్రేష్, ఎన్.కోటీ-శ్వర్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. హైకోర్టు ముందు జరుగుతున్న విచారణలో జోక్యం చేసుకోలేమని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. ప్రస్తుతానికి విచారణ కోర్టుకు లాలూ ప్రసాద్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. దీనికి ముందు, ఈ కేసులో ప్రత్యేక కోర్టు ముందున్న విచారణపై స్టే ఇచ్చేందుకు మే 29న ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఆగస్టు 12కు వాయిదా వేసింది.

# సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు



**బాసర, జూలై 18 (జనం సాక్షి) :** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శుక్రవారం ఉదయం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి సన్నిధికి వచ్చిన మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు వేద మంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం అర్చకులు మంత్రికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మహంకాళి,దత్తాత్రేయ స్వామిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం వసతి గృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రికి నిర్మల్ పెయింటింగ్స్ చిత్రపటం బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తోందని, బాసర నూతన ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మాస్టర్ ప్లాన్ అమలుపై ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రితో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంతకుముందు ఐఐఐటి వసతి గృహంలో మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ పాఠక్, ఈవో సుదర్శన్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా చూద్దాం

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్లో ఇంకుడు గుంత ను నిర్మించిన కలెక్టర్, డీసీపీ

**స్టేషన్ ఘన్పూర్, జూలై 18 (జనంసాక్షి) :** ఇంకుడు గుంతలు నిర్మించుకొని భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా చూసుకుందామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మన జిల్లా మన నీరు లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఇంకుడు గుంతల నిర్మాణాలు రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి ఇంకుడు గుంత నిర్మాణం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ భూగర్భ జలాల పరిరక్షణ అనేది ఒక సామజిక బాధ్యత అన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు, భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇంకుడుగుంతలు విరివిగా నిర్మిం చుకోవాలన్నారు. గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యాపర్యావరణం లో మార్పులు వస్తుంటాయాని, ఈ భూగర్భ జలమట్టం ప్రమాద స్థాయికి చేరక ముందే మేల్కొని భూగార్భ జల మట్టాన్ని పెంచవలసినఅవసరం ఎంతైనా ఉన్నద న్నారు. ఇందుకు ఇంకుడు గుంతలు ఒక మార్గమని, ఈ కార్యక్రమాన్ని వ్యక్తి గతంగా, సామాజిక పరంగా భారీ ఎత్తున చేపట్ట గలిగితే భవిష్యత్ తరాలకు కలు షితం లేని నీరు, స్వచ్ఛమైన నీరును అందించగలుగు తామన్నారు. మన జిల్లా మన నీరులో భాగంగా గ్రామ, మండల,జిల్లా స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయా లు,ఆసుపత్రులు,పాఠశాలలు మొదలగు వాటిలో ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టామని, ఇదే విధంగా ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత ఉండేలా ప్రజలు స్వచ్ఛందంగావచ్చి నిర్మాణం చేపట్టాలన్నారు. అనంత రం డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి వనమహో త్సవం లో భాగంగా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ పల్లి సి ఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, ఎస్ ఐ లు, ఫారెస్ట్ అధికారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు కొడుకు మృతి

- ఎగిరి అవతల పడ్డ తండ్రి

**జయశంకర్ భూపాలపల్లి, జులై 18 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామంలో పిడుగుపడి యువకుడు మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లారం గ్రామంలో మొగిలయ్య, సునీత అనే దంపతులు నివసిస్తున్నారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు నాగరాజు డిప్లొమా పూర్తి చేసి ఇంటి వద్ద తండ్రికి పొలం పనులకు సహాయం చేసేవాడు. బోరు మోటర్‌ను వెలికి తీసేందుకు తండ్రితో కలిసి నాగరాజు మానేరు నదిలోకి వెళ్లాడు. బోరులోని మోటార్‌ను బయటకు తీస్తుండగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తుంది. భారీ శబ్దంతో నాగరాజుపై పిడుగు పడడంతో అతడు ఘటనా స్థలంలో మృతి చెందాడు. తండ్రి మొగిలయ్య ఎగిరి రెండు మీటర్ల దూరంలో పడ్డాడు. ఈ ప్రమాదంలో మొగిలయ్య కాలుకు గాయాలయ్యాయి. దీంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# మందకృష్ణను కలిసిన బిజెపి నాయకులు



**నిర్మల్ బ్యూరో,జూలై 18(జనం సాక్షి) :** జిల్లా వికలాంగుల, చేయూత పింఛన్ దారుల మహాగర్జన సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథి గా విచ్చేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ను శు క్రవారం బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. మందకృష్ణను కలిసిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు అయ్యన్నగారి భూమయ్య,అంజు కుమార్ రెడ్డి,ఆడెపు సుధాకర్, సామ రాజేశ్వర్ రెడ్డి,దశరథ్ పోశెట్టి తదితరులు ఉన్నారు.

# టీచర్ల బదిలీ ఆపాలని వినతి



**ఏటూరు నాగారం, జులై 18(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సర్ప్లస్ స్కీమ్ కింద టీచర్ల బదిలీ ఆపాలని ఎంఈఓ కి విద్యార్థుల తల్లితండ్రులు వినతి పత్రం అందజేశారు. విద్యాసంవత్సరం మొదలై ఇప్పటికీ 36 రోజులవుతుంది, పిల్లల్లు ఉపాధ్యాయులు మంచి సమన్వయంతో వారి చదువులు ముందుకు తీసుకెళ్తున్నారు, ఈ క్రమంలో ఆకస్మాత్తుగా ఉపాధ్యాయ బదిలీ వల్ల పిల్లలు మరియు తల్లితండ్రులు చదువు పట్ల ఆందోళన చెందుతున్నారు. ఈ విద్యాసంవత్సరం అయిపోయే వరకు ఉపాధ్యాయ బదిలీలు ఆపాలని విద్యారులు, తల్లితండ్రులు కోరుతున్నారు.

# మల్నాడ్ కేసులో యజమానులకు చుక్కెదురు

**హైదరాబాద్, జులై 18 (జనంసాక్షి) :** మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో పబ్ యజమానులకు చుక్కెదురైంది. ఈగల్ టీమ్ మూడు పబ్బుల యజమానులపైన కేసులు నమోదు చేసింది. మల్నాడు రెస్టారెంట్ సూర్యతో ముగ్గురు పబ్ యజమాలతో సంబంధాలు ఉన్నట్లు- తెలిసింది. మూడు పబ్ యజమాలతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లుగా ఈగల్ టీం గుర్తించింది. పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం ప్రత్యేక ఏర్పాటు- చేసినట్లు బట్టబయలైంది. దీంతో వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానుల పైన కేసు నమోదు చేశారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు- సూర్య పేరొన్నాడు. క్వాక్ పబ్ రాజా శేఖర, కోరా పబ్ పృధ్వి వీరమాచినేని, బ్రాడ్ వే పబ్ ఓనర్ రోహిత్ మాదిశెట్టి ఎఫ్ఐఆర్ నమోదైంది. తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌ని కొట్టివేయాలని పబ్ యజమానులు హైకోర్టుకు వెళ్లారు. ఈ అభ్యర్థనను కోర్టు కొట్టివేసింది..

# భారతదేశంలో లింగ సమానత్వ సవాళ్లు




## ప్రయాణంలో 2025 గ్లోబల్ లింగ అంతరం నివేదిక

భారతదేశం ప్రపంచ ఆర్థిక శక్తిగా వేగంగా విస్తరిస్తున్న తరుణంలో, ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఇఎఫ్) ప్రచురించిన 2025 వార్షిక గ్లోబల్ లింగ అంతరం నివేదిక (జిజిజిఆర్) దేశంలో లింగ సమానత్వం సాధించిన ప్రగతిని విశ్లేషించడానికి ఒక కీలకమైన దృక్పథాన్ని అందిస్తుంది. ఈ నివేదిక ఒక సూక్ష్మ చిత్రాన్ని ఆవిష్కరిస్తుంది. భారతదేశం కొన్ని రంగాలలో ప్రశంసనీ యమైన ముందడుగు వేసినప్పటికీ పూర్తి లింగ సమానత్వాన్ని అడ్డుకుంటున్న నిరంతర లోతైన సవాళ్లను ఇది స్పష్టంగా నొక్కి చెబుతుంది. ఇది కేవలం గణాంకాల సమాహారం కాదు. ఇది మన సామాజిక ఆరోగ్యానికి ఆర్థిక సామర్థ్యానికి ఒక జీవనాడి వంటి ప్రతిబింబం. ఇది లోతైన ఆత్మపరిశీలన, పటిష్టమైన కార్యాచరణను ప్రోత్సహిస్తుంది.

జిజిజిఆర్ కేవలం ఒక ర్యాంకింగ్ కాదు. ఇది ప్రజా, ప్రైవేటు జీవితంలోని వివిధ కోణాలలో మహిళలు, పురుషుల మధ్య ఉన్న అసమాన తలను కొలవడానికి రూపొందించబడిన దత్తాంశ-ఆధారిత విశ్లేషణ నమూన. ఇది 0 (పూర్తి అసమానత) నుండి 1 (పూర్తి లింగ సమానత్వం) వరకు ఖచ్చితమైన కొలమానంలో పనిచేస్తుంది. 2006లో ప్రారంభమైనప్పటి నుండి ఈ నివేదిక జాతీయ ప్రగతిని బెంచ్ మార్క్ చేయడానికి, కీలక ఆందోళన రంగాలను గుర్తించడానికి, లింగ సమానత్వం సాధించడం వల్ల కలిగే అపారమైన సామాజిక-ఆర్థిక ప్రయోజనాలను స్పష్టం చేయడానికి ఒక అనివార్యమైన సాధనంగా ఉపయోగపడుతుంది.

ఈ నివేదిక విధానం పారదర్శకంగా, పటిష్టంగా ఉంటుంది. ఇది వివిధ వనరుల నుండి సేకరించిన ప్రాథమిక దత్తాంశాలను నిర్దిష్ట సూచికల కోసం స్త్రీ-పురుష నిష్పత్తులుగా మారుస్తుంది. మహిళలు పురుషుల కంటే మెరుగైన పనితీరును కనబరిస్తే ఆ స్కోరు 1.0 వద్ద పరిమితం చేయబడుతుంది. ఎందుకంటే ఈ సూచిక ప్రాథమిక ఉద్దేశ్యం సమానత్వం వైపు ఉన్న అంతరాన్ని కొలవడం తప్ప, మహిళల ఆధిక్యతను చూపడం కాదు. ఇది ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో, ముఖ్యంగా ఎస్డిజి 5 లింగ సమానత్వాన్ని సాధించడం, మహిళలు, బాలికలందరికీ సాధికారత కల్పించడంతో బలమైన సంబంధాన్ని కలిగి ఉంది. పేదరికాన్ని నిర్మూలించడం నుండి ఆర్థిక వృద్ధిని పెంపొందించడం వరకు మొత్తం పదిహేడు ఎస్డిజిని సాధించడానికి లింగ సమానత్వం ఒక ప్రాథమిక చోదక శక్తిగా గుర్తించబడింది.

2025 గ్లోబల్ లింగ అంతరం నివేదిక భారతదేశం ఉప-సూచికల స్కోరు




### 2025లో భారతదేశపు ప్రదర్శన- ఆందోళన కలిగించే అంశం:

2025 జిజిజిఆర్ భారతదేశానికి ఆందోళనకరమైన ధోరణిని వెల్లడిస్తుంది. దేశం మొత్తం ర్యాంక్ 148 దేశాలలో 131వ స్థానానికి జారిపోయింది. ఇది గత సంవత్సరం 129వ స్థానం నుండి రెండు స్థానాల క్షీణత. కేవలం 64.1% లింగ సమానత్వ స్కోరుతో, భారతదేశం తన మొత్తం లింగ అంతరాన్ని దాదాపు రెండు వంతులు మాత్రమే తగ్గించగలిగింది. ఈ ప్రదర్శ న భారతదేశాన్ని బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్ వంటి అనేక దక్షిణాసియా పొరుగు దేశాల కంటే వెనుకకు నెట్టివేస్తుంది. ఈ సాపేక్ష వెనుకబాటుతనం, విధానపరమైన జోక్యాలు ఉన్నప్పటికీ భారతదేశంలో మార్పు వేగం నెమ్మదిగా ఉందని సూచిస్తుంది. ఇది అంతర్లీన నిర్మాణపరమైన అడ్డంకులు లోతుగా పాతుకుపోయిన సామాజిక పక్షపాతాలు వేగవంతమైన ప్రగతిని నిరోధిస్తున్నా యని సూచిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక లింగ అంతరం ఒక్కటే ప్రస్తుత రేటుతో మూసివేయడానికి ఒక శతాబ్దం కంటే ఎక్కువ కాలం పడుతుందని అంచనా. భారతదేశపు గమనం ముఖ్యంగా ఆర్థిక భాగస్వామ్యం, రాజకీయ సాధికారతలో, వేగవంతమైన, లక్ష్మిత జోక్యాలు లేకపోతే, అది ఈ నెమ్మదిగా ఉన్న ప్రపంచ ప్రగతి కంటే కూడా వెనుకబడిపోయే ప్రమాదం ఉందని సూచి స్తుంది. ఇది ఎస్డిజి 5 కోసం 2030 గడువును చేరుకోవడంలో వైఫల్యం కావొచ్చు.

### నాలుగు ముఖ్య అంశాలపై పరిశీలన - భారతదేశపు స్థితి:

**ఆర్థిక భాగస్వామ్యం, అవకాశం: (స్కోర్: 40.7ర్యాంక్: 144వ):**

ఇది భారతదేశానికి అత్యంత సవాలుతో కూడిన అంశం. కేవలం 0.9 శాతం పాయింట్ల స్వల్ప మెరుగుదలతో 144వ స్థానంలో ఉంది. ప్రధాన సమస్య మహిళల శ్రామిక శక్తిలో నిరంతరం తక్కువ భాగస్వామ్యంలో ఉంది (సుమా రు 41.7%). ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యల్పంగా ఉన్న వాటిలో ఒకటి. ఈ భాగస్వామ్యంలో ఎక్కువ భాగం అసంఘటిత రంగం, వ్యవసాయం, తక్కువ-వేతన ఉపాధిలో కేంద్రీకృతమై ఉంది, కనీస ఆర్థిక భద్రతను అందిస్తుంది. వేతన వ్యత్యాసం మరొక సమస్య. మహిళలు, సగటున, సమానమైన పనికి పురుషుల వేతనాలలో సుమారు 73% మాత్రమే సంపాదిస్తారు. చెల్లింపు లేని సంరక్షణ పని భారం మహిళలు రోజుకు 289 నిమిషాలు, పురుషుల కంటే మూడు రెట్లు ఎక్కువ. ఈ వ్యత్యాసానికి తోడవుతుంది. ఇది మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని, ఉపాధి అవకాశాలను తీవ్రంగా పరిమితం చేస్తుంది. కార్పొరేట్ రంగంలో, మహిళలు చీఫ్-స్థాయి పాత్రలలో 17%, బోర్డు పదవులలో 20% మాత్రమే కలిగి ఉండటం 'గ్లాస్ సీలింగ్' కొనసాగింపును సూచిస్తుంది.

**విద్యా సాధన (స్కోర్: 97.1%):**

ఈ ఉప-సూచిక భారతదేశ బలమైన ప్రదర్శనగా నిలుస్తుంది, అక్షరాస్యత రేట్లు, అన్ని స్థాయిల విద్యలో నమోదులో దాదాపు సమానత్వాన్ని ప్రదర్శిస్తుంది. ఇది బాలికల విద్యకు దశాబ్దాల నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అయితే ఉన్నత విద్యలో లింగ-ఆధారిత వృత్తిపరమైన విభజన కొనసాగుతుంది. మహిళలు మానవీయ శాస్త్రాలు, విద్యపై దృష్టి సారిస్తుండగా, పురుషులు స్టెమ్ ( సైన్స్ టెక్నాలజీ, ఇంజనీరింగ్,మ్యాథ్స్) వ్యాపార రంగాలలో ఆధిపత్యం వహిస్తారు. ఈ నివేదికలో పూర్తి స్థాయిలో చేరని ఆందోళన డిజిటల్ లింగ అంతరం. గ్రామీణ మహిళలకు సాంకేతికతకు పరిమిత ప్రాప్యత వారి విద్యా ప్రగతిని ఆర్థిక ఏకీకరణను నిరోధిస్తుంది.

**ఆరోగ్యం, మనుగడ (స్కోర్: 95.4%):**

ఈ కోణం స్వల్ప మెరుగుదలను చూపినప్పటికీ అంతర్లీన సామాజిక అసమానతలను హైలైట్ చేస్తుంది. పురుషుల కంటే భారతీయ మహిళలకు తక్కువ ఆరోగ్యకరమైన ఆయుర్దాయం, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణకు ప్రాప్యత లేకపోవడం, తగినంత పోషకాహారం లేకపోవడం (57% మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు), హింస లేదా నిర్లక్ష్యానికి ఎక్కువ హానిని సూచిస్తుంది.

**రాజకీయ సాధికారత (స్కోర్: క్షీణించింది):**

ఈ సూచికలో 2025లో భారతదేశానికి తిరోగమనం కనిపించింది. జాతీయ పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం 14.7% నుండి 13.8%కి తగ్గింది. మంత్రి పదవులలో వారి వాటా 6.5% నుండి 5.6%కి పడిపోయింది. రాజ్యాంగ (106వ సవరణ) చట్టం 2023 (నారీ శక్తి వందన్ అధినియం) ద్వారా లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు రిజర్వేషన్లు ఉన్నప్పటికీ జిజిజిఆర్ అంచనా దాని అమలుకు ముందున్న కాలాన్ని ప్రతిబింబిస్తుంది. స్థానిక స్వపరిపాలనలో (పంచాయతీ రాజ్ సంస్థలు) మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉన్నప్పటికీ ఇది జిజిజిఆర్ ద్వారా పూర్తిగా కొలవబడదు.


### భారతదేశానికి భవిష్యత్ మార్గం- సహకార ఆవశ్యకత:

గ్లోబల్ లింగ అంతరం నివేదిక ఒక అమూల్యమైన బాహ్య అంచనా సాధనం. భారతదేశానికి 2025 నివేదిక ఆత్మపరిశీలన, సమన్వయ చర్యకు పిలుపునిస్తుంది. తన అపారమైన జనాభా డివిడెండ్ను ఉపయోగించుకోవ డానికి సమగ్ర, స్థిరమైన వృద్ధిని సాధించడానికి భారతదేశం అనేక కీలక రంగాలలో తన ప్రయత్నాలను తీవ్రతరం చేయాలి. దీనికి బహుముఖ విధానం అవసరం. మొదటిగా మహిళల ఆర్థిక భాగస్వామ్య నాణ్యతను పెంచడానికి పనిని క్రమబద్ధీకరించడం, సమాన పనికి సమాన వేతనం, మహిళా వ్యవస్థాపకులకు మద్దతు అవసరం. రెండవది చెల్లింపు లేని సంరక్షణ పని భారాన్ని పరిష్కరించడం ముఖ్యం. బాలల వృద్ధుల సంరక్షణ సేవలను విస్తరించడం. మూడవది ఆరోగ్య అసమానతలను సరిచేయడానికి సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, రక్తహీనత, పోషకాహార లోపంపై ప్రచారాలు, లింగ-ఆధారిత ఆరోగ్య వివక్షను సవాలు చేయడం అవసరం. నాలుగవది అర్థవంతమైన రాజకీయ ప్రాతినిధ్యాన్ని నిర్ధారించడం కేవలం రిజర్వేషన్లకు మించి ఉంటుంది. దీనికి ఒక సమగ్ర రాజకీయ వాతావరణాన్ని పెంపొందించడం, మహిళా నాయకులకు అవకాశాలు కల్పించడం అవసరం. చివరగా, లోతుగా పాతుకుపోయిన సామాజిక నిబంధనలను పితృస్వామ్య ఆలోచనా విధానాలను సవాలు చేయాలి. విస్తృత అవగాహన ప్రచారాలు, చిన్నతనం నుండే లింగ సమానత్వాన్ని ప్రోత్సహించే విద్యా సంస్కరణల ద్వారా. ప్రభుత్వేతర కార్యక్రమాలకు మించి, ప్రైవేట్ రంగం పాత్ర కీలకం. ఇది సౌకర్యవంతమైన పని ఏర్పాట్లు, సమాన వేతనం, సమగ్ర బాలల సంరక్షణ మద్దతు ద్వారా సమగ్ర కార్యాలయాలను ప్రోత్సహిస్తుంది. పౌర సమాజ సంస్థలు, అట్టడుగు మహిళా సంఘాలు, సమాజ నాయకుల సహకారం అట్టడుగు స్థాయి మార్పును నడిపించడంలో ప్రాథమికమైనది. నిజంగా సమానమైన భవిష్యత్ దిశగా మార్గం కఠినమైనది. దీనికి నిరంతర రాజకీయ సంకల్పం, వ్యవస్థాగత సంస్కరణలు, ఒక సమిష్టి సామాజిక నిబద్ధత అవసరం. కానీ భారతదేశం తన పూర్తి సామర్థ్యాన్ని గ్రహించడానికి, ప్రపంచ వేదికపై తన ఆకాంక్షలను నెరవేర్చుకోవడానికి ఇది ఒక సంపూర్ణ ఆవశ్యకత.



కింజరాపు అమరావతి
82472 86357

# అతడే ఒక ప్రభంజనం!



ప్రొఫెసర్ యాదనాల ప్రభంజన్ కుమార్ యాదవ్ తెలంగాణ సమాజంలో పరిచయం అవసరం లేని ప్రముఖ విద్యావేత్త. కవి రచయిత. సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమకారుడు, బహుజన ఉద్యమకారుడి గా ఇలా బహుముఖ కోణాల్లో తన పాత్రను మహొన్నతంగా నిర్వర్తించా రు. అతడే ఒక ప్రభంజన పథంగా నిలిచారు. ప్రస్తుతం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని గూడూరు ఆయన స్వస్థలం. సాహిత్యం, ఉద్యమం నేపథ్యం గల ప్రాంతం నుంచి వచ్చిన ఆయన సాహిత్యంలోనూ ఉద్యమాల్లోనూ తన ప్రత్యేకతను లిఖించుకున్నారు. కొద్దికాలంగా క్యాన్సర్ మహమ్మారితో పోరాడి తనువు చాలించారు. ఇప్పుడు ఒక ధిక్కార స్వరం, అణగారిన జనాల గొంతుక మూగబోయింది. అణగారిన వర్గాల రాజ్యాధి కారం కోసం.. సామాజిక న్యాయం సాధన కోసం.. సామాజిక తెలంగాణ కోసం పరితపించి, ఆరాటపడి పోరాటం కొనసాగిస్తూనే తనూ తుది శ్వాస వదిలాడు. ఈ సందర్భంగా ఆయనతో నాకున్న కొద్దిపాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నాను.

గత పాతికేళ్ల కిందట యువజనోద్యమాల్లో నేను చురుకుగా పాల్గొంటున్నప్పుడు ప్రభంజన్తో పరిచయం ఏర్పడింది. శ్రీ సోమనాథ కళాపీఠం నిర్వహించిన కార్యక్రమాల్లోనూ, కొన్ని పుస్తకాల ఆవిష్కరణ సందర్భంలోనూ వారితో కలిసి మాట్లాడిన సందర్భాలు అరుదుగా ఉన్నా యి. అణగారిన తరగతులతో రాజ్యాధికార సదస్సు పాలకుర్తిలో ఓరోజు నిర్వహించబడింది. ఆ సదస్సులో నేను మాట్లాడిన కొన్ని మాటల తో ఆయనతో సన్నిహితంగా మాట్లాడేందుకు అవకాశం కలిగింది. అలా ఏర్పడిన అనుబంధం నేటికీ కొనసాగుతూ వచ్చింది. నా రాజకీయ ప్రయాణంతో ఆయనకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ మంచి చెడులను పంచుకోవడానికి సామాజిక పోరాట, సాహిత్య, వర్గ బంధం బలపడుతూ వచ్చింది. ఈ ప్రాంతంలో కొనసాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రభావం ఆయనపై ఎంతో ఉంది. కమ్యూనిస్టు రాజకీయాలు, వైఫల్యాలు గుర్తు చేస్తూ ఉండేవారు. కమ్యూనిస్టులు అంటే ఎందుకు వ్యతిరేకత అంటూ ప్రశ్నించిన సందర్భం కూడా ఉంది. సమాధానం చెబుతూనే కమ్యూనిస్టులో బలం పెరిగితే తప్ప దేశంలో ప్రజాస్వామ్యం నిలబడదని చెప్పారు. రోజురోజుకూ వామపక్ష పార్టీలు క్షిణతకు గురవు తున్న నేపథ్యంలో గుణపాఠాలు నేర్చుకోవడం లేదని ఎప్పుడు అంటుండే వారు. విప్లవోద్యమ పురోభివృద్ధిపై సామాజిక అంశాలపై ఆధిపత్య భావజాలంపై ప్రత్యామ్నాయ సంస్కృతి నిర్మాణంపై చర్చిస్తూ సూచనలు చేసేవారు. సామాజిక ఉద్యమాల అవసరాన్ని నొక్కి చెబుతూ సామాజిక శక్తులు కమ్యూనిస్టులు ఉద్యమాల్లోనూ ఎన్నికల్లోను కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు.

నేను పాలకుర్తి లైబ్రరీలో పనిచేసిన సమయంలో లైబ్రరీయన్ మధుసూదన్ రావు, ప్రభంజన్తో కలిసి చర్చించిన అంశాలు ప్రత్యేకమై నవి. 2011లో నేను వేసిన వికసించని మందారాలు కవితా సంపుటిని చదివి మెచ్చుకున్నారు. పోషక కులాలు, ఆశ్రిత కులాల జీవన సంబం ధాలు, నేడు వాటి స్థితిగతులపై రాసిన కవిత్వం ఆయన నోటి వెంట విన్న సందర్భంగా ఇంకా గుర్తుంది. ఈ సందర్భంగా వారురాసిన అంతర్యం, ప్రభంజన పథం మరికొన్ని పుస్తకాలు నాకు అందించారు. మట్టిలో మాణిక్యం మామిండ్ల సాయిలు అంటూ ఆయన రాసిన వ్యాసాన్ని గుర్తు చేయడంతో సాయిలు సాహిత్యాన్ని చర్చించారు.

అప్పటికే వారి రచనలను నేను కొన్ని చదివి ఉంటిని, నా అభిప్రాయాలను సూటిగా వ్యక్తం చేయడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. 2015లో విప్లవ మూర్తి ఐల్లమ్మ పుస్తకాన్ని వెలువరించినప్పుడు చాలా కాలానికి ఒక బలహీన వర్గానికి చెందిన ఉద్యమ మహిళ జీవిత గాథను తీసుకువచ్చావని, అది ప్రమాణికమైంది అంటూ ప్రభంజన్ అభినందిం చారు. ప్రజాశక్తి దినపత్రికలో సాయుధ పోరాట యోధుల కథనాలు చదివి మరుగున పడిన చరిత్రల్ని కండ్ల ముందు చూపెట్టావంటూ అక్షరబద్ధం చేయడం ఆనందంగా ఉందన్నారు.

నవ తెలంగాణ చార్వాక పేజీలో రాస్తున్న సామాజిక ఉద్యమకారుల జీవిత గాథలు, కవుల కళాకారుల కథనాలను చదివి ఫోన్ చేసి మాట్లాడే వారు. సామాజిక వివక్షతల అంశాలపై రాసినప్పుడు మా తమ్ముడు రమేష్ రాజా చేస్తున్న కృషి సాధారణమైనది కాదు అంటూ ప్రోత్సాహాన్ని అందించారు. 2017లో సామాజిక కిరణాలు పుస్తకాన్ని చదివి ఇలాంటి పుస్తకాలను మరెన్నింటినో రాసి తెలంగాణ సమాజానికి అందించాల్సిన బాధ్యత ప్రతి రచయితపై ఉందన్నారు. ఒక కమ్యూనిస్టు ఉద్యమకారుడు కుల దురహంకార హత్యలపై, సామాజిక అణిచివేతలపై సీరియస్ గా రాయడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. మాస పత్రికల్లో వచ్చిన నా కథలను చదివి కథలు కూడా చాలా బాగా రాస్తున్నావు, యదార్ధ గాధలను కథలుగా తీసుకువచ్చావు అంటూ తన అభిప్రాయాలను పంచుకున్నారు.

2018లో లిబరేషన్ రాజకీయాలను ప్రారంభించినప్పుడు ముఖ్యంగా బీహార్ రాజకీయాలను నాతో చర్చించారు. ఆ ప్రాంతంలో భూస్వామ్య శక్తులతో, ప్రైవేటు సైన్యాలతో లిబరేషన్ ప్రతిఘటన పోరాటాలు నిర్వహిం చిందని, సామాజిక అణచివేతలపై అద్భుతమైన కృషిని చేసిందంటూ లిబరేషన్ ప్రత్యేకతల్ని వివరించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తిలో తొలిసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా నేను పోటీ చేసినప్పుడు సుదీర్ఘ ఆదిపత్య రాజకీయ కోటలో ఓ మినుగురుల కనిపించావంటూ ధైర్యాన్ని అందించారు. 2020లో బీహార్ రాష్ట్రంలో లిబరేషన్ పార్టీ 19 స్థానాల్లో పోటీ చేసి 12 ఎమ్మెల్యే స్థానాలను గెలుపొందింది. వారందరి పరిచయాల ను వివిధ పత్రికల్లో అందించడంతో వాటిని అన్నింటిని ఆయన చదివి బీహార్ తరహా ఉద్యమాలను తెలంగాణ పరిస్థితులకు అన్వయించుకొని పనిచేయాలన్నాడు. దేశంలో ఫాసిస్ట్ శక్తులు బలపడుతుండడంతో తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమ స్ఫూర్తిని లిబరేషన్ కొనసాగించా లని, ఆ వెలుగులో ఉద్యమాల నిర్మాణం జరగాలన్నారు.

2023 అసెంబ్లీ ఎన్నికల ముందు అధికార పార్టీ నాపై పెట్టిన కుట్ర కేసును గుర్తు చేసుకుంటూ పాల్కురికి సోమనాథ స్మృతి వనంలో గంట సేపు ప్రత్యేకంగా ప్రభంజన్ ఇంటర్వ్యూ చేశారు. దానిని మండల్ టీవీలో ప్రసారం చేశారు. మండల్ టీవీ లక్ష్యాన్ని, దాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలో ఈ సందర్భంగా చర్చించడం జరిగింది. నన్ను రెండోసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయమని సూచించారు. రెండు సంవత్సరాల కాలం తర్వాత తెలుగు విశ్వవిద్యాలయానికి ఆదికవి పాల్కురికి సోమనాథు డు పేరు పెట్టాలని డాక్టర్ రాపోలు సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్క్లబ్లో రౌండ్ టేబుల్ సమావేశం పెట్టినప్పుడు సోమనాథుడి సాహిత్యం, ప్రస్తుత రాజకీయాలను మరికొన్ని విషయాలను ఆయనతో పంచుకోవడం జరిగింది.

మా నాన్న కామ్రేడ్ మామిండ్ల ఎల్లయ్య జీవనగమనంపై పుస్తకాన్ని తీసుకువచ్చే క్రమంలో గతేడాది డిసెంబర్ 20న ఫోన్లో ప్రభంజన్ తో మాట్లాడిన నేపథ్యంలో తన ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలిసింది. అప్పటికే చికిత్స పొందుతూ మాట్లాడలేని స్థితిలో ఉన్నారు. అయినప్పటికీ పొడిపొడిగా మాట్లాడారు. తనకి ఆరోగ్యం సహకరిస్తే నాన్న పుస్తకానికి సందేశం రాస్తానని చెప్పారు. పుస్తకానికి ఏ పేరు పెడుతున్నావు అంటూ ఆరా తీశారు. మా నాన్న - నా హీరో అంటూ టైటిల్ చెప్పినప్పుడు, దానిని నాన్నే నా హీరో అంటూ పెడితే బాగుంటుందని సూచించారు.

మల్లొకసారి ఈ ఏడాది ప్రారంభంలో మాట్లాడిన సందర్భంలో ఆరోగ్యం కుదుటపడిందని చెప్పి ప్రత్యామ్నాయ రాజకీయాలపై సమావేశం నిర్వహిస్తున్నామని, ఆ సమావేశానికి రావాలని ఆహ్వానించారు. కార్యక్ర మాల ఒత్తిడిలో ఆ సమావేశానికి వెళ్లలేకపోయాను. మతోన్మాద రాజకీయా లకు వ్యతిరేకంగా, ప్రత్యామ్నాయ రాజకీయాలను అందించేందుకు ఏకాభిప్రాయం కలిగిన అంశాలపై కలిసి పని చేద్దామని ఆలోచన చేసా ము. ఈ సమయంలోనే సామాజిక తెలంగాణ కోసం, బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ ప్రభంజన్ ఆకస్మికంగా మన నుంచి భౌతికంగా జులై 16న దూరమయ్యారు. ఆయన స్మృతి సామాజిక న్యాయ పోరాటాలకు తీరనిలోటు. వారి ఉన్నతమైన ఆలోచనలు, ఆశయాలు భవిష్యత్తులోనూ జరిగే ప్రజా ఉద్యమాల్లో సజీవంగా ఉంటాయి.



మామిండ్ల రమేష్ రాజా
78932 30218

# దిగజారుతున్న జర్నలిజం



జర్నలిజం ఒకప్పుడు సమాజానికి మేల్కొలుపుగా, సత్యానికి కళ్ళుగా, ప్రజాస్వామ్యానికి రక్షణ కవచంగా పనిచేసేది. దేశ స్వాతంత్ర్య సమరంలో పత్రికలు, వార్తాపత్రికలు జాతీయోద్యమంలో కీలక పాత్ర పోషించాయి. స్వాతంత్ర్య సమర యోధులు, సంఘ సంస్కర్తలు నడిపిన పత్రికలు దేశ స్వాతంత్ర్యం, అవినీతి రహిత సమాజం, సంక్షేమ రాష్ట్రం కోసం నిరంతరం పోరాడాయి. అయితే, ఈ రోజు జర్నలిజం ఆ ఆదర్శాలను కోల్పోయి, వాణిజ్య లాభాలు, రాజకీయ స్వార్థాలకు బానిసగా మారింది.

### రాజకీయ పార్టీలకు బాకాలుగా మీడియా:

ఈ రోజుల్లో జర్నలిజం ఒక వ్యాపార సాధనంగా, రాజకీయ పార్టీలకు అనుకూలమైన సాధనంగా మారింది. ఒకప్పుడు స్వాతంత్ర్య సమర యోధులు, ఆదర్శవంతులైన సంపాదకులు నడిపిన పత్రికల స్థానంలో ఇప్పుడు బడా వ్యాపారస్తులు, కార్పోరేట్ సంస్థలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఈ సంస్థలు తమ ఆర్థిక లాభాల కోసం రాజకీయ పార్టీలతో ఒడంబడికలు చేసుకుంటున్నాయి. కొన్ని మీడియా సంస్థలు బహిరంగంగానే ఒక రాజకీయ పార్టీకి కొమ్ము కాస్తూ, వారికి అనుకూలంగా వార్తలు ప్రచురిస్తున్నాయి. ఇంకొన్ని పత్రికలు, టీవీ ఛానళ్లు రాజకీయ పార్టీలకు లీజుకు తీసుకోబడి, వాటికి కరపత్రాలుగా పనిచేస్తున్నాయి. ఈ పరిస్థితిలో సత్యం, నిష్పక్షపాతం అనే జర్నలిజం ఆదర్శాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి.

### టీఆర్పీ రేసులో జర్నలిజం- ఆదర్శాల హననం:

ఎలక్ట్రానిక్ మీడియా రాకతో జర్నలిజం లక్ష్యాలు మరింత దిగజారాయి. టీఆర్పీ (టెలివిజన్ రేటింగ్ పాయింట్) రేసులో టీవీ ఛానళ్లు అసత్య వార్తలు, సంచలనాత్మక కథనాలు, అసభ్య చర్చలు నిర్వహిస్తున్నాయి. వీక్షకుల దృష్టిని ఆకర్షించడానికి, లాభాలను పెంచడానికి వారు వ్యక్తిగత దూషణలు, అవమానకరమైన వార్తలు, అసత్య ప్రచారాలకు ఆలవాలం అవుతున్నారు.మేము ఎదుటివారి మీద "బట్ట కాల్చి మీద వేస్తాము.".. దాన్ని తుడుచుకొనే లేదా కడుగుకొనే భాధ్యత బాధితుల పైనే ఉంటుంది. మీడియా కేవలం తమకు గిట్టని వారిపై తమకు ఇష్టం వచ్చినట్లు "బురద జల్లుతుంది". అది మీడియా హక్కు . "అది ఎవరికీ భాధ్యత వహించదు". ఆధారాలు ఎవరికీ చూపించాల్సిన భాధ్యత లేదు. ఈ మధ్య ఈ ధోరణి బాగా పెరిగిపోయింది. రాజకీయ నాయకులు, వ్యాపార రంగంలో ప్రముఖ వ్యక్తులపై , సినిమా నటీనటులు, క్రీడా రంగంలో ఉన్న వారిపై అనవసర విమర్శలు, వారి వ్యక్తిగత జీవితాలను చర్చలకు తెరతీయడం, అసత్య కథనాలతో వారిని బ్లాక్‌మెయిల్ చేసి బెదిరించడం ఇప్పుడు సర్వసాధారణం అయిపోయింది. ఇది జర్నలిస్టు వృత్తి యొక్క విలువలను తీవ్రంగా దెబ్బతీస్తోంది.

### అసత్య వార్తలు - బ్లాక్‌మెయిలింగ్:

అసత్య వార్తలు, తప్పుడు కథనాలు ప్రచురించి, ప్రముఖులపై ఒత్తిడి తెస్తున్నాయి. ఉదాహరణకు, ఒక వ్యాపార సంస్థ లేదా వ్యక్తి గురించి ప్రతికూల వార్తలు రాయడం ద్వారా, వారిపై ఒత్తిడి పెంచడం జరుగుతోంది. ఇలాంటి చర్యలు జర్నలిజం యొక్క నీతి, నిజాయితీని పూర్తిగా నాశనం చేస్తున్నాయి. పైగా, ఈ అసత్య వార్తలు సమాజంలో గందరగోళం, అపనమ్మకాన్ని సృష్టిస్తున్నాయి. వ్యక్తిగత దూషణలను, బ్లాక్ మేయిలింగ్ ను కొందరు భరించలేక,అవమానం, పరువునష్టంతో పత్రికలను, మీడియా సంస్థలను ఏమీ చేయలేక ఆవేదనతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మరికొందరు కోర్టులకు పోయి పరువు నష్టం దావాలు వేస్తున్నారు. మరికొందరు కోర్టులకు పోతే ఆ కేసులు ఇప్పట్లో తేలవు. కనుక అంత అవమానం భరిస్తూ కోర్టు తీర్పు వచ్చేదాక వేచి ఉండే ఓపిక లేక పోలీసు కేసులు తర్వాత చూసుకుందాం ముందు తమకు జరిగిన అవమానానికి, పరువు నష్టానికి ప్రతీకారంగా....ఆర్థిక శక్తి, రాజకీయ అండదండలు కలవారు వారి అనుచరులతో చట్టానికి వ్యతిరేకంగా మీడియా సంస్థలపై దాడులు చేయిస్తున్నారు. తిరిగి ఆ మీడియా సంస్థ ఆర్థికంగా కోలుకోలేనంతగా మీడియా సంస్థలను తగలబెట్టడం, లేదా ఆ మీడియా సంస్థ ఆఫీసును లేదా స్టూడియో ఆస్తులను ధ్వంసం చేయించటం చేస్తున్నారు. మరికొందరు శక్తి వంతులు తమ అనుచరులతో, (రౌడీలతో) డైరెక్ట్ గా జర్నలిస్టులపై భౌతిక దాడులు చేయిస్తున్నారు.

### మీడియా పై సమాజ స్పందన:

సమాజం నుండి "ఈ మీడియా సంస్థలపై దాడులు జరిగినా" పెద్దగా స్పందన కనిపించటం లేదు. దీనికీ ప్రధాన కారణం మీడియా సంస్థలకు తమ వృత్తి ధర్మాన్ని, నిబద్ధతను విస్మరించి వ్యక్తి గత దూషణలకు దిగటం, ఇంటలెక్చ్యువల్ గా మీడియా చర్చలు జరగాల్సిన చోట పరస్పర గౌరవం, సభా మర్యాద మరచి అసభ్యంగా మాట్లాడటం, పైగా వాటికి సామెతలు, లోకోక్తులను సాకుగా చూపడాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారు. ప్రతి రాజకీయ పార్టీకి ఒక పెద్ద పత్రిక, ఒక పెద్ద న్యూస్ టీవీ ఛానల్ కలిగి ఉన్నాయి.వాటి ప్రధాన బాధ్యత స్వపక్షాన్ని పొగడటం, విపక్షాలను తెగనాడటం. ఇంతకన్నా వాటికి వేరే పనిలేదు.ప్రజల గోడు, రైతుల సమస్యలు, కార్మిక సమస్యలు వారికి అక్కర్లేదు. నిరుద్యోగుల రోదన పట్ల వారికి ఆసక్తి లేదు. ఇక ప్రజలు మాత్రం ఈ పత్రికలను, మీడియాను ఎందుకు పట్టించుకోవాలి. అసలు ప్రధాన మీడియాలో కానీ, సోషల్ మీడియాలో కానీ వచ్చే వార్తలు, కథనాలు ఎవరూ నమ్మటం లేదు. ఏది అసలు వార్తనో ఏది కల్తీ (ఫేక్) వార్తనో గుర్తు తెలియనంతగా ఉంటున్నాయి. అందుకే ప్రజలు పత్రికలు చదవడం మానేశారు.టీవీ, రేడియోలో వార్తలు అసలు పట్టించుకోవటటం లేదు.

### ప్రభుత్వాల ఒత్తిడి - జర్నలిస్టులపై దాడులు:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమకు అనుకూలంగా వార్తలు రాయని లేదా తమను విమర్శించే మీడియా సంస్థలను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ఈ సంస్థలకు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వకపోవడం, ఆర్థిక ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నించడం సర్వసాధారణం. ఈడీ, ఐటీ, సీబీఐ , మొదలైన సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తూ మీడియాపై దాడులు చేయిస్తుంది. ఇంకా దారుణంగా, విమర్శనాత్మక జర్నలిస్టులపై, సంపాదకు లపై అక్రమ కేసులు బనాయించి, వారిని జైళ్లకు పంపడం జరుగుతోంది. ఇటీవలి సంవత్సరాలలో,ఈ కేసులు, దాడులు చాలా చూశాం. ఇది పత్రికా స్వేచ్ఛకు తీవ్ర ఆటంకంగా మారింది. ఇటువంటి చర్యలు జర్నలిజం యొక్క స్వతంత్రతను, నిష్పక్షపా తాన్ని నాశనం చేస్తున్నాయి.ప్రపంచ మీడియా స్వేచ్ఛ ఇండెక్స్ లో భారత్ స్థానం ప్రతి ఏటా పాతిళ దిశగా దిగజారుతుంది.

### జర్నలిజం ఆదర్శాల పునరుద్ధరణకు మార్గాలు:

ఈ దిగజారుడును అరికట్టడానికి కొన్ని చర్యలు అవసరం. మొదట, జర్నలిజం సంస్థలు తమ ఆదర్శాలను, నీతిని పాటించేందుకు స్వతంత్రమైన నియంత్రణ సంస్థలను ఏర్పాటు చేయాలి. రాజకీయ, వాణిజ్య ఒత్తిడులకు లొంగకుండా నిష్పక్షపాతంగా పనిచేసే జర్నలిస్టులను ప్రోత్సహించాలి. పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు చట్టపరమైన రక్షణలను బలోపేతం చేయాలి. అదే సమయంలో, ప్రజలు కూడా నిజమైన, నిష్పక్షపాతమైన వార్తలను గుర్తించి, అసత్య ప్రచారాలకు లొంగకుండా ఉండాలి. జర్నలిజం విద్యాసంస్థలు నీతి, నిజాయితీ, సామాజిక బాధ్యతను బోధించేలా విద్యా ప్రణాళికను రూపొందించాలి.

జర్నలిజం విలువల దిగజారుడుతనం కేవలం మీడియా సంస్థల సమస్యలకు మాత్రమే కాదు, ఇది ప్రజాస్వామ్యానికి, సమాజానికి సంబంధించిన సమస్య. రాజకీయ, వాణిజ్య ఒత్తిడులకు లొంగి, జర్నలిజం తన నీతిని, స్వతంత్రతను, ప్రజల విశ్వాసాన్ని కోల్పోతోంది. అసత్య వార్తలు, బ్లాక్‌మెయిలింగ్, వ్యక్తిగత దూషణలు, ప్రభుత్వ ఒత్తిడులు జర్నలిజం యొక్క ఆత్మను నాశనం చేస్తున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి, మీడియా సంస్థలు, ప్రభుత్వాలు, ప్రజలు కలిసి పనిచేయాలి. జర్నలిజం యొక్క ఆదర్శాలను పునరుద్ధరించడం ద్వారా మాత్రమే సమాజంలో సత్యం, నీతి, నిష్పక్షపాతం నిలబడగలవు.

ఈ దిశగా అడుగులు వేయడం ఈ రోజు మనందరి బాధ్యత.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.



## తన చేతుల్లోనే

మనిషి జీవితంలో
ముఖ్యంగా మూడు ఘట్టాలు
పుట్టుక పెళ్లి మరణం
మొదటిది చివరిది
తన చేతుల్లో లేదు
కాని రెండవది తన చేతుల్లోనే ఉంది
ఇది ప్రతిఒక్కరి స్వేచ్ఛ వ్యక్తిగత స్వేచ్ఛ
మనిషి యొక్క ప్రాథమిక స్వేచ్ఛ

అయితే కొన్ని సందర్భాల్లో
ఇంట్లో వాళ్లకు బయట వాళ్లకు
పెళ్లి కావాలి
స్నేహితులకు బంధువులకు
మనల్ని ప్రేమించే ఆత్మీయులకు
అందరికి పెళ్లి కావాలి
మరి చేస్కునేవాళ్లకు?
అసలు పెళ్లంటే ఇద్దరి వ్యక్తులకు
ముడిపడే ఒక చిరకాల బంధం
అందమైన జీవిత ప్రయాణం
ఆ ప్రయాణంలో ఓ అద్భుత ప్రణయం
ఓ అపూర్వ ప్రణవం
దాంట్లో ఎన్నో కష్టసుఖాలు
ఎటువంటి పరిస్థితులలోనైన
మోయాలనిపించే బాధ్యతలు

సమాజానికి బహుముఖ చిత్రం ఏమైన
నిజానికి అది రెండు మనసుల పెళ్లి
ఒక ఆత్మగా..
దాన్ని చేసుకోవాలా వద్దా
అనేది నీ చేతుల్లో
ఒక పరమాత్మగా..
ఎప్పుడు ఎక్కడ ఎవరు
అనేది ఆయన చేతుల్లో

కోటం త్రిశూల్
8523005678

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల పథకాలు పూర్తి స్థాయిలో అమలు పరచాలి
- చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి




**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి(జనంసాక్షి):** దిశ అంటే ఒక మార్గం అభివృద్ధి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలయ్యేలా జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు, దిశ ఛైర్మన్ కొండా విశ్వశ్వర్ రెడ్డి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి, బ్యాంకర్లు, పంచాయితీ రాజ్, శిశు సంక్షేమం, పౌర సరఫరాలు, పరిశ్రమలు, పశు సంవర్ధక శాఖ, మిషన్ భగీరథ, రూరల్ వాటర్ సప్లై, జాతీయ రహదారులు, గృహ నిర్మాణ శాఖ, మార్కెటింగ్, అటవీ, ఇరిగేషన్, ఆర్అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులతో చేపట్టిన పనులు, పథకాలు అమలుపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి ఎంపీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు,వాటి ప్రయోజనాలు, ఎంత సబ్సిడీ అందుతుందనేది ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు తెలుసుకోవాలని, ప్రభుత్వ పథకాలపై గ్రామాలు, మండల, పట్టణ కేంద్రాల్లో సభల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో మష్రుమ్ (పుట్టగొడుగుల) పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, అదే విధంగా గాలివానకు జిల్లాలో ధ్వంసమైన జిల్లాలో పాలీహౌస్ల పునరుద్దరణకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులకు తెలిపారు. అంగన్వాడీలు, పాఠశాలల్లో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని, గుడ్డుతో పాటు సోయామిల్క్ అందించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారికి ఎంపీ సూచించారు. ముఖ్యంగా జిల్లాలోని చెరువుల్లో ఆంధ్రా, ఇతర రాష్ట్రాల నుంచి దళారీలు వచ్చి సొసైటీలను లీజుకు తీసుకుని చేపలు పట్టడంతో దళారులకు లాభం చేకూరుతుందని అన్నారు. జిల్లాలోని మత్స్యకారులకు చేపలు పట్టే విధానంపై పూర్తి స్థాయిలో శిక్షణ ఇప్పించి కావాల్సిన వలలను కూడా అందజేయాలని, తద్వారా స్థానిక మత్స్యకారులకు ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందని ఎంపీ సంబంధిత శాఖ అధికారికి సూచించారు. జిల్లాలో ఇదివరకే నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో స్థానికులకే మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా హౌసింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని డబుల్ ఇండ్లకు సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. బ్యాంకు రుణాల విషయంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయని, జిల్లాలో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా అన్ని రంగాలకు విరివిగా రుణాలను అందించాలని ఎంపీ బ్యాంకర్లను ఆదేశించారు. ముద్ర, విశ్వకర్మ పథకాలతో పాటు చిరు వ్యాపారస్తులు ఆర్థికంగా అభివృద్ధికి చెందేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి సత్వరమే రుణాలు అందేలా చొరవ తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రధాన, ఇతర రహదారులను పూర్తి చేయాలని, చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని ఎంపీ సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు. అనంతరం చేవెళ్ల, రాజేంద్రనగర్ ప్రాంత రైతుల కోసం మిల్క్ సెంటర్ ఏర్పాటు చేయాలని దిశ కమిటీ సభ్యులు ఎంపీకి విన్నవించారు.జిల్లాలోని ఆయా ఆసుపత్రుల్లో పశు సంవర్ధక శాఖ అధికారులు అందుబాటులో ఉండడం లేదని దిశా కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తేగా, ఆయన స్పందిస్తూ గోపాలమిత్ర పథకంలో భాగంగా అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి పశువులకు సత్వరమే వైద్య సేవలు, సలహాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.దిశ సమావేశంలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తమ నియోజకవర్గాల్లోని సమస్యలను ఎంపీ, కలెక్టర్ దృష్టికి తెచ్చారు.దిశ సమావేశంలో ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డీపీఓ సురేష్ మోహన్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ అధికారి సురేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## విలువ చేసే ప్రభుత్వ భూమి రక్షించాలంటూ వినతి



**అబ్దుల్లాపూర్ మెట్టు, జూలై 18 (జనంసాక్షి):** అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రంలో ఉన్న సర్వే నెంబర్ 283లోని ప్రభుత్వ భూమిని రక్షించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నేతలు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ ం "ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ ఉన్న సర్వే నం. 283లో దాదాపు 80 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమి 2006లో పిఓటి కింద నమోదు అయినప్పటికీ, కొంతమంది దళారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు రెవెన్యూ అధికారులతో చేతులు కలిపి 'కోర్టు ఆర్డర్ ఉందని' నమ్మబలికి అక్రమంగా కబ్జా చేస్తున్నారు. ప్రస్తుతం ఉచితంగా కాంపౌండ్ వాల్ కట్టి భూమిని తమగా మార్చుకుంటున్నారు." "గత సంవత్సరం ఇదే భూమిలో అక్రమంగా కట్టిన ఇండ్లను రెవెన్యూ అధికారులు కూల్చినా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అక్కడే ఇళ్ళు నిర్మాణం జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం ఫ్లాట్లుగా మారుస్తూ లక్షల రూపాయలకు విక్రయిస్తున్నారు" అని వారు ఆరోపించారు.ఈ భూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని స్థానిక నిరుపేదలకు ఇళ్ల స్థలాలుగా లేదా సాగు భూములుగా కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వరకాల ముత్యాలు, ఎలకపల్లి మహేష్, బాలరాజు, సత్తయ్య, బిక్షపతి పాల్గొన్నారు.

# మహిళా వికాసంతోనే సామాజిక అభివృద్ధి

- మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి తోటి వారకి ఉపాధి కల్పించాలి
- తెలంగాణ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు జూలై 18(జనంసాక్షి):** మహిళా వికాసంతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని తెలంగాణ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు పేర్కొన్నారు .శుక్రవారం పట్టణంలోని తులసి గార్డెన్స్ లో నియోజకవర్గ ఇందిరా మహిళా శక్తి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి,ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2,642 మహిళ సంఘాలకు వడ్డీ రాయితీ (రూ.7,78 కోట్ల) విలువగల చెక్కులను మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అందజేశారు.పట్టణానికి బ్యాంక్ లింకేజి ద్వారా 60 మహిళ సంఘాలకు రూ.6,10 కోట్లు. 887 మహిళ సంఘాలకు రూ. 81,36 లక్షల వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ చేశారు. సంఘాలలో ఉండే మహిళలు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు, సాధారణంగా మరణిస్తే రుణమాఫీ. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మహేందర్ రెడ్డి ,ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లు మాట్లాడుతూ.ప్రతి ఇంటికీ ఇల్లాలే వెలుగు అన్నారు.సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబాలతో పాటు రాష్ట్రం, దేశం కూడా పురోగతి సాధిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళ పేరిట మంజూరు చేస్తున్నాం.ఒకనాడు అదానీ, అంబానీ, డబ్బున్నవారు పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేసేవారు. మహిళలను ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కొత్తగా ఆలోచించి, మహిళలకు నూతన పెట్రోల్ బంకులు, వరి ధాన్యం కొనుగోళ్లు, రైస్ మిల్లుల ఏర్పాటు, ఆర్టీసీ బస్సులు, శిల్ప కళా వేదికలో దుకాణాల ఏర్పాటు, బ్యాంకు లింకేజ్ ద్వారా స్వయం ఉపాధి, వడ్డీ లేని రుణాలు, సోలార్, మహిళ శక్తి క్యాటింన్లు ప్రభుత్వం ఇచ్చింది. విద్యవ్యవస్థను బాగు చేయాలంటే అది కేవలం మహిళలకే సాధ్యం అవుతుందని ముఖ్యమంత్రి ఆ బాధ్యతను మహిళ సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేశాం. అంతటితో ఆగలే, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ఆ ఊర్లో ఉండే పాఠశాలలో ఏమి జరిగిన మహిళల అధీనంలోనే జరిగేట్లు వంతుల వారీగా మహిళలే తీసుకునే బాధ్యతను అప్పజెప్పాం.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టడం కూడా మన ప్రభుత్వంలో మహిళ సంఘాలకు అప్పజెప్పాం.మహిళలతో వచ్చేటి నుంచి మొదలైన మార్పు భవిష్యత్తులో రాష్ట్రాన్ని మార్చే స్థాయికి ఎదుగుతారని నా నమ్మకంరాజకీయాల్లో, వ్యాపారాల్లో మహిళలు రాణించాలని సూచించారు.గత ప్రభుత్వంలో 2014-18 వరకు మహిళ మంత్రి లేకుండా నడిపారు. మన ప్రభుత్వంలో ఇద్దరికి మంత్రి పదవులు ఇచ్చాం.గత ప్రభుత్వం 10 ఏళ్లలో వడ్డీలేని రుణాలే ఇవ్వలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్. జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు జానకీ, జిల్లా పీడీ రవికుమార్, సీనీయర్ నాయకులు, మెప్మా అధికారులు, ఆర్పీలు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కుంటల ఆక్రమణలు తొలగించండి

- పాశమైలారం కుంటల ఆక్రమణలపై హైడ్రా కమిషనర్, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులకు విన్నవించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్చెరు జులై 18(జనంసాక్షి):** ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామ పరిధిలోగల ఆరు కుంటలు ఆక్రమణలకు గురి కావడంతో వీటిపై ఆధారపడిన మత్స్యకారుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వెంటనే ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అనువుగా ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్తో పాటు నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అహ్మద్ హుస్సేన్ను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాదులోని ఆయా కార్యాలయాలలో సమావేశమై కుంటల అక్రమణాలపై వివరించారు. ప్రధానంగా పాశమైలారంధి లోని కొత్త కుంట, పాపాయిగూడ కుంట, గొల్ల వానికుంట, ఉబ్బాని కుంట, వడ్లవాని కుంట, ఆరోటోని కుంటల పరిధిలోని 39 ఎకరాల ఆరు గంటల భూమి పూర్తిగా ఆక్రములకు గురైందని వారి దృష్టికి తీసు కెళ్లారు. కుంటలు ఆక్రమణలకు కావడం మూలంగా ఆధారపడి జీవి స్తున్న మత్స్యకార కుటుంబాలు స్థానిక పరిశ్రమలలో కుటుంబాలను పోషిం చుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆరు కుంటల పరిధిలో ఆక్ర మణలు తొలగించి చేపల పెంపకానికి అణువుగా తీర్చిదిద్దాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా అధికారులు వెంటనే చేపడ తామని హామీ ఇచ్చారు.

# ఇంటికో ఇంకుడు గుంత

- భూగర్భ జలాల పెంపునకు జలమండలి యాక్షన్ ప్లాన్..!
- ముఖ్యమంత్రి ఆదేశంతో.. 90 రోజుల ప్రత్యేక కార్యక్రమం
- 16 వేల ఇంకుడు గుంతల నిర్మాణానికి సిద్ధం కావాలి
- అధికారులు, ఎన్జీఓలతో జలమండలి ఎండీ జూమ్ మీటింగ్



**హైదరాబాద్ జులై 18 (జనంసాక్షి):** ఇంకుడు గుంతల ప్రాధాన్యం, వాటి నిర్మాణ ఆవశ్యకత ప్రజలకు తెలపడానికి.. జలమండలి 90 రోజుల యాక్షన్ ప్లాన్ను రూపొందిస్తోంది. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశంతో ఓఆర్ ఆర్ వరకు భూగర్భ జలాలను0 పెంచే లక్ష్యంగా.. ఇంటికో ఇంకుడు గుంత కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ కలిసి జలమండలి అధికారులు, ఎన్జీఓలతో జూమ్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. ఓఆర్ ఆర్ పరిధిలో భూగర్భ జలాలను పెంచే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశంతో జలమండలి 90 రోజుల యాక్షన్ ప్లాన్ ను రూపొందించిందని, ఈ యాక్షన్ ప్లాన్ లో భాగంగా రానున్న 90 రోజుల్లో 16 వేల ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. అలాగే, జలమండలి అధికారులు, ఎన్జీఓలు క్షేత్రస్థాయిలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టే అనువైన ప్రాంతాలను వారంలోగా గుర్తించాలని ఆదేశించారు. అలాగే, అపార్టుమెంట్ లు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీ వాసులకు ఇంకుడు గుంతల ప్రాధాన్యతను తెలిపేలాగా కార్యక్రమాలను రూపొందించాలని అధికారులను సూచించారు. వీటితోపాటు నిరుపయోగంగా ఉన్న బోర్ వెల్లను గుర్తించి ఇంజక్షన్ బోర్ వెల్ గా మార్చడానికి ప్రతిపాదనలను రూపొందిచాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల వేసవి సమయాల్లో భూగర్భ జలాల స్థాయి తగ్గిపోవడంతో.. తాగునీటితోపాటు గృహ అవసరాలకు సైతం అదనంగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసే పరిస్థితి తలెత్తింది. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశంతో హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ మార్గదర్శకంలో జలమండలి ఇంటికో ఇంకుడు గుంత అనే నినాదంతో ముందస్తు ప్రణాళికతో ప్రత్యేక కార్యచరణకు దిగింది. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడు తూ.. ఇంకుడు గుంతల కోసం గుర్తించిన ప్రాంతాలను నిర్మాణం ముందు, నిర్మాణం తరువా త తీసిన ను అప్లోడ్ చేసి, జియో ట్యాగ్ చేసే వీలుగా ప్రత్యేక మొబైల్ యాప్ ను రూపొందిం చాలని ఐటీ వింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే, ఎప్పటికప్పుడు కార్యక్రమం పురోగతిని తెలుసు కునే విధంగా ప్రత్యేకమైన డ్యాష్ బోర్డును రూపకల్పన చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఎన్ సీ డైరెక్టర్ ఆపరేషన్-2 వీఎల్ ప్రవీణ్ కుమార్, ప్రాజెక్ట్ డైరెకటర్ సుదర్శన్, డైరెక్టర్ ఆపరేషన్-1 అమరేందర్ రెడ్డి, ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ, ఎన్జీఓల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముంపు హైడ్రా కమిషనర్ పర్యటన

- ప్యాట్నీ నాలా వద్ద ముంచెత్తిన వరద
- ప్రజలను బోట్లలో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న హైడ్రా



**హైదరాబాద్, జులై 18 (జనంసాక్షి):** నగర వ్యాప్తంగా శుక్రవారం కురిసిన భారీ వర్షానికి అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. కొన్ని లోతట్టు ప్రాంతాల్లో నడుం లోతు వరద ఇళ్లను ముంచెత్తింది. ప్యాట్నీ నాలా పరిధిలో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. నీట మునిగిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు.. మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్లు కూడా రంగంలో దిగి సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. మాసాబ్ ట్యాంక్, హైటెక్ సిటీ, అయ్యప్ప సొసైటీ, గాజులరామారం, కూకట్పల్లి, హాఫిజ్పేట్ వంటి ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచినట్లు హైడ్రా కంట్రోల్ రూంకు సమాచారం అందింది.

**కాలనీలను ముంచెత్తిన ప్యాట్నీ నాలా**

ప్రతి ఏటా వర్షాకాలం తమ కాలనీలు నీట మునుగుతున్నాయని ఫిర్యాదుల నేపథ్యంలో ప్యాట్నీ నాలా విస్తరణకు హైడ్రా చర్యలు తీసుకుంది. అయితే ఓ ఇంటి యజమాని పనులను అడ్డుకోవడంతో ఆగిపోయాయి. దీంతో గతంలో మాదిరే సమస్య తలెత్తిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇళ్లలో చిక్కున్న వారిని డీఆర్ ఎఫ్ సిబ్బంది బోట్ల సాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్యాట్నీ నాలా పరిసర ప్రాంతాల్లో బోటులో పర్యటించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే పనులను పర్యవేక్షిస్తున్నారు.

**బతుకమ్మ కుంటలోకి వరద నీరు**

అంబర్పేటలో బతుకమ్మ కుంటకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. గతంలో వరద నీటితో లోతట్టు ప్రాంతాలు నీట మునిగేవని, ఇప్పుడు చెరువు ఆ వరదను ఆపుతోందని స్థానికులు చెబుతున్నారు. భారీ మొత్తంలో వరద నీరు బతుకమ్మ కుంటకు చేరుతోందంటున్నారు.

## సైబర్ మోసాలపై ఎస్బీఐ అవగాహన డ్రైవ్



**హైదరాబాద్ జులై 18 (జనంసాక్షి) :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), హైదరాబాద్ సర్కిల్, తెలంగాణ అంతటా సమగ్ర సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. డిజిటల్ ముప్పులు, ఆర్థిక భద్రత గురించి పౌరులకు అవగాహన కల్పించే లక్ష్యంతో విద్యా సంస్థలు, ఎన్జీవోలు, ప్రభుత్వ మరియు కార్పొరేట్ కార్యాలయాలు, మాల్స్, మెట్రో స్టేషన్లు, పార్కులు వంటి విస్తృత శ్రేణి ప్రజా స్థలాలను ఈ ప్రచారం కవర్ చేస్తుంది. సమాజంలోని అన్నివర్గాలను లక్ష్యంగా చేసుకుని సైబర్ మోసాలపై అవగాహన పెంచేందుకు ఎస్బీఐ ప్రచార ప్రయత్నాలు జాగ్రత్తగా రూపొందించబడ్డాయి. దీని ప్రభావాన్ని మరింతగా పెంచడానికి, ఎస్బీఐ కోటిలోని తన స్థానిక ప్రధాన కార్యాలయం నుండి మూడు మొబైల్ ప్రచార వ్యాన్లను ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) ఎస్ రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్లు రవి కుమార్ వర్మ, సతీష్ కుమార్లతో కలిసి నాయకత్వం వహించారు. ఈ వ్యాన్లు తెలంగాణ అంతటా విస్తృతంగా ప్రయాణిస్తాయి. సైబర్ మోసాలను గుర్తించడం, నివారించడంపై విలువైన సమాచారాన్ని అందిస్తాయి. ప్రారంభ కార్యక్రమంలో రాధాకృష్ణన్ మాట్లాడుతూ, పెరుగుతున్న డిజిటల్ ప్రపంచంలో వ్యక్తిగత అప్రమత్తత ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రతి పౌరుడు జాగ్రత్తగా ఉండటమే కాకుండా, వారి ఇళ్లలో, సమాజాలలో అవగాహనను వ్యాప్తి చేయడంలో చురుకైన పాత్ర పోషించాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని ఏ వ్యక్తి కూడా ఆన్లైన్ మోసాలకు లేదా ఆర్థిక మోసాలకు బలి కాకుండా చూసుకోవడమే ఈ ప్రచారం ప్రధాన లక్ష్యం. ప్రజల విశ్వాసానికి తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, విస్తృత జనాభాకు ప్రయోజనం చేకూర్చడానికి తన అవగాహన ప్రయత్నాలు దాని కస్టమర్ బేస్కు మించి విస్తరిస్తాయని ఎస్బీఐ నొక్కి చెప్పింది. ఈ కొనసాగుతున్న పెంపొందించడానికి, మోసా లను నిరోధించడానికి బ్యాంక్ అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి. దాని స్థిరమైన శ్రేష్ఠతకు గుర్తింపుగా, ఎస్బీఐ ఇటీవల న్యూయార్క్లోని గ్లోబల్ ఫైనాన్స్ ద్వారా ప్రపంచంలోని ఉత్తమ వినియోగదారు బ్యాంక్ 2025గా సత్కరించబ డింది - ఇది దాని కస్టమర్ల శాశ్వత విశ్వాసానికి, బ్యాంకింగ్ శ్రేష్ఠత పట్ల బ్యాంక్ దృఢ మైన నిబద్ధతకు నిదర్శనం అని జి రామకృష్ణ (అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఎం, సీఅండ్ సీఎస్ఆర్) తెలిపారు.

# విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలి

- మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇవ్వండి
- వసతి గృహాల నిర్వహణపై సంబంధిత వార్డెన్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, జులై 18(జనంసాక్షి):** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి వారి భవిష్యత్కు తోడ్పాటు అందించాలని, విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్లు, సంక్షేమ శాఖ అధికారులతో రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల మీద నమ్మకం కలిగి ఈ 2025-26 విద్యా సంవత్సరం వసతి గృహాల్లో చదివే విద్యార్థుల శాతం పెరిగి ందన్నారు. చదువు కోవడానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇక్కడి వాతావరణం అలవాటయ్యే వరకూ ప్రిన్సిపాళ్లు శ్రద్ధ వహించాలని, మానసిక పరిస్థి తులను అర్థం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యా బోధన చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధవహిస్తూ హాస్టళ్ల ను ఆర్బీఎస్కే బృందాలు సందర్శించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందజే యాలని, వంటకు నాణ్యమైన సరుకులను వినియోగిం చాలన్నారు. విద్యార్థుల వసతి గదులు, పడకలు, మూత్రశాలలు శుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. శుద్ధమైన తాగునీటిని అందించాలని చెప్పారు. పారిశుధ్యం, రోజువారీ మెనూ, ప్రతీ విద్యార్థి హెల్త్ చార్ట్, వైద్య శిబిరాల ఏర్పాటు తదితర అంశాలపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టే విధంగా వార్డెన్లు కృషి చేయాల న్నారు. వసతి గృహాల్లో స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ, ప్రతీనెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, ఆహార తయారీ ప్రదేశాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలగకూడదని, పాఠశాలలో పరిశుభ్రత, పారిశుధ్య ప్రమాణాలు పాటిం చాలని స్పష్టం చేశారు. పిల్లలు ఏమైనా మత్తు పదార్థాలు వాడినట్లయితే వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. గత సంవత్సరం ఏలాంటి సమస్య లేకుండా ఇంటర్లో ప్రథమ స్థానంలో, టెన్త్లో ములుగు జిల్లాకు 8వ స్థానం రావడం జరిగిందను అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ అధికారులు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ 83 హాస్టల్ల వార్డెన్లు, టీచర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో బాలుడు మృతి

- జన్మదిన వేడుకలు జరిగిన మరుసటి రోజే ఘటన
- తండాలో విషాదం






**శివ్వంపేట జూలై 18 (జనంసాక్షి) :** కుక్కల దాడిలో ఓ బాలుడు మృతి చెందిన సంఘటన మెదక్ జి ల్లా శివ్వంపేట మండల పరిధిలోని రూప్లా తండాలో శుక్రవారం సాయంత్రం జరిగింది. తండా వాసులు తెలిపిన వివరాల ప్రకారం.. రూప్లా తండాకు చెందిన నితున్ (4) ఇంటివద్ద ఆడుకుంటూ సమీ పంలో ఉన్న కిరాణం షాపులో కురుకురే కొనుక్కోవడానికి వెళుతుండగా బాలుడు పై ముక్కుమూడిగా ఊర కుక్కలు దాడి చేశాయి. ఇది గమనించిన తండవాసులు కుక్కలను తరిమికొట్టే ప్రయత్నం చేశా రు. అయితే బాలుడి తల, మెడ భాగంలో కుక్కలు భయంకరంగా కొరికి తినడం తో బాలుడికి తీవ్రం గా గాయాలయ్యాయి. వెంటనే నీతూన్ను వైద్యం కోసం నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలిం చారు. అప్పటికే కుక్కలు కొరకడం వల్ల శరీరమంతా ఇన్ఫెక్షన్ సోకి దద్దుర్లు వచ్చాయి. డాక్టర్లు చికిత్స చేసిన లాభం లేకుండా పోయింది. బాలుడు మృతి చెందడంతో శవాన్ని పోస్టుమార్టం కోసం మార్చురికి తరలించారు. తాండాకు చెందిన జర్పుల ఓబ్యా లావణ్య దంపతులకు మొత్తం నలుగురు సంతానం కాగా, మొదటగా గాయత్రి, రెండవ సంతానంగా మిథున్, మూడవ సంతానంగాలయ, నాలుగవ సం తానంగా నీతున్ లు జన్మించారని తెలిపారు. అయితే నీతిన్ ప్రస్తుతం నాలుగు సంవత్సరాల బాలుడు, ఈ బాలుడు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పక్కన ఉన్న అంగన్వాడి కేంద్రంలో చదువుకుంటున్నాడు. అయితే నీతున్ జన్మదిన వేడుకలు గురువారం జరుగగా శుక్రవారమే బాలుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, తాండావాసులు శోకసముద్రంలో మునిగిపోయారు. తండ మొత్తం విషాదఛాయలు అనుకున్నాయి. ఇదిలా ఉండగా తమ గ్రామ పంచాయతీ మొత్తం కు క్కలు లేకుండా నిర్మూలించాలని, అందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని తండా వాసులు డిమాండ్ చేశారు.

# బీఈ పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్కు దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈ పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్కు దరఖా స్తులు స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ది ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ ఏఐసీటీఈ ఎనిమిదో సెమిస్టర్ మెయిన్, బ్యాక్ లాగ్, బీఈ (సీబీసీఎస్), బీఈ (నాన్ సీబీసీఎస్) కోర్సుల ఎనిమిదో సెమిస్టర్ వన్ టైం ఛాన్స్, బ్యాక్ లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని, ఫలితాలను తమ వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఈ ఫలితాల రి వాల్యుయేషన్కు ఒక్కో పేపర్ కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 19వ తేదీలోగా, రూ.200 అపరాధ రుసుముతో 22వ తేదీ వరకు టీఎస్ ఆన్లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవాలని సూచించారు.

# ఎండు గంజాయి పట్టివేత





**సంగారెడ్డి, జులై 18(జనంసాక్షి):** ఎండు గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని ము నిపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో జహీరాబాద్ వైపు నుంచి హైదరాబాద్ వెళ్తున్న యాక్టివా స్కూటీ టీఎస్ 07కే ఏ 4745 వాహనంపై ఎండు గంజాయి రవాణా చేస్తున్న ట్లు పక్కా సమాచారం రావడ ంతో మునిపల్లి మండలంలోని కంకల్ టోల్ ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహించగా స్కూటీ పై వెళున్న వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా 600 గ్రాముల ఎండు గంజాయి దొరికినట్లు ఎస్సై తెలిపారు. నిందితుడు నాందేడ్ జిల్లాకు చెందిన వీరబోయిన శ్రీకాంత్ బీదర్ ఇరానీ గల్లీలో ఇర్ఫాన్ అనే వ్యక్తి దగ్గర కొనుగోలు చేసినట్లు తెలి పారు. గంజాయిను తీసుకొని రమ్మని దత్త దేశముఖ్ 10,000/-, జ్ఞానేశ్వర్ గిరి 3,000/- నగదు తొ పాటు తన యాక్టి వా స్కూటీ ఇచ్చినట్లు నిందితుడు తెలియజేసినట్లు తెలిపారు నిందితుల నుంచి 600 గ్రాముల గంజాయి, 1 స్కూటీ స్వాదినం చేసుకున్నట్లు తెలిపారు. చాక చక్యంగా నిందితుడిని పట్టుకున్న ఎస్సై రాజేష్ నాయక్, సిబ్బంది ఎం.డి. హనీఫ్, మహేష్ కుమార్, డ్రైవరు అహ్మద్ పాషాను కొండాపూర్ సర్కిల్ సు మన్ కుమార్ అభినందించారు.

జనంసాక్షి www.janamsakshi.org
శనివారం 19 జూలై 2025

# రైతుల పట్ల వివక్షత చూపిస్తే సహించే ప్రసక్తే లేదు

- రైతులకు కావలసిన ఎరువులను తక్షణమే సరఫరా చేయాలి
- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్పష్టం



**మక్తల్, జూలై 18 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్షత చూపిస్తే సహించే ప్రసక్తే లేదని మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద యూరియా కొరతకు నిరసనగా నిర్వహించిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులను నిలువుగా మోసం చేసిందని అన్నారు. గత పది రోజుల నుంచి యూరియా లేక రైతులు నానా ఇబ్బందులు పడుతూ క్యూ లైన్ లో పాసుబుక్కులు ఆధార్ కార్డులు తమ నిరాశనను తెలియజేసిన ఈ ప్రభుత్వానికి ఏమాత్రం కనిపించడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో కొమ్ముకై రైతులను కష్టాలపాలు చేయడం జరుగుతుందని ఇది తెలంగాణలో సాధ్యం కాదనే విషయాన్ని ఆయన గుర్తించుకోవాలని తెలిపారు. గత కెసిఆర్ ప్రభుత్వ హాయంలో ఎప్పుడైనా రైతులకు ఏదైనా ఇబ్బంది కలిగిందా అన్నారు. రైతు సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా కేసీఆర్ ప్రభుత్వము రైతులకు కావలసిన ప్రతి విషయంలో ముందుచూపుతో పనిచేసిందని చెప్పారు. ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు గుమ్మకై రైతులకు రావాల్సిన యురయ ఇతర ప్రాంతాలకు విక్రయిస్తున్నారని రైతులకు ఏ కష్టమొచ్చినా నియోజకవర్గంలో తను రైతు పక్షాన ముందు ఉంటాను అనే విషయం అధికార పార్టీ నాయకులు గుర్తించుకోవాలని తెలిపారు. ప్రభుత్వంలో అధికారుల ప్రజాప్రతినిధుల మెడలు వంచిరైతుల సమస్యల కోసం నిత్యం పోరాడుతానని తెలిపారు. రైతుల పక్షాన మాట్లాడుతుంటే స్థానిక మంత్రి అజ్ఞానము చదువు ఏ మాత్రంలేని అవివేకుల తోటే ఏదో ఎదురుదాడి అంతమాత్రాన భయపడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గం ఏదైనా అభివృద్ధి సాధించిందంటే అది చిట్టెం కుటుంబం ద్వారా సాధ్యమైంది అనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. విమర్శలకు పాల్పడితే అదే స్థాయిలో తిరిగి సమాధానం చెప్పడం ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నరసింహ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, మక్తల్ పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్న హనుమంతు, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కే. ఎల్లారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శివరాజ్ పటేల్, మాజీ జెడ్పిటిసి అరవింద, సుధాకర్, కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి, దండు అయ్యప్ప, అన్వర్ హుస్సేన్, చదపురం అశోక్ కుమార్ గౌడ్, జుట్ల శంకరు, బండారి ఆనందు, జుట్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరికి ఘన స్వాగతం పలికిన వనపర్తి జిల్లా అధ్యక్షులు



**శ్రీరంగాపూర్, జూలై 18 (జనంసాక్షి) :** పశుసంవర్ధక మత్స్యశాఖ, క్రీడలా శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరవాత మొట్టమొదటిసారిగా వనపర్తి జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం.రాజేంద్ర ప్రసాద్ యాదవ్ వారికి ఘన స్వాగతం పలకడం జరిగింది. వనపర్తి జిల్లా కేంద్రంలో కొన్ని అధికార కార్యక్రమంలో మంత్రివర్యులు జిల్లా అధ్యక్షులు కలిసి పాల్గొని తర్వాత వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించడం జరిగింది. అక్కడ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా నిర్మాణంపై, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై, త్వరలో రాబోతున్న స్థానిక ఎలక్షన్స్‌పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## రేవల్లి - ఏదుల రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే



**రేవల్లి, జూలై 18 (జనంసాక్షి) :** రేవల్లి, అనంతపురం, ఏదుల, తీగలపల్లి మీదుగా 25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రోడ్డును వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ రోడ్డు నిర్మాణంతో నాగర్ కర్నూల్, వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు రవాణా సౌకర్యం సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. పలు గ్రామాలను అనుసంధానం చేస్తూ నిర్మించే ఈ రహదారి గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వీలైనంత త్వరగా రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రేవల్లి, గోపాల్ పేట, ఏదుల మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రిని త్వరలో అందుబాటులోకి తెస్తాం

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్



**మానవపాడు, జూలై 18 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ చౌరస్తాలో.. వంద పడకల ఆసుపత్రిని శుక్రవారం ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ సందర్శించడం జరిగింది. అక్కడి ఆసుపత్రి అధికారులు, సిబ్బంది మరియు వైద్యులతో చర్చించి వెంటనే ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు,యుద్ధ ప్రాతిపదికన ఆసుపత్రి ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పరిపాలనలో ఎలక్షన్ల కోసం ఒక పావుగా వాడుకున్న ఆసుపత్రి నేడు శిథిల వ్యవస్థకు చేరిందని ఎంతోమందికి వైద్య ఆరోగ్య సేవలందించాల్సిన ఆసుపత్రి ఇలా ఉండడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఆస్పత్రిలో అవసరమైన ఎక్విప్మెంట్ మరియు సిబ్బంది ని వెంటనే నియమించాలని సంబంధిత మంత్రి దృష్టికి మరియు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే అలంపూర్ ఏరియా ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది అని సంపత్ కుమార్ తెలిపారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని.. బలపరిచి మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అలంపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి చేసుకొనే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ వెంట ఆసుపత్రి ఇంచార్జ్ సూపర్డెంట్ సయ్యద్, మరియు జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ వినోద్ కుమార్, మరియు జోగులాంబ ఆలయ చైర్మన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి, అలంపూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, మరియు నియోజకవర్గంలోని వివిధ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాగనూర్ సామాన్ చెరువులో మొసలి కలకలం

- అప్రమత్తంగా ఉండాలి ఫారెస్ట్ అధికారులు



**మాగనూర్, జూలై 18 (జనం సాక్షి) :** మాగనూరు మండల కేంద్రంలోనీ సబ్ స్టేషన్ కు ఎదురుగా ఉన్న సామాన్ చెరువులో కొన్ని రోజుల నుండి ముసలి కలకలం రేపుతున్నాది. చెరువులో మొసలి ఉండడం వలన ఫారెస్ట్ అధికారులు ముందు జాగ్రత్త చర్య కోసం శుక్రవారం ప్రజలకు తెలియజేస్తూ ముసలి యొక్క బ్యానర్ ఏర్పాటు చేశారు.ఫారెస్ట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## స్థానిక ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా బూత్ కమిటీలు పనిచేయాలి

**వనపర్తి బ్యూరో, జూలై 18 (జనంసాక్షి) :** బిజెపి సంస్థాగత నిర్మాణంలో భాగంగా వనపర్తి గ్రామీణ మండలం పెద్దగూడెం గ్రామంలో 192, 193, 194 పోలింగ్ బూత్ కమిటీలను మండల ఉపాధ్యక్షుడు కొత్త రాజేష్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు సంద వెంకటేష్ అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. పోలింగ్ బూత్ కమిటీల ఎన్నికకు ముఖ్యఅతిథులుగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షుడు బండారు కుమారస్వామి మాట్లాడుతూ సంస్థాగత నిర్మాణంలో భాగంగా మండలంలో మిగిలిపోయిన పోలింగ్ బూత్ కమిటీలను నియమించడం జరుగుతుందని క్షేత్రస్థాయిలో పార్టీ విస్తరణకై బూత్ కమిటీలు క్రియాశీలకంగా పని చేయాలని పేర్కొన్నారు. జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు మాట్లాడుతూ 6 గ్యారంటీలు 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆచరణలో పూర్తిగా వైఫల్యం చెంది స్థానిక ఎన్నికలను పెట్టే ధైర్యం చేయట్లేదని హామీల పేరుతో తెలంగాణ సబ్బండ వర్ణాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక ఎన్నికల్లో ఒక్క వార్డు స్థానం కూడా గెలవకుండా చారిత్రక తీర్పు ఇవ్వడానికి రాష్ట్ర ప్రజలు స్థానిక ఎన్నికలకై ఎదురుచూస్తున్నారని, నూతనంగా ఎన్నికైన బూత్ కమిటీలు స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండాను ఎగరవేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. 192 బూత్ కమిటీ అధ్యక్షులు టి.కార్తీక్ కార్యదర్శి ఎన్.రవికుమాం సభ్యులు బుచ్చన్న,చెన్నయ్య, మధు,పరశురాముడు,193 పోలింగ్ బూత్ కమిటీఅధ్యక్షులుగా కేశవులు, కార్యదర్శిగా ఎండి రసూల్ సభ్యులు లచ్చన్న కిరణ్, తిరుమలేష్ తిరుమలయ్య, 194 పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షులుగా గణేష్ కార్యదర్శిగా పెంటయ్య సభ్యులు మన్యం దినకర్ మన్యం అంజిలను నియమించడం జరిగిందని తెలియజేశారు.



## ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రతి పేదకు న్యాయం

- నూతన రేషన్ కార్డుల పై ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం
- కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి



**ఉర్కొండ, జూలై 18 (జనం సాక్షి) :** ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని రేషన్ కార్డులపై కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం హర్షనీయమని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలం నుండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా కాలయాపన చేసి ఎంతోమంది పేదలకు ఇబ్బంది కలిగించిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే ప్రతి పేద కుటుంబానికి బియ్యం అందించాలనే ప్రధాన సంకల్పంతో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని.. ఇది దొరల ప్రభుత్వం కాదని, ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లతోపాటు ప్రతి సంక్షేమ పథకం అందించడానికి రేషన్ కార్డులు ఉపయోగపడతాయని ఇది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని పేర్కొన్నారు. రైతును రాజుగా చేసే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ, యువజన కాంగ్రెస్ నాయకులు మధు రెడ్డి, కొండల్, శ్రీశైలం, యూనిస్,షాకీర్ జగదీశ్, తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయిలో రాణించాలి

- మంత్రి వాకిటి శ్రీహరి



**మాగనూర్, జూలై 18 (జనం సాక్షి) :** జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ప్రతిభ చూపి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని రాష్ట్ర పాడి పరిశ్రమ, మత్స్య,క్రీడా యువజన శాఖా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నా రు.శుక్రవారంజాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికకు ఈనెల 13వ తారీకున ఉమ్మడి జిల్లా స్థాయి ఉమెన్స్ సైక్లింగ్ పోటీలు మక్తల్‌లో "సైక్లింగ్ అసోసియేషన్" ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాగనూరు విద్యార్థులు పి.శ్రావణి 10వ తరగతి డి. అఖిల 10వ తరగతి చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి సైకిల్ పోటీలకు ఎంపిక అయ్యారని ఫిజికల్ డైరెక్టర్ రాకేష్ శర్మ తెలిపారు. ఎంపికైనటువంటి విద్యార్థులను, పిడి రాకేష్ శర్మ ను క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఘనంగా సన్మానించి జాతీయ స్థాయిలో కూడా రాణించాలని అభినందించారు. ఎంపిక అయిన క్రీడాకారులు ఈనెల 20వ తారీకున హైదరాబాదులో జరిగే జాతీయస్థాయి ఉమెన్స్ సైక్లింగ్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ , పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ బాబు రెడ్డి, ఉపాధ్యాయులు వెంకట్రాములు, ఓబయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


## విద్యార్థుల అభ్యసన శక్తి పెంచాలి

**కృష్ణ, జూలై 18 (జనం సాక్షి) :** విద్యార్థులలో అభ్యసన శక్తి పెంచాలనీ మండల విద్యాధికారి నిజాముద్దీన్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని గురజాల, ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి నిజాముద్దీన్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కిషోర్ సార్ తో కలిసి తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా విద్యార్థులతో ఆశించిన అభ్యసన సామర్థ్యలను పరిశీలించడం జరిగింది అదేవిదంగా విద్యార్థులచే పాఠ్యంశాలను చదివించారు. తరువాత విద్యార్థులతో కలిసి భోజనం చేసి భోజనం నాణ్యతను కూడా పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఉపాధ్యాయురాలు కుర్షిదా తదితరులు పాల్గొన్నారు.



## మైనింగ్ ఏడిని సస్పెండ్ చేయాలి..?

- పరంజ్యోతి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు!



**మానవపాడు, జూలై 18 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా, వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్ లో.. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఏ పరంజ్యోతి శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. రాజోలి, వడ్డేపల్లి, ఐజ మండలాలలో అక్రమంగా ఇసుక రవాణా హైదరాబాద్ పట్టణానికి రవాణా జరుగుతున్నది ఇక్కడ ఉన్నటువంటి జిల్లా ఏడి మైనింగ్ అధికారి పట్టించుకోవడంలేదని ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కొరత చాలా ఉందని.. ఇక్కడేమో ప్రభుత్వము ప్రకటించిన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక ఇవ్వడం లేదు తుంగభద్ర,కృష్ణ నదులు ఉన్నకూడా ఇసుకకు చాలా ఇబ్బంది పడుతున్నారు అని అక్రమంగా తుమ్మిళ్ల దగ్గర ఉన్నటువంటి రిచ్ నుంచి రాత్రి వేళలో అక్రమంగా హైదరాబాద్‌కు ఇసుకను తరలిస్తున్నారు కాబట్టి ఈ విషయమై కలెక్టర్ స్పందించి, వెంటనే జిల్లా మైనింగ్ అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తుమ్మిళ్ల రీచ్ దగ్గర ఉన్నటువంటి ఇసుకను వెంటనే లబ్ధిదారులకు అందించాలని కుల వ్యతిరేక పోరాట సమితి ద్వారా డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాజోలి మండలం కార్యదర్శి ఏ విజయ్ కుమార్, పైపాడు సత్య రాముడు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి డ్యూటీ మీట్‌లో సత్తా చాటాలి

- పోలీసులలో ప్రతిభను వెలికి తీయడానికే పోలీసు డ్యూటి మీట్స్
- జాగిలాలు రాష్ట్ర స్థాయి డ్యూటి మీట్ కు ఎంపిక జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 18 (జనం సాక్షి) :** గత నెలలో నిర్వహించిన జిల్లా స్థాయి డ్యూటీ మీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ కు ఎంపిక చేయడం జరిగిందని రాష్ట్రస్థాయిలో కూడా సంగారెడ్డి జిల్లా సత్తా చాటాలని ఎస్పి పారితోష్ పంకజ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ సందర్భంగా జోనల్ డ్యూటి మీట్ ను ఎస్పీ జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...గత నెలలో నిర్వహించిన జిల్లా స్థాయి డ్యూటీ మీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ కు ఎంపిక చేయడానికి, జోన్-5 లో కమిషనరేట్స్ మినహా సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాకు చెందిన 58-మంది అధికారులు, సిబ్బందికి, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోసల్ టీంలకు శుక్రవారం జోనల్ లెవెల్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరిగిందన్నారు. జోనల్ డ్యూటి మీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఈ నెల 26 న వరంగల్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి డ్యూటి మీట్‌కు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీసుల ప్రతిభను వెలికి తీయడానికే పోలీసు డ్యూటి మీట్.. నిర్వహించడం జరుగుతుందని ఈ డ్యూటీ మీట్ లో సైంటిఫిక్ ఎవిడెన్స్, నేరం జరిగిన తర్వాత నేరస్థలాన్ని ఏ విధంగా ప్రొటెక్ట్ చేయాలి, నేరస్థల నుండి క్లూస్ ఏ విధంగా సేకరించాలి, కంప్యూటర్ పరిజ్ఞానం, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ పని తీరుపై పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ నెల 26 న వరంగల్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ నందు సత్తా చాటి, అనంతరం పూనే లో జరిగే నేషనల్ స్థాయి డ్యూటి మీట్ కు అర్హత సాధించాలి అన్నారు. పోలీసుల పనితీరుకు అద్దం పటె ఇన్వెసిగేషన్ లో మెళకువలు ఈ డ్యూటి మీట్ ద్వారా మరింత మెరుగ్గా నేర్చుకోవచ్చు అన్నారు. సరైన పద్ధతిలో ఇన్వెసిగేషన్ చేసి కేసును డిటెక్ట్ చేసినట్లయితే ప్రజలలో పోలీసుల పై నమ్మకం పెరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట డ్యూటి మీట్ నోడల్ అధికారి అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, డీసీఆర్బీ డియస్పి శ్రీనివాస్ రావ్, ఎ.ఆర్.డియస్పి నరేందర్, వికారాబాద్ డ్యూటి మీట్ నోడల్ అధికారి ఎ.ఆర్.డియస్పి వీరేష్, యస్.బి ఇన్స్పెక్టర్స్ విజయ్ కృష్ణ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్స్ రమేష్ డ్యూటి మీట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో ఆపరేషన్ జ్వాలా

- ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి):** ఆదిలాబాద్ జిల్లాలో మొట్ట మొదటిసారిగా పోలీసుల ఆద్వర్యంలో ఆపరేషన్ జ్వాలా కార్యక్రమానికి శ్రీకారం చేపట్టారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ బాలికల కళాశాల మరియు పాఠశాలలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఆపరేషన్ జ్వాల పేరుతో శిక్షణ తరగతులకు శ్రీకారం చుట్టారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జ్వాలా ముఖ్య ఉద్దేశం విద్యార్థులలో చిన్నతనం నుండి ఆత్మస్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా జిల్లా పోలీస్ యంత్రాంగం తమ వంతు ప్రయత్నాన్ని మొదలుపెట్టిందని, దీని ద్వారా మహిళా విద్యార్థుల్లో మరియు చిన్నారులలో ఆపద సమయంలో స్వీయ రక్షణ తో తమను తాము కాపాడుకునే ధైర్యాన్ని కలిగి ఉంటారని తెలిపారు. మహిళలు విద్యార్థులు ఎలాంటి ఆపద సమయంలోనైనా ఇలాంటి శిక్షణ కార్యక్రమాల వల్ల నేర్చుకున్న పద్ధతులను ఉపయోగించి తమను తాము కాపాడుకోగలుగుతారని, విద్యార్థుల ధైర్య సాహసాలు పెంపొందించబడతాయని, ఆపద సమయంలో జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించే అంత శక్తి లభిస్తుందని, మహిళలకు ఎల్లవేళలా అందుబాటులో జిల్లా షీ టీం బృందాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎలాంటి ఆపద సమయంలోనైనా డయల్ 100 లేదా ఆదిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించాలని సూచించారు. మహిళల పట్ల జరుగు నేరాల ను తగ్గించడానికి జిల్లాలో వినూత్నంగా ఇలాంటి కార్యక్రమాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని మహిళల్లో విద్యార్థినిలల్లో చైతన్యం తీసుకొని వచ్చి అన్ని రంగాల్లో ముందుండాలని సదుద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని నేర్చుకోవాలని సూచించారు. ఈ పాఠశాలలో దాదాపు 500 మంది విద్యార్థులు ఆపరేషన్ జ్వాల ద్వారా శిక్షణ ను తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, కళాశాల ప్రధానోపాధ్యాయులు, పట్టణ సీఐలు, కరాటే శిక్షణ ను అందించే ప్రైవేటు ప్రభుత్వ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ ఆయిల్ పంటలో పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ

- రైతులందరికీ ప్రభుత్వం ఆసరా
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, జులై 18(జనంసాక్షి) :** రాష్ట్రంలోని రైతులందరికీ ప్రభుత్వం అండగా నిలిచి వివిధ పంటలు పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందని, ఫామాయిల్ పంట సాగుతో రైతు పెట్టుబడి తక్కువ పెట్టి ఎక్కువ ఆదాయం పొందవచ్చని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో పామాయిల్ పంట సాగు చేస్తున్న రైతులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్ర లతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పామాయిల్ పంట సాగు చేయడానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, పామాయిల్ పంట వేసిన పొలంలో ఇతర పంటలు వేసే అవకాశం ఉందని రెండు పంటల ద్వారా రైతుకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. జిల్లాలో పండించిన పామాయిల్ గింజలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా ములుగు మండలం జంగాలపల్లి గ్రామ సమీపంలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం దేశంలోని ప్రజలందరూ సంతోషంగా ఉంటారని, ప్రకృతి కలుషితం కాకుండా చెట్లను కాపాడుకోవాలని తెలిపారు. గోవిందరావుపేట మండలంలో 70 ఎకరాలలో పామాయిల్ పంట సాగు చేయడం హర్షించదగ్గ విషయమని, ఐదు ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతు బండమీది కుమారస్వామి కి శుభాభినందనలు తెలిపారు. నాలుగు సంవత్సరాలు ఆయిల్ ఫామ్ తోటలు కాపాడితే 30 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం ప్రతినెల వస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలలను కెవెన్ బయోసైన్స్ కంపెనీ కొని ఒక టన్నుకు రూ 17,463/- నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని రైతులను మంత్రి కోరారు. రానున్న రోజులలో రైతులను ఒప్పించి పామాయిల్ పంట సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రకాల నేలాల్లో సాగు చేయవచ్చని, బై బ్యాక్, ఏర్పాటు చేయగల పంట ఆయల్ ఫామ్ అని, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కూడా జిల్లా మంత్రి చొరవ వల్ల మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగును ఈ జిల్లాలో 2002-23వ సంవత్సరంలో 820 ఎకరాలు 2023-2024 సంవత్సరంలో 834 ఎకరాలు 2024-25 వ సంవత్సరంలో 99 ఎకరాలు ఇప్పటివరకు ఈ సంవత్సరం 246 ఎకరాలు సాగు చేయడం జరిగిందని, నాలుగో సంవత్సరంలో మొదటి కోత 2, 3 టన్నుల దిగుబడి, ఏడో సంవత్సరం నుండి పదవ సంవత్సరం వరకు, పది టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు. అనంతరం చల్వాయి పిఎస్ఆర్ గార్డెన్స్ వద్ద హరిత హారం లో భాగంగా మంత్రి సీతక్క కలెక్టర్ తో కలిసి మొక్కలను నాటారు. మండల లోని నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు రేషన్ కార్డు పత్రాలను మంత్రి సీతక్క అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి, డి సంజీవ రావు, డిఎండిసి ఎస్ఓ రాంపతి, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, ములుగు డివిజన్ ఉద్యాన అధికారి శ్రీకాంత్ ఏటూరునాగారం డివిజన్ ఉద్యాన అధికారి కోపిరి లావణ్య, తహసిల్దార్ సృజన కుమార్, ఏఈఓ గోపాల్ రెడ్డి, ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ కుమార్ రెడ్డి, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ స్టాఫ్ సురేష్, ప్రజా ప్రతినిధులు, ఆయిల్ ఫామ్ రైతులు, రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను సన్మానించిన చౌదర్ పల్లి సతీష్



**లింగాల గణపురం, జూలై 18 ( జనం సాక్షి ) :** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర సహాయ హెూం మంత్రి బండి సంజయ్ శుక్రవారం జనగామ జిల్లా కార్యాలయంలో వచ్చిన సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చౌదర్ పల్లి సతీష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ హెూం మంత్రి బండి సంజయ్ ని శాలువాతో, మెమొంటో తో సతీష్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లింగాల గణపురం బిజెపి మండల అధ్యక్షుడు సంపత్ యాదవ్, లింగాల గణపురం ప్రధా న కార్యదర్శి గణేష్,కిషన్ మోర్చా అధ్యక్షుడు తాటిపా ముల మల్లేష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు నర్సింగుల ఉపేందర్, లింగాల ఆదిత్య, గొర్రె సంపత్, మరికుక్కల ప్రశాంత్, కెమిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, జులై 18 (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంచిర్యాల జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, వంటశాల, భోజనశాల, వసతి గృహంలో వసతులు, పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శు ద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం పాఠశాల భవనంపై నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరిగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంతో బీసీ ఉద్యమ నేత జక్కని సంజయ్ భేటీ



**భూపాలపల్లి, జూలై 18 (జనం సాక్షి):** దేశ వ్యాప్తంగా బీసీల పోరాటాన్ని బలోపేతం చేస్తామని బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ నెల 25 నుంచి డిల్లీలో నిరవధిక పోరాటాలు చేస్తున్నామని తెలిపారు, దేశ వ్యాప్తంగా కుల గణన సాధన కోసం, జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో వాటా కోసం ఒత్తిడి తెస్తామని అన్నారు, తెలంగాణ అసెంబ్లీ తీర్మానించిన విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాలలో 42% వాటా బిల్ ను అమలు కోసం, 9వ షెడ్యూల్ లో చేర్చడం కోసం ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జక్కని సంజయ్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు, ఈ నెల 25 నుంచి చేపట్టబోయే కార్యక్రమాల్ని వివరించారు, రాష్ట్ర ప్రభుత్వం మద్దతు కావాలని కోరారు, ఈ పోరాటంలో భాగంగా జాతీయ పార్టీలను కలిసి విన్నవిస్తామని జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లతో కలుస్తామని తెలిపారు, ఈ పోరాటానికి మద్దతు కావాలని కోరారు.

# నేడు ఫుడ్ ఫెస్టివల్

**ఖానాపూర్ జూలై 18 (జనం సాక్షి) :** మున్సిపల్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



**గంగారం జులై 18 (జనం సాక్షి) :** అప్పుల బాధతో పురుగుల మందు తాగిమృతి చెందిన సంఘటన గంగారం మండలం దుబ్బ గూడెంలో చోటు చేసుకుంది గంగారం ఎస్ ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం మోటాపోతుల సతీష్ (40) రెండు సంవత్సరాలు నుండి పంటలు సరిగా పండక,ఆర్థిక భారం ఏర్పడి అప్పులు తెచ్చి ఆటో కొనుక్కొని కుటుంబాన్ని వెళ్లదీసేవాడు ఆటోలు సరిగా నడవక ,పంటలు పండకపోవడం ఫైనాన్స్ ఇబ్బందులతో ఆర్థిక భారంతో ఇల్లు గడవడం కష్టంగా మారింది దీనితో గత కొన్ని రోజుల నుండి మానసికంగా కుంగి పోతూ ఈసారైనా పంటలు బాగా పండి ఆర్థిక ఇబ్బందులు తొలుగుతాయని, అను కున్న సతీష్, ఈ సారి కూడా వర్షాలు పడకపోవడంతో చెను ఎండిపోతున్నది అని మనస్తాపనికి గురై పంట చెను దగ్గరే బాధపడుతూ గడ్డి మందు సేవించిడు స్థానికులు గమనించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించిగాచికిత్స పొందుతూ శు క్రవారం మృతి చెందాడు మృతుడికి భార్య సంధ్య,కుమారుడు,శ్రీనాద్, కూతురు,శ్రీహరిక ఉన్నారు సతీష్ మృతి తో దుబ్బగూడెం లో విషాదఛాయలు ఆములుకున్నాయి.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

- స్టేషన్ ఘన్పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి
- మహిళా సంఘాల కార్యకలాపాలు ప్రశంసనీయం : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**స్టేషన్ ఘన్పూర్, జూలై 18 (జనం సాక్షి) :** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్టేషన్ ఘన్పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం స్టేషన్ ఘనపూర్ పట్టణంలోని సిరిపురం గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ స్థాయి ఇందిర మహిళ శక్తి సంబరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి పాల్గొని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ లతో కలిసి సభను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇందిరా మహిళ శక్తి సంబరాలు పురస్కరించుకుని అతిథులు కేక్ ను కట్ చేయించి మహిళలకు తినిపించారు. ఈ సందర్భంగా ఇందిరా మహిళ శక్తిని చాటుతూ మహిళ సంఘాల ఆధ్వర్యంలో విజయవంతంగా ప్రగతిలో కొనసాగుతు న్న పలువురు తాము చేపడుతున్న కార్యకలాపాలను వివరించారు. మరింత ప్రోత్సాహాన్ని అందిస్తే పరిశ్రమల స్థాపనకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కడియం శ్రీహరి మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ప్రతి మండలం లోనూ బస్సు, పెట్రోల్ బంక్, సోలార్ పవర్ ప్లాంట్ వంటివి తప్పనిసరిగా మంజూరు చేయిస్తానన్నారు. సంఘ సభ్యురాలు చనిపోతే 10లక్షలు బీమా అందజే యడం జరుగుతుందని,రెండు లక్షల రుణము ఉంటే మాఫీ చేయడం జరుగుతుందన్నారు. మండల సమా ఖ్య భవనాలు నిర్మాణాలకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మాట్లాడుతూ జిల్లాలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ మహిళా సంఘాల కార్యకలాపాలు ప్రశంసనీయమని అభినందించారు. ఆగస్టు 15వ తేదీ లోపు వనిత టీ స్టాల్స్ 50 వరకు లక్ష్యంగా రూపొందించామని, వనిత టీ స్టాల్స్ లలో జిరాక్స్ సెంటర్, స్టేషనరీ వంటివి ఏర్పా టు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్, వ్యవసాయ మార్కె ట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డిఓ డి ఎస్ వెంకన్న, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి వసంత, డిపిఎం నళిని, సతీష్, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, తాహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజ యశ్రీ, ఏపిఎం కుమారస్వామి, ఆర్ ఐ లు శ్రీకాంత్, సతీష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, మహిళా సమై క్య జిల్లాఅధ్యక్షురాలు రమ్యశ్రీ, మండల అధ్యక్షురాలు బేతి మంజుల, ఏడు మండలాల మహిళా సంఘం అధ్యక్షులు, మహిళా సంఘం సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- గత ప్రభుత్వం గల్లా ఖాళీ చేసింది ఆర్థిక విధ్వంసం చేశారు
- మంత్రి పొన్నం ప్రభాకర్




**భీమదేవరపల్లి, జూలై 18 (జనం సాక్షి) :** 10 సంవత్సరాలు తర్వాత మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం. ఇప్పుడే 40 లక్షల రూపాయలు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు అందించమన్నారు. భీమదేవరపల్లి మండలం ములకనూరులో వెంకట సాయి గార్డెన్స్ లో శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష, ఆర్డిఓ రమేష్ రాథోడ్ డిఆర్డిఓ శ్రీనివాస్,తహశీల్దారు రాజేష్ తో కలిసి నూతన రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి చెక్కులు,సీఎంఆర్ఎఫ్, వడ్డీలేని రుణాల చెక్కులు,ఇందిరమ్మ ఇంళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ,స్టీల్ బ్యాంక్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో నిన్న కోహెడ మండలంలో గవర్నర్ ద్వారా స్టీల్ బ్యాంక్ ప్రారంభం చేసుకున్నాం. ఈ మండలంలోని 44 మహిళా సంఘాలు ఉంటే 21 మ్నొదటి దశలో ఇస్తున్నాం,త్వరలో 23 సంఘాలకు ఇస్తామన్నారు. ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా,మారుస్తామని తెలిపారు. పెళ్ళిళ్ళు శుభకార్యాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించి స్టీల్ సామాగ్రి వాడాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వేడి అన్నం ప్లాస్టిక్ కవర్ లో వేసుకొని తినడం వల్ల ఆది విషంగా మారి క్యాన్సర్ సంబంధిత వ్యాధులు వస్తాయి. అందురూ స్టీల్ వస్తువులు మోత్కు ఇస్తారు వాడాలి. భీమదేవరపల్లి మండలంలో 49 హోటల్ లకు 4900 స్టీల్ గ్లాసులు అందించాం..ప్లాస్టిక్ లో చాయ్ తాగడం వల్ల మనకి మనం పైసలు ఇచ్చి కాన్సర్ తెచ్చుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఈ మండలానికి ఒక డబుల్ బెడ్ రూమ్ కూడా రాలేదు, నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. మ్నొదటి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం..ఇప్పుడు రెండవ దశ ఇల్లు వస్తున్నాయి. ప్రతి ఇంటి నిర్మాణానికి ఎమ్మార్వో 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా ఇస్తారు. మీకు ఇల్లు కట్టుకోవడానికి పెట్టుబడికి మహిళా సంఘాల నుండి లక్ష రూపాయలు రుణం ఇస్తారు. 400-600 స్పే ఫీట్ లోపే ఇల్లు నిర్మించాలి,అని అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి తో ముందుకు పోతున్నాం..10 సంవత్సరాల తర్వాత రేషన్ కార్డులు వస్తున్నాయి. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేక పోయింది. మండలంలో 1286 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి. డబ్బులు ఉన్నోళ్లు మాత్రమే తనే సన్న బియ్యం అందరికీ పంపిణీ చేస్తున్నాం. 9 రోజుల్లో 9 కోట్ల రూపాయలు రైతు భరోసా విడుదల చేశాం..పంట పెట్టుబడి సహాయం కింద అందించాం..రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. 500 కి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం,అర్టీసీ లో ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించాం. దాదాపు 7 వేల కోట్ల రూపాయలు మహిళాలు అదా చేశారు. మహిళాలు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళాలన్న ఆర్టీసీ లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. బస్సులకు మహిళాలను యజమానులను చేసింది. మహిళా సంఘాల ద్వారా బస్సులు అందించాం. 10 సంవత్సరాలు తర్వాత మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం. ఇప్పుడే 40 లక్షల రూపాయలు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు అందించాం. రాబోయే కాలంలో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తాం..గత ప్రభుత్వం గల్లా ఖాళీ చేసింది. ఆర్థిక విధ్వంసం చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష, ఆర్డిఓ రమేష్ రాథోడ్,తహశీల్దారు రాజేష్,నాయబ్ తహశీల్దారు సూర్య, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు శ్రీధర్,రాజు,ధరణి ఆపరేటర్ సాయిరాం, రెవెన్యూ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# సాగునీరు లేక రైతుల అరిగోస

- రాజకీయం కోసం కాదు రైతుల కోసం పాదయాత్ర
- కాంగ్రెస్ ఎప్పుడు వచ్చిన రైతులకు కష్టాలే
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి, జూలై 18(జనంసాక్షి) :** సాగు నీరు లేక రైతులు కష్టపడుతుంటే ప్రభుత్వం సాగు నీటిని విడుదల చేయడంలో జాప్యం చేస్తోందని, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దేవరుప్పుల మండలం మాదాపురం దేవాదుల కాల్వ నుంచి ప్రారంభమైన పాదయాత్ర దంతాల తండా మీదుగా పాలకుర్తి మండలం శాతాపురం నుంచి ఈరవెన్ను వరకు సాగింది. 13 కిలో మీటర్లు పాదయాత్ర సాగగా, ఈరవెన్ను గ్రామంలోనే పాదయాత్రను ముగించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో దయాకర్ రావు ముచ్చటించారు. రైతులు సాగునీటి కోసం గోస పడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు శాతాపురం క్రాస్ రోడ్డు వద్ద మీడియాతో మాట్లాడారు. రాజకీయం చేస్తలేమని, రైతుల కోసం పాదయాత్ర చేస్తున్నామని అన్నారు. దేవరుప్పుల మండలం మాదాపురం శివారులోని అనేక తండాల్లో పొలాలు ఎండి పోయాయని, రైతులు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వీళ్లు వదలాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి బ్రోకర్ మాటలు.. మాయల మాటలకు ప్రజలు మోస పోయారని, ఆబద్దాలు చెప్పి రేవంత్రెడ్డి సీఎం అయిండని ఎద్దేవ చేశారు. ఎస్సారెస్పీ కాల్వల ద్వారా వచ్చే నీళ్లు మైలారం, కొడకండ్ల, దేవాదుల నీళ్లతో పాలకుర్తి పెద్దవంగర, దేవరుప్పుల సాగునీరును విడుదల చేయాలని అన్నారు. ఇంకా మిగిలిన పనులను పూర్తి చేసి నవాబుపేట రిజర్వాయర్ను దేవాదుల నీళ్లను రప్పించి నింపాలని, నియోజకవర్గంలోని అన్ని చెరువులు, కుంటలను వారం రోజుల్లో నింపాలని లేకుంటే సీఎం ఇంటి వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లు పూర్తయితే 77 వేల 890 ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు మాజీ జెడ్పీటీసీలు పల్లా సుందర్రాంరెడ్డి, మంగలంపల్లి శ్రీనివాస్, పుస్కూరి శ్రీనివాసరావు, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, గాంధీనాయక్, పసునూరి నవీన్, తీగల దయాకర్, బస్వ మల్లేశం, కొల్లూరు సోమయ్య, మేకల సంపత్ కుమార్, చింత రవి, నర్సింహ నాయక్, రంగు కుమార్, అనిమిరెడ్డి, నాగిరెడ్డి, ఐలయ్య, సిందే రామోజీ, రాజిరెడ్డి, పేరం రాము, మాచెర్ల ఎల్లయ్య, ముస్కు రాంబాబు, పాపారావు, వేణు, తదితరులు ఉన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
19 జూలై 2025

# మహిళా వికాసంతోనే సామాజిక అభివృద్ధి

- మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి తోటివారికి ఉపాధి కల్పించాలి
- తెలంగాణ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



తాండూరు, జూలై 18 (జనంసాక్షి) : మహిళా వికాసంతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని తెలంగాణ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లు పేర్కొన్నారు .శుక్రవారం పట్టణంలోని తులసీ గార్డెన్స్ లో నియోజకవర్గ ఇందిరా మహిళా శక్తి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి,ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2,642 మహిళ సంఘాలకు వడ్డీ రాయితీ (రూ.7,78 కోట్ల) విలువగల చెక్కులను మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అందజేశారు.పట్టణానికి బ్యాంక్ లింకేజి ద్వారా 60 మహిళ సంఘాలకు రూ.6,10 కోట్లు. 887 మహిళ సంఘాలకు రూ. 81,36 లక్షల వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ చేశారు. సంఘాలలో ఉండే మహిళలు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు, సాధారణంగా మరణిస్తే రుణమాఫీ. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మహేందర్ రెడ్డి ,ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు మాట్లాడుతూ.ప్రతీ ఇంటికీ ఇల్లాలే వెలుగు అన్నారు. సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబాలతో పాటు రాష్ట్రం, దేశం కూడా పురోగతి సాధిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళ పేరిట మంజూరు చేస్తున్నాం.ఒకనాడు అదానీ, అంబానీ, డబ్బున్నవారు పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేసేవారు.మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఏదైనా చేయాలని కొత్తగా ఆలోచించి, మహిళలకు నూతన పెట్రోల్ బంకులు, వరి ధాన్యం కొనుగోలు, రైస్ మీల్స్ ఏర్పాటు, ఆర్టీసీ బస్సులు, శిల్ప కళా వేదికలో దుకాణాల ఏర్పాటు, బ్యాంకు లింకేజ్ ద్వారా స్వయం ఉపాధి, వడ్డీ లేని రుణాలు, సోలార్, మహిళ శక్తి క్యాటిన్లు ప్రభుత్వం ఇచ్చింది. విద్యవ్యవస్థను బాగు చేయాలంటే అది కేవలం మహిళలకే సాధ్యం అవుతుందని ముఖ్యమంత్రి ఆ బాధ్యతను మహిళ సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేశాం. అంతటితో ఆగలే, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ఆ ఊర్లో ఉండే పాఠశాలలో ఏమి జరిగిన మహిళల అధీనంలోనే జరిగేట్లు పంతుల హాజరు కూడా మహిళలే తీసుకునే బాధ్యతను అప్పజెప్పాం.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టడం కూడా మన ప్రభుత్వంలో మహిళ సంఘాలకు అప్పజెప్పాం. మహిళలతో వట్టింటి నుంచి మొదలైన మార్పు భవిష్యత్తులో రాష్ట్రాన్ని మార్చే స్థాయికి ఎదుగుతారని నా నమ్మకంరాజకీయాల్లో, వ్యాపారాల్లో మహిళలు రాణించాలని సూచించారు.గత ప్రభుత్వంలో 2014-18 వరకు మహిళ మంత్రి లేకుండా నడిపారు. మన ప్రభుత్వంలో ఇద్దరికి మంత్రి పదవులు ఇచ్చాం.గత ప్రభుత్వం 10 ఏళ్లలో వడ్డీలేని రుణాలే ఇవ్వలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్. జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు జానకీ, జిల్లా పీడీ రవికుమార్, మాజీ కౌన్సిలర్లు, సీనీయర్ నాయకులు, మెప్మా అధికారులు, ఆర్పీలు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై చర్యలు శూన్యం

- దిర్సంపల్లి తండా హనుమాన్ మందిరం చుట్టూ ట్రాక్టర్ల కొద్దీ అక్రమ ఇసుక డంపులు
- కొన్ని నెలలుగా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువు



దోమ, జూలై 18 (జనం సాక్షి) : పట్టపగలు అక్రమ ఇసుక రవాణా చేస్తూ లక్షల రూపాయలు సంపాదిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు కొందరు అక్రమ ఇసుక వ్యాపారస్తులు,వికారాబాద్ జిల్లా దోమ మండలం,దిర్సం పల్లి వాగు లో నుంచి అక్రమంగా ఇసుకను 60 నుండి 80 ట్రాక్టర్ల వరకు డ%శీ%పులు గా ఏర్పాటు చేసుకుని అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం ఎందుకు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు.అక్రమ ఇసుకను అరికట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం వెనక అంతర్యమేమీ అని పలు అనుమానాలు జోరుగా వినిపిస్తున్నాయి.ఓ పక్క ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసి కేసులు నమోదు చేయాలని చెప్తున్నా మరోపక్క అధికారులు అవన్నీ పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని అక్కడక్కడ గుసగుసలు వినబడుతున్నాయి. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా తరలిస్తున్న ఇసుక దందా లపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దంచికొట్టిన వర్షం

- తడిసి ముద్దైన పంటపోలాలు
- పొంగిపోర్లిన వాగులు, వంకలు



మొయినాబాద్, జూలై 18 (జనంసాక్షి) : శుక్రవారం తెల్లవారుజామున భరీ వర్షం కురియడంతో వాగులు, వంకలు పొంగిపోరాయి. పంట పోలాలు నీటమునిగాయి. శుక్రవారం తెల్లవారుజాము రెండు గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు వర్షం కురిసింది. ఒక్కసారిగా వర్షం కుంభవృష్టిగా కురియడంతో మండల పరిధిలోని అమ్లాపూర్, నక్కలపల్లి, తోల్కట్ట, ఎత్మారపల్లి, బాకారం, కాసింబౌలి, ఎన్కెపల్లి, ముర్తుజాగూడ తదితర గ్రామాల్లో వాగులు పొంగిపొర్లాయి. అమ్లాపూర్ సమీపంలోని ఈసీ వాగు ఉప్పొంగిపోర్లి పంటపోలాలు జలమయమైయ్యాయి. దీంతో ఎక్కడ చూసిన వర్షం నీరు నిలిచింది. బాకారం, ఎన్నెపల్లి గ్రామాల మధ్యలో ఉన్న కల్వర్టు మీదుగా వరద నీరు జోరుగా ప్రవహిస్తుండడంతో రెండు గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి.

## వంతెన నిర్మాణం పూర్తి చేయండి

- జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం
- మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు



షాబాద్, జూలై 18 (జనం సాక్షి) : మండల పరిధిలోని చర్లగూడ వంతెన మరియు రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయుట గురించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాల సంక్షేమ సంఘం ప్రతినిధుల బృందంతో కలిసి కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నిత్యం మండల కేంద్రానికి రాకపోకలు నిర్వహించలేని పరిస్థితి ఉందని అన్నారు. వర్షాకాలం కావడంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేక పోతున్నారు, రైతులు పండించిన పంటను సకాలంలో మార్కెట్ కు తరలించలేని పరిస్థితి. వృద్ధులు, అనారోగ్య పరులు వైద్యం నిమిత్తం మండల కేంద్రం లోని ప్రభుత్వాసుపత్రికి వెళ్లలేని పరిస్థితి. వర్షాకాల సమయం కావడంతో ఎగువ కురిసిన వర్షపు నీరు వెళ్లే దారి లేక రైతుల పొలాలు కొట్టుకుపోయే పరిస్థితి. భారీ పంట నష్టం సంభవిస్తున్న పట్టించుకునే నాధుడే లేడు. గ్రామాలు, గ్రామంలోని ప్రజలు బాగుపడాలి అంటే ముఖ్యమైనది రోడ్డు మార్గం ఆ మార్గమే లేక అనేక ఇబ్బందులు పడుతున్న చర్ల గూడ గ్రామస్తులం. షాబాద్ మెయిన్ రోడ్డు నుండి ఆస్పల్లి గూడ వరకు బీటీ రోడ్డు, చర్లగూడ గ్రామం నుండి కేశ గూడ మరియాపూర్ చౌరస్తా వరకు, అలాగే చర్లగూడ వంతెన నిర్మాణం కొరకు మూడు సంవత్సరాల క్రితం 9 కోట్ల వ్యాయం తో నిధులు మంజూరు కాగా 30% పనులను పూర్తి చేసి కాలయాపన చేయుటకు గల కారణాలు ఏంటో అంతు చిక్కడం లేదు అంటున్న గ్రామస్తులు. గత వారం రోజుల క్రితం చేవెళ్ల రెవెన్యూ డివిజన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ ఎలాంటి స్పందన రాకపోవడంతో తమ దృష్టికి తీసుకువచ్చాం. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వంతెన మరియు రోడ్డు పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చొక్కంపేట చంద్రశేఖర్, ఈర మళ్ళ మల్లేష్, బర్తకి అంజయ్య, మల్కాపూర్ సత్యనారాయణ, దేవరంపల్లి కృష్ణ, చొక్కంపేట రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బొంరాస్‌పేట మండలంలో ఘనంగా గ్రామ దేవతల బోనాలు

- కోడిపుంజులు,కల్లు సాకతో నైవేద్యం సమర్పించి మొక్కులు
- మహిళల పూనకాలతో దద్దరిల్లిన గ్రామాలు



బొంరాస్‌పేట, జూలై 18 (జనంసాక్షి) : ఆషాడ మాసం వచ్చిందంటే ప్రతి ఒక్కరికి గుర్తుకొచ్చేది బోనాల పండుగ.. గ్రామాల్లో గ్రామ దేవతలను పూజించడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. శుక్రవారం మండల పరిధిలోని మెట్లకుంట,రేగడి మైలారం,ఎన్కేపల్లి,ఏర్పుమళ్ళ తదితర గ్రామాల్లో గ్రామదేవతలకు మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. ఉదయం నుండి పిండి వంటకాలు తయారుచేసి బోనం కుండను అందంగా ముస్తాబు చేసి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించిన మహిళలు కోడిపుంజులు కల్లు సాకతో అమ్మవారిని తీరక్క కోరికలు తీర్చాలని మొక్కులు చెల్లించుకున్నారు.బోనాల ఊరేగింపు ఆలయ ప్రాంగణంలో డప్పు చప్పులకు మహిళలు పూనకాలతో ఆలయ ప్రాంగణం దద్దరిల్లింది. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని సిరులు ప్రసాదించాలని ప్రజలు గ్రామదేవతలను మొక్కులు చెల్లించుకున్నారు.

## విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి



హుజూర్‌నగర్, జూలై 18 (జనంసాక్షి) : కాలేజీ స్థాయిలోనే విద్యార్థులు నైపుణ్యత కలిగి పోటీ పరీక్షలకు సిద్ధపడి చదవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఆకస్మికంగా తనిఖీ చేసి, నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ భవనాన్ని పరిశీలించి గుత్తందారులను పనులు త్వరగా పూర్తి చేయాలని, క్వాలిటీలో రాజీ పడకుండా ప్రతివారం పనుల పురోగతిపై నివేదిక అందించాలని కలెక్టర్ అన్నారు. బీహార్ నుండి వచ్చిన కూలీల చిన్న పిల్లలను చూసి చిన్న పిల్లలను పనుల వద్దకు తీసుకురావద్దని, వారిని దగ్గర్లో ఉన్న అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని ఐసిడిఎస్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం సైన్స్ విద్యార్థుల క్లాసులోకి వెళ్లి సైన్స్ లో ఎలక్ట్రానిక్స్ సబ్జెక్టు మీద క్లాసు తీసుకున్నారు. వనజ అనే విద్యార్థిని లేపి పారడే మొదటి సూత్రాన్ని చెప్పవలసిందిగా కోరగా విద్యార్థిని సమాధానం చెప్పడం వలన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ విద్యార్థులకు మోటివేషన్ పై క్లాస్ తీసుకొని విద్యార్థులు కష్టపడి చదవాలని, ఏదో ఒక రంగంలో నైపుణ్యత సాధించాలని కష్టపడితే ఫలితం అదే వస్తుందని అందుకుగాను ప్రతి ఒక్కరు కష్టపడి చదివి పోటీ పరీక్షలకు సిద్ధపడి, పెద్ద పెద్ద గ్రూప్ వన్ ఉద్యోగాలు సాధించాలని, తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలంగా మంచి స్థానాలలో ఉండాలని, అలా చదువుకోవడం వలనే మేము కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు, ఎమ్మార్వోలు అయినామని మమ్మల్ని ప్రేరణగా భావించి చదువుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ నాగార్జున రెడ్డి, ఇన్చార్జి ప్రిన్సిపాల్ గుంటుపల్లి శ్రీనివాస్, కెమిస్ట్రీ లెక్చరర్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ



హయత్‌నగర్, జూలై 18 (జనం సాక్షి) : రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వారి కార్యాలయం లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరు పేదలైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్ నగర్ సర్కిల్స్ దిన కూలీలుగా, అసంఘటిత రంగ కార్మికులుగా, ఇంటి పనివారు, ఇతర పనులు చేసుకునేవారికి చాలీ చాలని కూలీతో జీవనం గడపడం కడు భారంగా ఉందని మేము అద్దె ఇళ్లలో ఉండి వచ్చిన కూలి డబ్బులు అద్దెలకు చెల్లిసూ మా జీవనం కడు భారంగా మారిందని కావున తమరు మా యందు దయవుంచి ఇల్లు లేని మాకు ఇండ్ల స్థలాలు ఇచ్చి మమ్మలను ఆదుకోవాలని వారు విన్నవించుకుంటున్నారు. హయత్ నగర్ పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. వాటిని కాపాడాలని తమరికి మనవి చేస్తున్నాం. హయత్ నగర్ మండలం లోని సాహెబ్ నగర్ కలాన్ సర్వేనెంబర్ 71,162 అమనగల్లు సర్వేనెంబర్ 27, 40, 191 లలో 5 ఎకరాలు జిల్లా దాఖల్ (2 గ్రామాల సరిహద్దు) గ్రామాల మధ్యన ఉన్న భూమి హయత్నగర్ కుంట్లూర్ మధ్యన గల భూమి) సర్వే నెంబర్ 308 ని కొత్త నెంబర్ సృష్టించి 13 ఎకరాల భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసి అన్యాక్రాంతం చేయుచున్నారు. ఈ భూమిని రక్షించి ఇల్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తమరికి తెలియజేస్తున్నాము . ఈ కార్యక్రమం లో సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం చంద్రమోహన్, జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి, సిపిఎం ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, సరూర్నగర్ సర్కిల్ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, సర్కిల్ కమిటీ సభ్యులు కొత్త గణేష్ గౌడ్, తిరుమల సంధ్య, సిహెచ్ మల్లేష్, మల్లెపాక వీరయ్య, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి




కాప్రా, జూలై 18 (జనం సాక్షి) : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని పలు ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ మనూ చౌదరి అధ్యక్షతన జరిగిన దిశ కమిటీ మీటింగ్ లో దిశ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ సహచర ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం లోని నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని 100 పడకల ఆసుపత్రి, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కి స్థలం, మధ్యాహ్న భోజన పథకం లో పనిచేసే వారికి వెంటనే బిల్లులు చెల్లించాలని, వేరే స్కూల్ పేర్లు పెడుతూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న వారి పర్మిషన్ రద్దు చేయాలని, డబుల్ బెడ్ రూం లో లిఫ్ట్ లు పనిచేయడం లేదు అని ప్రభుత్వ అధికారులను బెదిరిస్తున్న గారి మీద చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలి

- మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇవ్వండి
- వసతి గృహాల నిర్వహణపై సంబంధిత వార్డెన్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క



ములుగు ప్రతినిధి, జూలై 18 (జనంసాక్షి) : ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి వారి భవిష్యత్‌కు తోడ్పాటు అందించాలని, విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీ హాస్టల్లు, సంక్షేమ శాఖ అధికారులతో రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్. మహేందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్‌లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల మీద నమ్మకం కలిగి ఈ 2025-26 విద్యా సంవత్సరం వసతి గృహాల్లో చదివే విద్యార్థుల శాతం పెరిగిందన్నారు. చదువుకోవడానికి సుదూర ప్రాం తాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇక్కడి వాతావరణం అలవాటయ్యే వరకూ ప్రిన్సిపాళ్లు శ్రద్ధ వహించాలని, వారి మానసిక పరిస్థితులను అర్థం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యా బోధన చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధవహిస్తూ హాస్టళ్లను ఆర్‌బీఎసకే బృందాలు సందర్శించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందజేయాలని, వంటకు నాణ్యమైన సరుకులను వినియోగించాలన్నారు. విద్యార్థుల వసతి గదులు, పడకలు, మూత్రశాలలు శుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. శుద్ధమైన తాగునీటిని అందించాలని చెప్పారు. పారిశుధ్యం, రోజువారీ మెనూ, ప్రతీ విద్యార్థి హెల్త్ చార్ట్, వైద్య శిబిరా ల ఏర్పాటు తదితర అంశాలపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టే విధంగా వార్డెన్లు కృషి చేయాలన్నారు. వసతి గృహాల్లో స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ, ప్రతీనెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, ఆహార తయారీ ప్రదేశాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలగకూడదని, పాఠశాలలో పరిశుభ్రత, పారిశుద్య ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. పిల్లలు ఏమైనా మత్తు పదార్థాలు వాడినట్లయితే వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. గత సంవత్సరం ఏలాంటి సమస్య లేకుండా ఇంటర్ లో ప్రథమ స్థానంలో, టెన్త్‌లో ములుగు జిల్లాకు 8 వ స్థానం రావడం జరిగిందను అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ అధికారులు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ 83 హాస్టల్ ల వార్డెన్లు, టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో కుంభవృష్టి

- నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు



శేరిలింగంపల్లి, జూలై 18 (జనంసాక్షి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో శుక్రవారం సాయంత్రం భారీ స్థాయిలో కుంభవృష్టి వర్షం కురిసింది. దాదాపు రెండున్నర గంటల పాటు ఆకాశానికి చిల్లు పడినట్లు భారీ వర్షం ఏకధాటిగా కురవడంతో క్షణాల్లో రోడ్లు పూర్తిగా జలమయం కాగా లోతట్టు ప్రాంతాలు పూర్తిగా వర్షపు నీటితో నిండి చెరువులను కుంటలను తలపించాయి. గతంలో ఎప్పుడూ లేనివిధంగా కొండాపూర్ ఫ్లైఓవర్ సైతం వరదతో నిండిపోయిందంటే పరిస్థితి ఎంత దయనీయంగా మారిందో ఊహించవచ్చు. రెండున్నర గంటల వ్యవధిలో దాదాపు 8 నుంచి 10 సెంటీమీటర్ల వర్షం శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని తడిపి ముద్ద చేయడంతో మాదాపూర్ ఐటి కారిడార్ పరిధిలోని సాఫ్ట్వేర్ ఉద్యోగులు ఇళ్లకు బయలుదేరే సమయంలో గంటల తరబడి ప్రత్యక్ష ట్రాఫిక్ నరకాన్ని చవిచూశారు. నియోజకవర్గ పరిధి గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్, హాఫీజ్పేట్, చందానగర్, మియాపూర్, ఆర్ సి పురం పరిధి కొన్ని ప్రాంతాలు భారీ వర్షం తాకిడికి చిగురుటాకులా వణికిపోయాయి. కాగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి ట్రాఫిక్ పోలీస్ విభాగం అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది జోరువానలోను రోడ్ల మీదికి వచ్చి ట్రాఫిక్ ను నియంత్రించేందుకు ఒకింత తెగువనే చూపించారని చెప్పవచ్చు. కొద్దిపాటి వర్షానికే ట్రాఫిక్ పద్మ వ్యూహంలో చిక్కిపోయే బాటసారి శేరిలింగంపల్లిలో కురిసిన భారీ వర్షానికి ఓ దశలో ప్రాణాలను సైతం అరచేతిలో పెట్టుకున్నారంటే అది అతిశయోక్తి కాదు. చాలా ప్రాంతాలలో ట్రాఫిక్, బల్దియా సిబ్బంది అర్ధరాత్రి వరకు రోడ్లమీదనే తిష్ట వేసి రాకపోకలను నియంత్రిస్తూ పలువురిచే ప్రశంసలు అందుకోవడం గమనార్హం..!






## ముగిసిన టీసీఎస్
# బెంచ్ పాలసీ గడువు

**జనంసాక్షి:**దేశంలో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) 35 రోజుల బెంచ్ పాలసీని అమలు చేస్తుండటంతో ఉద్యోగుల్లో ఆందోళన పెరుగుతోంది. జూన్ 12న ప్రకటించిన ఈ పాలసీ మొదటి విడత జులై 17తో గడువు ముగిసింది. దాంతో ఈరోజు చాలా మంది ఉద్యోగులు సంస్థలో తమ భవిష్యత్తు ఏమిటనే దానిపై ఆందోళన చెందుతున్నారు. జూన్ 2025లో ప్రవేశపెట్టిన బెంచ్ పాలసీ విధానం ప్రకారం ప్రతి ఉద్యోగి సంవత్సరానికి కనీసం 225 బిల్లింగ్(యాక్టివ్ వర్క్) రోజులను లాగిన్ చేయాలి. ఉద్యోగులు ప్రాజెక్టుల్లో లేనప్పుడు బెంచ్ మీద గడిపే సమయాన్ని ఇది సంవత్సరానికి కేవలం 35 పని దినాలకు పరిమితం చేసింది. టీసీఎస్‌లోని సుమారు 6,00,000 మంది ఉద్యోగుల్లో సామర్థ్యాన్ని పెంపొందించడానికి, నైపుణ్యాలు పునరుద్ధరించుకోవడానికి ఈ చొరవ ఎంతో మేలు చేస్తుందని కంపెనీ నమ్ముతోంది. అయితే నిన్నటితో మొదటి విడత బెంచ్ గడువు ముగియడంతో తమ ఉద్యోగాలు ఉంటాయో ఊడుతాయోనని బెంచ్‌పై ఉన్న కొందరు ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు. టీసీఎస్ సీఈఓ కె.కృతివాసన్ ఈ చర్యను కంపెనీలో సహజ పరిణామంగా అభివర్ణించారు. 'మేము ఇప్పటికే కొన్ని పాలసీలను క్రమబద్ధీకరించాం. ఉద్యోగులు ప్రాజెక్ట్‌కు సిద్ధంగా ఉండాలి. బిల్లింగ్ డేస్ పెరిగేలా చూడాలి. ఈ మేరకు తమ నైపుణ్యాలు పెంచుకునేందుకు కంపెనీ సహాయం చేస్తోంది' అని ఆయన ఇటీవల ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా మూడు త్రైమాసికాల నుంచి కంపెనీ ఆదాయం వరుసగా క్షీణిస్తోంది. పెరుగుతున్న ఉద్యోగుల వ్యయం కొంత భారంగా మారుతుందనే వాదనలున్నాయి.

# 25 వేల దిగువకు నిఫ్టీ

### బ్యాంక్ షేర్లలో అమ్మకాలు..



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలతో ఈ వారాంతాన్ని ముగించాయి. ముఖ్యంగా ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. త్రైమాసిక ఫలితాల్లో యాక్సిస్ బ్యాంక్ నికర లాభం క్షీణించడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను కిందకు లాగాయి. దీనికితోడు బలహీన త్రైమాసిక ఫలితాలు, అంతర్జాతీయ అనిశ్చితులు కూడా సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో సెన్సెక్స్ 500 పాయింట్ల మేర పతనం కాగా.. నిఫ్టీ కీలకమైన 25వేల స్థాయిని కోల్పోయింది. సెన్సెక్స్ ఉదయం 82,193.62 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,259.24) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. క్రమంగా భారీ నష్టాల్లోకి వెళ్లింది. ఇంట్రాడేలో 650 పాయింట్ల నష్టంతో ఓ దశలో 81,608.13 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 501.51 పాయింట్ల నష్టంతో 81,757.73 వద్ద ముగిసింది. నిఫ్టీ 143.05 పాయింట్ల నష్టంతో 24,968.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.16గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో యాక్సిస్ బ్యాంక్, బీఈఎల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70.16 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,355 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### కారణాలు ఇవే..

మే, జూన్ నెలల్లో మన మార్కెట్లకు దన్నుగా నిలిచిన విదేశీ సంస్థాగత మదుపర్లు జులైలో సెల్లర్లుగా నిలవడం సూచీలపై ప్రతికూల ప్రభావం చూపింది. మే నెలలో రూ.19,860 కోట్లు, జూన్‌లో రూ.14,590 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను కొనుగోలు చేసిన ఎఫ్ఐఐలు.. జులైలో మాత్రం ఇప్పటి వరకు నికరంగా రూ.2660 కోట్ల షేర్ల విక్రయాలు జరిపారు. నిన్న యాక్సిస్ బ్యాంక్ నికర లాభంలో 3 శాతం క్షీణత నమోదు చేసింది. ఇది ఫైనాన్షియల్ స్టాక్స్‌పై ప్రభావం చూపింది. ఇంట్రాడేలో 6 శాతం మేర నష్టపోయిన యాక్సిస్ బ్యాంక్ షేరు చివరికి బీఎస్ఈలో 5.24 శాతం నష్టంతో 1099 వద్ద ముగిసింది. యాక్సిస్ బ్యాంక్ ఎఫెక్ట్.. ఇతర బ్యాంకులైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లపైనా పడింది. అమెరికాతో ట్రేడ్‌డీల్‌పై రోజులు గడుస్తున్నా స్పష్టత రాకపోవడం, అంతర్జాతీయంగా చమురు ధరలు మళ్లీ 70 డాలర్ల స్థాయికి చేరడం వంటివి మన స్టాక్ మార్కెట్ సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయి.

## సుకన్య సమృద్ధి' లాభదాయకమేనా?

**జనంసాక్షి:**దేశంలోఅత్యంత ప్రజాదరణ పిల్లల పెట్టుబడి పథకంసుకన్య సమృద్ధి యోజన ప్రత్యేకంగా బాలికల భవిష్యత్తుకు ఆర్థికంగా భద్రతకల్పించేందుకుభారత ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది. అత్యధికవడ్డీరేటు అందించేఈపథకంలోచాలామందిబాలికలతల్లిదండ్రులుపొదుపుచేస్తున్నారు. అయితేద్రవ్యోల్బ ణాన్ని పరిగణనలోకి తీసుకుంటేఇదిఅంతలాభదాయకంకాదంటున్నారుగువాహటికి చెందిన ఒక ఫైనాన్షియల్ప్లానర్.' సుకన్య సమృద్ధి మీ కూతురికి రూ.69 లక్షలు ఇవ్వదు.. 21 ఏళ్లకుద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేసిన తర్వాత ఆమెకు వచ్చేదిరూ.17 లక్షలే' అంటూగౌరవ్ ముంద్రా అనే ఫైనాన్షియల్ ప్లానర్ ఇటీవలలింక్డ్ఇన్లోఓపోస్ట్చేశారు. సుకన్య సమృద్ధి యోజన ఎన్పీఎస్ వాత్సల్య వంటి దీర్ఘకాలిక పెట్టుబడుల వాస్తవ ప్రపంచ విలువను మ్యూచువల్ ఫండ్ ప్రత్యామ్నాయాలతో పోల్చారు. సుకన్య సమృద్ధిపథకంలో15 ఏళ్ల పాటు సంవత్సరానికి రూ .1.5 లక్షలు పెట్టుబడి పెడితే మెచ్యూరిటీ తర్వాతసుమారురూ .69 లక్షలువచ్చేఅవకాశం ఉంటుంది. అయితేద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఆమొత్తంనేటి నిబంధనల ప్రకారం సుమారు రూ .17-18 లక్షలేఅవుతుందిఅంటున్నాయన. నేషనల్ పెన్షన్ సిస్టమ్కుసంబంధించినచైల్డ్-ఫోకస్డ్ వేరియంట్ ఎన్పీఎస్ వాత్సల్యకు కూడా అదే పోలికనువర్తింపజేసినముంద్రాఇది రూ .1.4 కోట్ల మెచ్యూరిటీని చూపించినప్పటికీ, కేవలం రూ .35 లక్షలు మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఇది 21 సంవత్సరాలలో 6% ద్రవ్యోల్బణానికి సర్దుబాటు చేస్తేనేడు కేవలం రూ .8.4 లక్షలకు సమానం.

### గుడ్ల ధరలు

హైదరాబాద్ ₹ 5.10

వరంగల్ ₹ 5.12

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

₹ 91,000 (22 క్యారెట్లు)

₹ 99,380 (24 క్యారెట్లు)

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,23,900

## 34 ఏళ్లకే రిటైర్ అవ్వొచ్చు!



**జనంసాక్షి:**దేశం వదిలి వెళ్లినవారు ఎంతో కొంత సంపాదించి కొంత ఆర్థిక స్వాతంత్ర్యం పొందిన తర్వాత తిరిగి స్వదేశానికి రావాలనుకుంటారు. 34 ఏళ్ల ఎన్ఆర్ఐ రూ.4 కోట్లు సంపాదించి భారత్‌కు తిరిగి వచ్చి త్వరగా రిటైర్ అవ్వాలని యోచిస్తున్నట్లు సోషల్ మీడియా పోస్ట్ ద్వారా తెలిపారు. తన వద్ద రూ.4 కోట్లు ఉన్నాయని చెప్పారు. అందులో రూ.రెండు కోట్లు బ్యాంకు ఖాతాలో ఉందని, మరో రూ.రెండు కోట్లను రిటైర్మెంట్ కోసం పొదుపు చేయబోతున్నట్లు తెలిపారు. అయితే సోషల్‌మీడియా వేదికగా తనకు ఎవరైనా ఆర్థిక సలహా ఇవ్వమని కోరాడు. దాంతో ఆ పోస్ట్ కాస్తా వైరల్‌గా మారింది. పోస్ట్‌లోని వివరాల ప్రకారం.. 'నేను ఇండియా వచ్చి రిటైర్ అయినా పార్ట్‌టైమ్‌గా పనిచేయడానికి సిద్ధంగానే ఉన్నాను. నా భార్యకు నేను రిటైర్ అవ్వడం ఇష్టం లేదు. పీహెచ్‌డీ పూర్తికావడంతో భారత్‌లో నాకు మంచి ఉద్యోగమే వస్తుందని నమ్ముతున్నాను. నా పొదుపులో నుంచి ఒక ఇంటిని అద్దెకు తీసుకుంటే మొత్తం ఖర్చులు కలిపి నెలకు సుమారు రూ.1లక్ష-రూ.1.50 లక్షల వరకు ఖర్చు అవుతుందని అంచనా. నా వద్ద ఉన్న నిధులు సరిపోతాయా? అనే అనుమానం ఉంది. ఈ ఖర్చులను పరిగణించి దయచేసి రిటైర్మెంట్ ప్రణాళికలు సూచించండి' అని కోరాడు. 'మీరు త్వరగా పదవీ విరమణ చేసి భారతదేశానికి తిరిగి రావాలనుకుంటే అగ్రెసివ్ పెట్టుబడులు చేయవద్దు. నిధులు సరిపోతాయనే దిగులు వద్దు. అయితే మీ బడ్జెట్ విషయంలో మాత్రం చాలా కఠినంగా వ్యవహరించాలి. సుమారు 5-6% వడ్డీ సమకూరే ఎఫ్‌డీలో రూ.1 కోటి ఉంచండి. మీ బడ్జెట్ అంచనా నెలకు రూ.1లక్ష-రూ.1.5 లక్షలుగా ఉంది. లోయర్ టైర్ సిటీలో ఇంటి అద్దెలు తక్కువగా ఉంటాయి. కాబట్టి కొన్నేళ్ల పాటు అక్కడ ఉండండి.

## జియో ఫైనాన్స్ లాభం భళా

**జనంసాక్షి:**డైవర్సిఫైడ్ దిగ్గజం ఆర్ఐఎల్ నుంచి విడివడిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన ఏప్రిల్-జూన్ (క్యూ1)లో నికర లాభం 4 శాతం పుంజుకుని రూ. 325 కోట్లను తాకింది. గతేడాది ఇదే కాలంలో రూ. 313 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 418 కోట్ల నుంచి రూ. 619 కోట్లకు ఎగసింది. అయితే మొత్తం వ్యయా లు సైతం రూ. 79 కోట్ల నుంచి రూ. 261 కోట్లకు భారీగా పెరిగాయి. వడ్డీ ఆదాయం రూ. 162 కోట్ల నుంచి రెట్టింపై రూ. 363 కోట్లకు చేరింది. ఈ కాలంలో (జేపీబీఎల్)లో 14.96 శాతం వాటాకు సమానమైన 7.9 కోట్ల ఈక్విటీ షేర్లను ఎస్‌బీఐ నుంచి సొంతం చేసు కుంది. ఇందుకు రూ. 104.54 కోట్లు వెచ్చించింది. వెరసి 2025 జూన్ 18 నుంచి జేపీబీఎల్ పూర్తి అనుబంధ సంస్థ్గగా అవతరించినట్లు వెల్లడించింది. ప్రయివేట్ రంగ సంస్థ సౌత్ ఇండియన్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26) తొలి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. ఏప్రిల్-జూన్(క్యూ1)లో నికర లాభం 10 శాతం వృద్ధితో రూ. 322 కోట్లను తాకింది. గతేడాది(2024-25) ఇదే కాలంలో రూ. 294 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 2,736 కోట్ల నుంచి రూ. 2,984 కోట్లకు బలపడింది.



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. పాకిస్తాన్ పర్యటనకు వస్తున్నారని పాక్ మీడియా ది డాన్ వెల్లడించింది. ఈ మేరకు ఓ ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. దీనిపై అమెరికాలోని వైట్ హౌస్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్.. పాక్ పర్యటనకు సంబంధించి ఎలాంటి షెడ్యూల్ లేదని.. ఆయన పాకిస్తాన్‌కు వెళ్లడం లేదని క్లారిటీ

## ట్రంప్ మా దేశానికి వస్తున్నారు: పాక్
# అలాంటి షెడ్యూల్ ఏమీ లేదు
### వైట్‌హౌస్ వార్నింగ్

ఇచ్చింది. అయితే, ఇస్లామాబాద్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వస్తున్నారని పాక్ మీడియా కథనాలపై తాజాగా వైట్‌హౌస్ అధికారులు స్పందించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. పాకిస్తాన్‌కు వెళ్లడం లేదు. పాక్ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఏమీ లేదు. జూలై 18వ తేదీన ట్రంప్.. పాకిస్తాన్‌లో పర్యటించడం లేదు. మీడియాలో వస్తున్న కథనాలు అవాస్తవం అని కొట్టిపారేసింది. ఇదే సమయంలో పాక్ మీడియా తప్పుడు కథనాలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేయవద్దని హెచ్చరించింది. ఇటీవల భారత్, పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రికత్తల నేపథ్యంలో ట్రంప్.. పాక్ పర్యటిస్తున్నారనే వార్త చర్చనీయాంశంగా మారింది. పాక్ మీడియా అత్యుత్సాహంతో ట్రంప్.. పర్యటనకు వస్తున్నట్టు కలరింగ్ ఇచ్చింది. ఆసియా దేశాల పర్యటనలో భాగంగా తొలుత పాక్‌ను సందర్శించే అవకాశం ఉందని ది డాన్ వెల్లడించింది. ఆ తరువాతే భారత పర్యటన ఉంటుందని అంచనావేసింది. సెప్టెంబర్‌లో భారత్ క్వాడ్ సభ్యదేశాల శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనున్న విషయం తెలిసిందే. ఇందులో పాల్గొనడానికి భారత్‌కు ట్రంప్ వస్తారని పేర్కొంది. ఇదిలా ఉండగా.. పాకిస్తాన్‌లో అమెరికా అధ్యక్షుడు పర్యటించడం చాలా అరుదు. 2006లో నాటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్.. పాకిస్తాన్‌లో పర్యటించారు. అప్పటి నుంచి అమెరికా అధ్యక్షులు ఎవరూ పాక్ పర్యటనకు వెళ్లలేదు. ఇదిలా ఉండగా.. ట్రంప్ విదేశీ పర్యటనలపై యుఎస్ వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తాజాగా షెడ్యూల్ విడుదల చేశారు. జూలై 25-జూలై 29 వరకు ట్రంప్.. స్కాట్లాండ్‌లో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 17-19 మధ్య ట్రంప్ యూకే పర్యటన ఉందని ఆమె స్పష్టం చేశారు.

## వినియోగంలోకి 'ఐఎన్ఎస్ నిస్తార్'
### నౌకను ప్రారంభించి జాతికి అంకితం చేసిన కేంద్రమంత్రి సంజయ్ సేథ్

**విశాఖపట్నం(జనంసాక్షి):**

ఆపదలో చిక్కుకునే జలాంతర్గాములను రక్షించడానికి ఆధునిక పరిజ్ఞానంతో నిర్మించిన 'ఐఎన్ఎస్ నిస్తార్' నౌకను శుక్రవారం విశాఖపట్నంలో కేంద్రమంత్రి సంజయ్ సేథ్ జాతికి అంకితం చేశారు. ప్రత్యేక డైవింగ్ టీమ్, బహుళపక్ష వినియోగ డెక్‌లు, హెలికాప్టర్ కలిగి ఉండటం ఐఎన్ఎస్ నిస్తార్ ప్రత్యేకతలు. హిందుస్థాన్ షిప్ యార్డులో నిర్మించిన ఈ నౌక 10,500 టన్నుల బరువు, 120 మీటర్ల పొడవు ఉంటుంది. దీని తయారీకి 80 శాతానికిపైగా స్వదేశీ పరిజ్ఞానాన్ని వినియోగించారు. పూర్తి రిమోట్ ఆధారంగా పని చేసే వెసల్ అని నేవీ వర్గాల వెల్లడించాయి. తూర్పు నౌకాదళ ముఖ్య కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారత నేవీ అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి తదితరులు హాజరయ్యారు.

## ఇన్నాళ్లకు..మా ఊరికి
# బస్సొచ్చింది!

### గడ్చిరోలి జిల్లాలోని నక్సల్ ప్రభావిత గ్రామం మర్కనార్‌కు తొలిసారిగా బస్సు సర్వీసు
### జెండా ఊపి ప్రారంభించిన గడ్చిరోలి నీలోత్పల్
### సంబరాలు చేసుకున్న స్థానిక ప్రజలు



**గడ్చిరోలి:**మహారాష్ట్ర నక్సల్ ప్రభావిత గడ్చిరోలి జిల్లాలోని ఓ మారుమూల గ్రామానికి తొలిసారిగా ప్రభుత్వ బస్సు సర్వీసు ప్రారంభమైందని పోలీసులు తెలిపారు. మార్కనార్ గ్రామం గడ్చిరోలి జిల్లాలోని భమ్రాగడ్ ఉపవిభాగంలో నక్సల్స్ బలమైన కోటగా ఉన్న అబుజమాడ్ పర్వత ప్రాంతంలో ఉంది. గిరిజన జనాభా సాంద్రతకు, నక్సల్ ప్రభావిత ప్రాంతాలకు ప్రసిద్ధి చెందిన గడ్చిరోలి జిల్లాలో ప్రజలు చాలా కాలంగా పరిసర ప్రాంతాలతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మర్కనార్ నుంచి ఆహేరికి బస్సు సర్వీసును ప్రారంభించింది. గ్రామంలోకి మొదటిసారిగా అడుగిడిన ప్రభుత్వ బస్సును స్థానికులు హర్షాతిరేకాలతో స్వాగతించారు. జాతీయ జెండాలు ఊపుతూ సంబరాలు చేసుకున్నారు. మర్కనార్, మురుంభూషి, ఫుల్నార్, కోపర్షి, పోయార్కోఠి, గుండుర్వాహి సమీప గ్రామాల్లోని విద్యార్థులు, సాధారణ ప్రయాణికులు ఈ సర్వీసుతో ప్రయోజనం పొందుతారని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈ రాయే కాదా అని అనుకుంటే పొరబాటే..
### దీని విలువ రూ. 37 కోట్లు !



న్యూయార్క్: పాత భవనాన్ని కూలగొట్టినప్పుడు బయటపడిన పునాది రాయిలా ఉందికదూ. నిజానికి ఇది ఇక్కడి రాయి కాదు. అంగారక గ్రహం నుంచి దూసుకొచ్చి పుడమిపై పడిన అత్యంత అరుదైన శిల ఇది. భూమిపై దొరికిన అతిపెద్ద అంగారక రాయి ఇదే. దీనిని బుధవారం ప్రఖ్యాత సోత్‌బీ వేలం సంస్థ న్యూయార్క్‌లో వేలంవేయగా ఏకంగా రూ.37 కోట్ల(43 లక్షల డాలర్ల) ధర పలికింది. 38.1 సెంటీమీటర్ల పొడవు, 24.5 కేజీల బరువైన ఈ శిలకు 'ఎన్‌డబ్ల్యూఏ 16788' అని పేరు పెట్టారు. 2023 నవంబర్‌లో ఆఫ్రికా ఖండంలోని నైగర్ దేశంలో దీనిని పురాతత్వ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. తోక చుక్క లేదా గ్రహశకలం భూవాతావరణం గుండా ప్రయాణించేటప్పుడు భూమి గురుత్వాకర్షణకు లోనవుతాయి. దాంతో తోకచుక్క కొనలోని చిన్నపాటి శిలలు లేదా గ్రహశక లంలోని చిన్న రాతిభాగాలు ఇలా భూమి మీద పడతాయి. అలా అంగారకుని నుంచి వచ్చిన ఒక గ్రహ శకలంలోని చిన్న రాతి ముక్కే ఈ శిల. "అమెరికాలో పన్నులు, ఇత రత్రా ఖర్చులు కలుపుకుని ఇప్పు డీ రాయిని కొనుగోలుదారు సొంతం చేసుకోవాలంటే ఏకంగా రూ.45.61 కోట్లు చెల్లించుకోక తప్పదు. చరిత్రలో ఇప్పటి దాకా భూమిపై కేవలం 400 అంగారక శిలలే దొరికాయి. అవన్నీ చాలా చిన్నవి. ఇదొక్కటే పెద్దది. భూ ఉపరితలం 75 శాతం సముద్రజలాలతో నిండి ఉంది. సముద్రంలో పడకుండా సహారా ఎడారిలో పడటం వల్లే మనకు ఇది దొరికింది" అని సోత్‌బీ సైన్స్, నేచరల్ హిస్టరీ విభాగ ఉపాధ్యక్షుడు కసాండ్రా హ్యాటన్ చెప్పారు.

### 16 ఏళ్ల చిన్నవాడితో ప్రేమ..
## సప్త సముద్రాలు దాటి పెళ్లి



"మ్యారేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్" అంటే ఇదేనేమో. ఒక అమెరికా మహిళ వేల మైళ్ల దూరంలో ఉన్న వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. సప్తసముద్రాలు దాటి అదీ తన కన్నా చిన్నవాడైన వ్యక్తిని మనువాడింది. ప్రేమకు సరిహద్దులు..అవధులు లేవు అని నిరూపించిన ఆ ప్రేమ జంట గురించి తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే. అమెరికాలోని ఇల్లినాయిస్‌కు చెందిన మిండీ రాస్ముస్సేన్ , అప్పర్ దిర్ జిల్లా నివాసి 31 ఏళ్ల ఫేస్‌బుక్ ప్రేమికుడు సాజిద్ జెబ్ ఖాన్‌ను ప్రేమించింది. ప్రియుడ్ని పెళ్లాడేందుకు ఏకంగా అమెరికా నుంచి పాకిస్తాన్‌కు వెళ్లింది. అంతేకాదు ఇస్లాంలోకి మతం మారింది. మధ్య 16 సంవత్సరాల వయస్సు తేడా స్పష్టంగా ఉన్నప్పటికీ, ఈ నెల ప్రారంభంలో సాంప్రదాయ నిఖా వేడుకలో వివాహం చేసుకున్నారు. సామాజిక విమర్శలను పట్టించుకోలేదు. ప్రస్తుతం ఆ జంట ప్రేమకథ ప్రపంచవ్యాప్తంగా అందరి హృదయాలను గెలుచుకుంటోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం దాదాపు ఒక సంవత్సరం క్రితం ఫేస్‌బుక్ ద్వారా ఆన్‌లైన్‌లో పాకిస్తాన్‌కు చెందిన సాజిద్ జెబ్ ఖాన్ పరిచయం ఏర్పడింది. మొదట్లో అందరిలాగానే మామూలుగా మాట్లాడుకునే వారు. అది కాస్తా సుదీర్ఘ వీడియో కాల్స్‌గా మారింది. ఈ క్రమంలోనే వారిద్దరి మధ్య ప్రేమ చిగురించింది. ముందుగా రాస్ముస్సేన్ పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చింది. అటు వీరి ప్రేమకు ఇరు కుటుంబాలూ అంగీకారం తెలిపాయి. ఈ నెల ప్రారంభంలోనే 90 రోజుల వీసా గడువుతో రాస్ముస్సేన్ అమెరికా నుంచి ఇస్లామాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి (%×ంశ్రీఖుఝుఝుం ×త్వతీఅభ్ఆశీఖుశ్రీ ూఅతీజూశీతీ%) వచ్చింది. ఆమెకు ప్రేమగా స్వాగతం తెలిపిన సాజిద్ జెబ్ ఖాన్ స్వగ్రామానికి వెళ్లాడు. కుటుంబ సభ్యులు కూడా సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. ఇస్లాం మతాన్ని స్వీకరించి 'జులేఖ'గా పేరు మార్చుకుంది. ఆ తరువాత కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో నిఖా చేసుకున్నారు. తమ నిఖా వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను రాస్ముస్సేన్ తన ఫేస్ బుక్ ఖాతాలో పంచుకుంది. దీంతో ఈ లవ్‌స్టోరీ నెట్టింట వైరల్‌గా మారింది.

## లిక్కర్ స్కాంలో మాజీ సీఎం కుమారుడు అరెస్ట్

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేశ్ బఘేల్‌కు ఊహించని షాక్ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో మాజీ సీఎం కుమారుడు చైతన్య బఘేల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు అరెస్ట్ చేశారు. దీంతో, ఆయన అరెస్ట్ కాంగ్రెస్‌లో రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఈడీ అధికారులు.. ఇవాళ ఉదయం భూపేశ్ బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించారు. అనంతరం, మాజీ సీఎం భూపేశ్ బఘేల్ కుమారుడు చైతన్యను ఈడీ అరెస్ట్ చేసింది. 2019-2023 మధ్య భూపేశ్ బాఘేల్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణం జరిగింది. దీనిక సంబంధించి రూ.2,160 కోట్లు మద్యం కుంభకోణం నుండి వచ్చిన ఆదాయాన్ని చైతన్య బాఘేల్ గ్రహీతగా ఉన్నారని ఆరోపించింది.

## వరకట్న వేధింపులు.. మనీషా చివరి మాటలు శరీరంపై రాసి ఆత్మహత్య



లక్నో: వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకుంది. వివాహం జరిగిన నాటి నుంచి అదనపు కట్నం కోసం అత్తింటి అరళ్లు ఎలా ఉన్నాయో తెలుపుతూ బాధితురాలు ఆమె చేతులు,కాళ్లు,ఉదర భాగాలపై సూసైడ్ నోటు రాసి తనువు చాలించింది. ఉత్తరప్రదేశ్ బాగ్‌పట్‌లో నివాసం ఉండే మనీషా(28)కు 2023 నవంబర్ కుందర్ కుమార్‌తో వివాహం జరిగింది. పెళ్లైన మరుక్షణం నుంచి భర్త,అత్త,మామ ఇతర కుటుంబసభ్యులు వేధింపులకు గురి చేశారు. చిత్రహింసలు తట్టుకోలేక వివాహం తర్వాత 5 నెలలకే మనీషా తన తల్లిదండ్రుల ఇంటికి తిరిగి వచ్చింది. అత్తింటివారు థార్ కారు, పెద్ద మొత్తంలో డబ్బు దౌరీగా డిమాండ్ చేశారు. ఇప్పటికే బుల్లెట్ బైక్ ఇచ్చినప్పటికీ ఇంకా పెద్దమొత్తంలో లాంచనాలు కావాలంటూ వేధించారు. అడిగిన మొత్తాన్ని పుట్టింటి నుంచి తీసుకుని రాలేదని మనీషాకు అబార్షన్ చేయించారు. ఆహరం పెట్టకపోవడం, బంధించడం, శారీరకంగా వేధించారు. ఈ క్రమంలో చేతులు, కాళ్లు,ఉదరంపై సూసైడ్ నోట్ రాసింది. ఆ సూసైడ్ నోట్‌లో 'నాచావుకు నా భర్త,అత్తింటి వారే కారణం. కుందన్ నా తల్లిదండ్రులను బుద్ధి చెబుతానని, నన్ను చంపుతానని బెదిరించాడు'అందుకే ప్రాణం తీసుకుంటున్నాను అని తెలిపింది. అనంతరం ఇంట్లో పురుగులు మందు తాగి ప్రాణాలు కోల్పోయింది. మనీషా ఆత్మహత్యపై సమాచారం అందుకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో ఆమె శరీరంపై ఉన్న సూసైడ్ నోట్‌ను గుర్తించారు. సూసైడ్ నోట్ ఆధారంగా ఆమె డౌరీ కేసుగా పరిగణలోకి తీసుకున్నట్లు ఏఎస్పీ నరేంద్ర ప్రతాప్ సింగ్ వెల్లడించారు. సూసైడ్ నోట్‌తో పాటు ఓ వీడియోను సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ వీడియోలో మనీషా ఏడుస్తూ.. భర్త, అత్త,మామయ్య,మరిది తనను ఏ విధింగా వేధించారో కళ్లకు కట్టినట్లుగా వివరించింది. 'మా పెళ్లి 2023లో జరిగింది. పెళ్లి ఖర్చు రూ.20 లక్షలయ్యింది. అడిగినంత కట్నం, బుల్లెట్ బైక్ ఇచ్చారు. అయినప్పటికీ అదనంగా డబ్బులు,కారు కావాలని వేధించారు. సందర్భాను సారం నన్ను కొట్టేవారు. వాళ్లు పెట్టిన చిత్ర హింసల కారణంగా నాకు అబార్షన్ కూడా అయ్యింది' అని కన్నీరు మున్నీరుగా విలపించింది



# మహిళలు వ్యాపారంలోనూ రాణించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

**ముస్తాబాద్ జూలై 18 (జనం సాక్షి):** మహిళలు వ్యాపారంలోనూ రాణించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆకాంక్షించారు. ఇందిరా మహిళా సంబరాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ముస్తాబాద్ మండలం ఆవునూరు గాయత్రి గ్రామైక్య సంఘం, ఆధ్వర్యంలో ఎరువులు పురుగు మందుల దుకాణాలను ఏర్పాటు చేసి శుక్రవారం వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేశామని తెలిపారు. త్వరలో రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రైతన్నలకు ఉత్తమ సేవలు అందించేలా మహిళా సంఘాలకు ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ముందుగా 3 ప్రారంభించామని, ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమముని వెల్లడించారు మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు ఉత్తమ సేవలు అందించాలని నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాల బాధ్యులు ఐక్యంగా తమ దుకాణాలను సమర్థవంతంగా నిర్వహించి ఆర్థికంగా మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మండల వ్యవసాయ అధికారి దుర్గం రాజు, ఏపిఎం దేవరాజు, కమిటీ చైర్మన్లు, తలారి రాణి నర్సింలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, రామ్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు మిర్యాల కర్రీ శ్రీనివాస్, ఏనుగు వేణు, సిఏలు, సీసీలు మహిళ సంఘాల సభ్యులు మహిళ అధ్యక్షులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని ప్రణాళిక ప్రకారం చదువుకోవాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 18 (జనం సాక్షి)** ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. జిల్లా కేంద్రం లోని బాలుర ఉన్నత పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థులతో సంభాషిస్తూ ప్రతిరోజూ పాఠశాలకు రెగ్యులర్‌గా హాజరు కావాలని ఐఐటి సాధించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని లోపాధ్యాయులు ఎఫ్ఆర్ఎస్, యూనిఫారం, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఎల్ఐపీ తప్పనిసరిగా ఆన్లైన్ ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఐఎఫ్పీ ప్యానెల్స్ వినియోగించాలని, విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ పెట్టి ఉన్నత ఫలితాలు సాధించాలని ఆయన ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. నాటిన మొక్కలు పరిరక్షించాలని, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ఆయన ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల హాజరు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులహాజరు మెరుగు పరిచేలా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిత సెంటర్ లో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, మున్సిపల్ కమీషనర్ రాజేందర్, విద్యాశాఖ సమన్వయకర్త వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయురాలు కరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# దారిదోపిడి దొంగలు అరెస్ట్

## 3 లక్షల 45 వేలు రికవరీ : సిఐ పొన్నం సత్యనారాయణ



**కమ్మర్‌పల్లి, 18 జులై (జనంసాక్షి) :** మండలంలోని కోనాపూర్ గ్రామ సమీపంలో బుధవారం మధ్యాహ్నం దారిదోపిడి జరిగిన సంఘటన విధితమే కొమ్ముల లక్ష్మీనారాయణ 3 లక్షల 50 వేల రూపాయలతో తన మిత్రుడు జలంధర్ తో కలిసి భీంగల్ వెళ్తుండగా దారి దోపిడి జరిగిందని కమ్మర్పల్లి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కమ్మర్పల్లి ఎస్సై జి. అనిల్ రెడ్డి దర్యాప్తులో భాగంగా మెట్ పల్లి పట్టణంలోని తిరుమల లాడ్జిలో దొంగల్ని గుర్తించి. కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్లో శుక్రవారం రోజు కేసు యొక్క పూర్తి వివరాలను భీంగల్ సీఐ పొన్నం సత్యనారాయణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లక్ష్మీనారాయణ తో పాటు ఉన్న జలంధర్ పథకం ప్రకారమే తన అన్నదమ్ములైన ఇద్దరు వ్యక్తులను గుంటూరు జిల్లా నుండి రప్పించిన వారిని కోనాపూర్ శివారులో ఉంచి లక్ష్మీ నారాయణ ను కత్తితో బెదిరించి డబ్బులు కాజేసి వేములవాడలోని లాడ్జిలో ఒకరోజు ఉండి మరుసటి రోజు మెట్పల్లి పట్టణంలోని తిరుమల లాడ్జిలో డబ్బులు పంచుకోవడానికి సిద్ధమయ్యారు. దారి దోపిడీ జరిగిన నేపథ్యంలో జలంధర్ పై అనుమానంతో పోలీసులు లోతైన పరిశీలన చేయగా జలంధర్ వారి అన్నదమ్ములే డబ్బులు కాజేసినట్టు నిర్ధారణ అయిందని తెలిపారు. దొంగలించిన మూడున్నర లక్షల రూపాయలలో ఐదువేల రూపాయలు ఖర్చు చేసినట్టు మిగతా మూడు లక్ష ల 45 వేల రూపాయలు రికవరీ మరియు దొంగతనానికి ఉపయోగించిన స్కూటీని, నాలుగు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని దొంగల్ని రిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. దారి దోపిడీ జరిగిన రెండు రోజుల వ్యవధిలోనే కేసును పరిష్కరించడంలో కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది నవీన్, లింబాద్రి, వరప్రసాద్, వినయ్ ఐడి పార్టీ సిబ్బందిని భీంగల్ సీఐ పొన్నం సత్య నారాయణ ప్రత్యేకించి అభినందించారు.

# నాట్లు వేయడానికి నీళ్లు ఇవ్వండి

- రేవంత్ సర్కార్‌కు చేతులు జోడించి చెపుతున్న.. రైతులపై కక్ష సాధింపులు వద్దు ..
- రైతులకు శాపంగా కాళేశ్వరం నీటి నిర్లక్ష్యం
- వెంటనే కన్నెపల్లి పంపుహౌస్ మోటార్లు అన్‌చేసి నీటిని ఎత్తిపోయాలి
- ప్రస్తుతం మేడిగడ్డ బరాజ్ మీదుగా 82వేల పైచిలుకు క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతుంది
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 18 (జనంసాక్షి) :**
ఉత్తర తెలంగాణలో రైతులు నాట్లు వేసుకోవడానికి సాగునీరు అందించేందుకు కన్నెపల్లి పంపుహౌస్‌లను వెంటనే అమలు చేసి నీటిని ఎత్తిపోయాలని మాజీ ఎంపీ వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. కరీంనగర్ పట్టణంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో, సాగునీరు అందక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోసే విషయంలో ప్రభుత్వం కక్షసాధింపు వైఖరిని అనుసరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షాలు కురవడం లేదన్నది నిజమేనని, అయితే ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకొని రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందన్న అక్కసుతో కన్నెపల్లి పంపు హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయకుండా లక్షలాది రైతులను ఇబ్బందులకు గురి చేయడం సమంజసమా అని ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ ఎగువన ఉన్న ఎల్లంపల్లి, మధ్యమానేరు, దిగువమానేరు జలాశయాలు, చెరువులు ఖాళీగా ఉన్నాయని, ఈ ప్రాజెక్టుల నుంచి త్వరలోనే నీరు సరఫరా చేయలేని పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. అయితే, మేడిగడ్డ బరాజ్ వద్ద రోజుకు 82,000 క్యూసెక్కులు, అంటే 7 నుంచి 8 టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోందని తెలిపారు. మేడిగడ్డ బరాజ్‌తో సంబంధం లేకుండా కన్నెపల్లి పంపుహౌస్ నుంచి నీటిని ఎత్తిపోయడానికి అవకాశం ఉందని, ప్రస్తుతం మేడిగడ్డ వద్ద నీటి ప్రవాహం 96 మీటర్ల మేర ఉందని ఆయన చెప్పారు. నీటి రంగ నిపుణులు, ఇంజినీర్ల సూచనల ప్రకారం, 93.5 నుంచి 94 మీటర్ల ప్రవాహం ఉంటే కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయడానికి సరిపోతుందని వివరించారు.
ప్రస్తుత పరిస్థితుల్లో, మేడిగడ్డ బరాజ్‌తో సంబంధం లేకుండా కన్నెపల్లి పంపుహౌస్ నుంచి రోజుకు 20,000 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయడానికి అవకాశం ఉందని, రోజుకు 2 టీఎంసీల నీటిని ఎత్తిపోసి ఎల్లంపల్లి, మధ్యమానేరు, దిగువమానేరు, మల్లన్నసాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్‌లతో పాటు ఎగువమానేరు వరకు నీటిని నింపే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. కన్నెపల్లి నుంచి అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకు నీటిని ఎత్తిపోయడానికి నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఎలాంటి అభ్యంతరం తెలపలేదని గుర్తుచేశారు. ఎస్సారెస్పీ పునర్జనన ద్వారా వరద కాలువను నింపడంతో పాటు, ఈ పరిధిలోని చెరువులను నింపే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ, కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందన్న అక్కసుతో నీటిని ఎత్తిపోయడం మానేసిందని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చూపిస్తున్న వివక్ష, నిర్లక్ష్యం వల్ల లక్షలాది రైతుల జీవితాలు ఆగమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నార్లు ముదిరిపోతున్న సమయంలో ఒక్కసారి సాగునీరు అందిస్తే రైతులకు అండగా నిలిచినట్లు అవుతుందని, అయినా ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉండటం బాధాకరమని అన్నారు. చాలా ప్రాంతాల్లో రైతులు సాగునీటి కోసం ఆందోళనలు చేస్తున్నారని, ఈ ఆందోళనలు ఉధృతం కాకముందే ప్రభుత్వం కన్నెపల్లి పంపుహౌస్ ద్వారా నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. సకాలంలో సాగునీరు అందకపోతే నార్లు ఆలస్యంగా వేయాల్సి వస్తుందని, దీంతో పంట దిగుబడి తగ్గి రైతులు నష్టపోతారని హెచ్చరించారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని, రేవంత్ సర్కారు కక్షపూరిత చర్యలకు పోకుండా, వెంటనే నీటిని ఎత్తిపోసి రైతులకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, సిరిసిల్ల జెడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు సిద్దం వేణు, మాజీ గ్రంథాలయ ఛైర్మన్లు ఏనుగు రవీందర్‌రెడ్డి, పోన్నం అనిల్, ప్రాథమిక సహకార సంఘం ఛైర్మన్ రమణరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలి

- గ్రామాల్లో నేర నియంత్రణ కోసం విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి
- యువతకు మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి
- మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించిన ఎస్పీ అశోక్ కుమార్



**మల్లాపూర్, జూలై 18 (జనం సాక్షి):** వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి, కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌కు సంబంధించిన రికార్డులు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులను క్షుణ్ణంగా తనిఖీ చేసి, అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి, బాధితులకు సత్వర న్యాయం అందేలా భరోసా కల్పించాలని, నేర నివారణ లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి సారించి, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శించాలని ఆదేశించారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల దృష్ట్యా అధికారులు, సిబ్బంది సన్నద్ధంగా ఉండి, పకడ్బందీగా పని చేయాలని, శాంతి భద్రతల అంశాలపై ముందస్తు సమాచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని, వర్షాలు, వరదల సమయంలో జాగ్రత్తలపై ప్రజలకు చైతన్యం కల్పించాలని తెలిపారు. ప్రజలతో, ముఖ్యంగా యువతతో సత్సంబంధాలు మెరుగుపరచుకుంటూ, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు బాగుందని ప్రశంసించారు. స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, నూతన టెక్నాలజీపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిబ్బందికి సూచించారు. సిబ్బంది సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాములు, మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, మల్లాపూర్ ఎస్సై రాజు, ఎస్సైలు అనిల్, చిరంజీవి, రాజు నాయక్, శ్రీధర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# చందుర్తి పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ తనిఖీ

- పోలీస్ అధికారులు, సిబ్బంది పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించాలి
- చందుర్తి సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ పనితీరు అభినందనీయం
- జిల్లా ఎస్పీ మహేష్ బీ. గీతే ఐపీఎస్





**చందుర్తి (జనం సాక్షి):** శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ మహేష్ బీ. గీతే చందుర్తి సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పారదర్శకంగా వ్యవహరిస్తూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని, స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్ తనిఖీలో సిబ్బంది నిర్వహించిన పరేడ్, కిట్ ఆర్టికల్స్, రిసెప్షన్, సీసీటీఎన్ఎస్ విభాగాల పనితీరు, రికార్డులు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులను పరిశీలించి, అధికారులు, సిబ్బంది పనితీరు బాగుందని అభినందించారు. సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, క్రైం రికార్డు, ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్‌లను తనిఖీ చేసి, సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్సైల ద్వారా చర్యలు తీసుకోవాలని సీఐకి సూచించారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను తరచూ తనిఖీ చేస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని ఆదేశించారు.
పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని, గ్రామాల్లో తరచూ పర్యటిస్తూ ప్రజలతో మంచి సంబంధాలు కొనసాగించాలని, శాంతి భద్రతల విషయాలను ముందస్తుగా తెలుసుకునేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, పెట్రోలింగ్ సమయంలో వారి కదలికలను గమనించాలని, చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై నిఘా కఠినతరం చేయాలని, వాటి వల్ల కలిగే అనర్థాలపై, సైబర్ నేరాల నియంత్రణపై ప్రజలకు చైతన్యం కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.
పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన షటిల్ కోర్టును ప్రారంభించి, వారితో కలిసి షటిల్ ఆడారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రమేష్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# కామారెడ్డిలో పర్యటించి పలు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్

- అమృత్ పథకం పనులు, డ్రైనేజీ, పాఠశాల తనిఖీ



**జులై 18 (జనం సాక్షి):** శుక్రవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆకస్మికంగా కామారెడ్డి పట్టణంలో పర్యటించి వివిధ శాఖల పనులను పర్యవేక్షించారు. అమృత్ పథకం కింద కళాభారతి వద్ద నిర్మాణంలో ఉన్న పైప్‌లైన్ పనులను పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ కమిషనర్, మెగా సంస్థ ప్రతినిధులతో కలిసి తనిఖీ చేసి, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలకు నీటి లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్త బస్టాండ్ వద్ద డ్రైనేజీ పూడిక తీసే పనులను పరిశీలించి, వ్యర్థాలను వెంటనే తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సిబ్బంది, విద్యార్థుల హాజరును తనిఖీ చేసి, విద్యార్థులతో ముచ్చటించి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఈఓ, ఎంఈఓ, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ

- కార్డుల దరఖాస్తు, జారీ నిరంతర ప్రక్రియ
- మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 18 (జనంసాక్షి) :**
అర్హులైన ప్రతి కుటుంబానికీ రేషన్ కార్డు అందజేస్తామని, రేషన్ కార్డుల దరఖాస్తు, జారీ నిరంతర ప్రక్రియ అని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి రైతు వేదికలో పర్లపల్లి, నల్లగొండ మొగిలిపాలెం, పొలంపల్లి గ్రామాల ప్రజలకు కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉత్తర్వు కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు మంజూరు కాలేదని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కు గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటివి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేశామని చెప్పారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణం ప్రక్రియ వేగవంతంగా సాగుతోందని అన్నారు. ఏకకాలంలో రూ. 9వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేశామని, రాష్ట్రంలో సుమారు 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని ఎమ్మెల్యే అన్నారు. గత పది సంవత్సరాలలో వివాహమైన మహిళలు, పుట్టిన పిల్లలకు రేషన్ కార్డుల్లో పేరు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని, వారందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని తెలిపారు. ఈ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరమని వివరించారు. మహిళల ఆర్థిక సాధికారత దిశగా ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. వారి ఆర్థిక పురోగతికి దోహదం చేస్తున్నామని వివరించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలను మహిళల కోసం ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు వ్యాపారం

# ఇందిరా మహిళా శక్తితో మహిళలకు ఆర్థిక ప్రగతి

- రుణాలు, ప్రమాద, లోన్ బీమా చెక్కులు పంపిణీ : డీఆర్డీఓ శేషాద్రి





**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 18 (జనంసాక్షి) :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నారని డీఆర్డీఓ శేషాద్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబురాలు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించారు. సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలోని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు, జిల్లా సమాఖ్య, ఆయా మండలాల సమాఖ్య బాధ్యులు, వీఓలు హాజరయ్యారు. ముందుగా వివిధ మహిళా సంఘాల వీఓల విజయాలను, తమ సంఘం ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ శేషాద్రి మాట్లాడుతూ మహిళల ఆర్థిక ప్రగతి కోసం ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పెరటి కోళ్ల పెంపకం, డెయిరీ యూనిట్, పిండి గిర్నీ, మూడు సీహెచ్సీలు, స్కూల్ యూనిఫామ్ ఇతర స్వయం ఉపాధి పథకాలకు ఆర్థికంగా భరోసా అందిస్తుందన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరించగా రూ 1 కోటి 6 లక్షలు కమిషన్ వచ్చిందని తెలిపారు. 46037 మంది విద్యార్థులకు స్కూలు యూనిఫామ్ లు కుట్టిస్తే రూ. 48 లక్షల ఛార్జీలు చెల్లించామన్నారు. నియోజకవర్గం లోని 4250 సంఘాలు రుణాలు సకాలంలో చెల్లించడంతో రూ 5 కోట్ల 90 లక్షల వడ్డీ రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లించిందన్నారు. రుణాలు చెల్లించడంలో జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు. ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య ఉత్తమ సేవలతో జాతీయ పతకానికి ఎంపిక అయిందన్నారు. అనంతరం ఆయా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందన్నారు. ఉచిత బస్సు, విద్యుత్, సబ్సిడీ పై గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నదని తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యంతో మహిళలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఇందిరా మహిళా శక్తి కింద అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తాము ఉపాధి పొందుతూ మిగతా వారికి పని కల్పించే స్థాయికి ఎదుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ ప్రత్యేక ప్రణాళికతో.. రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ప్రత్యేక ప్రణాళిక ప్రకారం మహిళా సంఘాలకు దాదాపు 23 ఎరువులు, పురుగు మందుల దుకాణాలు, పలు పెట్రోల్ బంక్ లు ఇతర స్వయం ఉపాధి యూనిట్లు అందిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని పలు మండలాల్లో త్వరలో సోలార్ ప్లాంట్లు ప్రారంభించనున్నట్లు వివరించారు. అనంతరం ధాన్యం కొనుగోలు, వ్యాపారాల నిర్వహణ, స్కూల్ యూనిఫాంలు తదితర రంగాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన మహిళా సంఘాల సభ్యులను సన్మానించి, వారి సేవలను కొనియాడారు. పలు సంఘాలకు రుణాలు, లోన్, ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు స్వరూపారెడ్డి, సబేరా బేగం, కొమిరిశెట్టి విజయ, రాణి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, అడిషనల్ డీఆర్డీఓ సీ హెచ్ శ్రీనివాస్, మహిళ సంఘాల సభ్యురాండ్లు పాల్గొన్నారు.



## మరో వివాదంలో మహ్మద్ షమీ మాజీ భార్య

**భూ వివాదంలో పొరుగింటి మహిళపై దాడి**

భారత క్రికెటర్ మహ్మద్ షమీ మాజీ భార్య హసీన్ జహాన్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. షమీ నుంచి విడాకులు, భరణం కోసం కోర్టును ఆశ్రయించిన ఆమె, బెంగాల్‌లోని సూరీ పట్టణంలో భూ వివాదంలో పొరుగింటి మహిళ దలియా ఖాతూన్‌పై దాడి చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దలియా ఖాతూన్ జహాన్‌పై దాడి, కుట్ర, హత్యాయత్నం ఆరోపణలతో పోలీస్ ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివాదానికి కారణం సూరీలోని ఒక స్థలం గురించిన గొడవగా తెలుస్తోంది. జహాన్ తన భూమిని కూతురు పేరిట రిజిస్టర్ చేసి ఇంటి నిర్మాణం చేపట్టగా, స్థల వివాదం కొనసాగుతుండటంతో నిర్మాణం ఆపాలని దలియా హెచ్చరించడంతో జహాన్ ఆమెపై చేయి చేసుకున్నట్లు సమాచారం.

2014లో మోడల్ అయిన హసీన్ జహాన్‌ను షమీ వివాహం చేసుకున్నారు. 2015లో వీరికి కూతురు ఐరా జన్మించింది. 2018లో షమీపై గృహ హింస ఆరోపణలతో జహాన్ కేసు నమోదు చేసి, విడాకులకు దరఖాస్తు చేశారు. అప్పటి నుంచి వీరిద్దరూ విడిగా ఉంటున్నారు. ఆరేళ్లకు పైగా సాగుతున్న ఈ కేసులో, కోల్‌కతా హైకోర్టు ఇటీవల షమీని భరణం చెల్లించాలని ఆదేశించింది. జహాన్‌కు రూ.1.5 లక్షలు, కూతురు ఐరాకు రూ.2.5 లక్షలు, మొత్తం నెలకు రూ.4 లక్షలు చెల్లించాలని జస్టిస్ అజయ్ కుమార్ ముఖర్జీ స్పష్టం చేశారు.

## సంపదను సృష్టించడంలో రారాజు బీసీసీఐ

క్రికెట్ రిచెస్ట్ క్రికెట్ బోర్డు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) చరిత్ర సృష్టించింది. సంపదను సృష్టించడంలో మరోసారి రారాజుగా నిలిచింది. క్రికెట్ పెద్దన్నగా ప్రపంచాన్ని శాసిస్తున్న బీసీసీఐ.. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా రూ. 9,741.7 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇందులో సగం కంటే ఎక్కువ ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) ద్వారానే రావడం గమనార్హం. ప్రస్తుతం బీసీసీఐ వద్ద సుమారు రూ. 30 వేల కోట్లు 'సేవింగ్స్'గా ఉండగా.. వీటి మిత్తి(వడ్డీ) ద్వారానే ఏడాదికి బోర్డు ఖాతాలో రూ. 1000 కోట్లు జమవుతున్నాయి. ప్రస్తుతం ఈ లెక్కలు క్రికెట్ అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నాయి. బీసీసీఐకి ఐపీఎల్ బంగారు బాతుగా మారింది. బోర్డు ఆర్జించిన వార్షిక ఆదాయంలో ఐపీఎల్ వాటా 59 శాతంగా ఉంది. ఈ క్యాష్ రిచ్ లీగ్ ద్వారానే రూ. 5,761 కోట్లు బోర్డు ఖాతాలో చేరాయి. 2007లో ప్రారంభమైన ఐపీఎల్..బీసీసీఐ తలరాతను పూర్తిగా మార్చేసింది. కేవలం ఫ్యూచర్ షిప్, ప్రతిభ కలిగిన ఆటగాళ్లను వెలికి తీయడమే కాకుండా ఆర్థికంగా బోర్డుకు కీలకంగా మారింది. ఈ టోర్నీ మీడియా హక్కుల ద్వారానే బీసీసీఐ కోట్ల రూపాయాలను ఆర్జిస్తోంది. ప్రతిభ కలిగిన దేశవాళీ ఆటగాళ్లకు కూడా ఐపీఎల్ ఓ వేదికగా మారింది. సీజన్ సీజన్‌కు మరింత అభివృద్ధి చెందుతూ బ్రాడ్‌కాస్టర్స్, స్పాన్సర్స్ నుంచి డిమాండ్‌ను సొంతం చేసుకుంటుంది. ఐపీఎల్ కాని మీడియా హక్కుల ద్వారా బోర్డు అదనంగా రూ. 361 కోట్లను ఆర్జించింది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ద్వారా బోర్డుకు రూ. 378 కోట్లు వచ్చాయి. రూ. 30వేల కోట్ల సేవింగ్స్ నుంచి దాదాపు రూ. 1000 కోట్ల వడ్డీ వచ్చింది. ఏడాది ఏడాదికి బీసీసీఐ ఆదాయం పెరుగుతుందే తప్పా తగ్గడం లేదు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ. 4,360 కోట్లు ఆర్జించిన బీసీసీఐ.. 2022-23లో రూ. 6820 కోట్లను రాబట్టింది. ఇప్పుడు ఏకంగా రూ.9,741.7 కోట్లను ఆర్జించింది. గత రెండేళ్లలో బీసీసీఐ ఆదాయం రూ.5 వేల కోట్లు పెరిగింది. ఐపీఎల్ మీడియా రైట్స్, కమర్షియల్ ఒప్పందాలతోనే ఈ పురోగతి సాధ్యమైంది.





# మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్

## లార్డ్స్‌లో జడ్డూ.. వీరోచిత పోరాటం

**లార్డ్స్ టెస్టులో భారత జట్టు 193 రన్స్ లక్ష్యంతో పోరాడి 22 రన్స్ తేడాతో ఓడిపోయింది. రవీంద్ర జడేజా (61 నాటౌట్) అసమాన పోరాటంతో టెయిలెండర్లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి జట్టును గెలిపించేందుకు శాయశక్తులా కృషి చేశాడు. ఈ ప్రదర్శనకు గుర్తింపుగా కోచ్ గౌతం గంభీర్ జడేజాను 'మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్'గా ప్రకటించాడు. ఇంగ్లండ్ 2-1 ఆధిక్యంలో ఉండగా, నాలుగో టెస్టు మాంచెస్టర్‌లో జూలై 23న ప్రారంభం కానుంది.**

లార్డ్స్ టెస్టులో భారత జట్టు 193 రన్స్ లక్ష్యాన్ని ఛేదించేందుకు సమర్థ వంతంగా పోరాడినప్పటికీ, 22 రన్స్ తేడాతో ఓటమిపాలైంది. ప్రధాన బ్యాటర్లు విఫలమైన సమయంలో సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా (61 నాటౌట్, 181 బంతులు) అసమాన పోరాటంతో జట్టును గెలిపించే ఒదుకు శాయశక్తులా కృషి చేశాడు. టెయిలెండర్లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి, ఇంగ్లండ్ బౌలర్లను గడగడలాడించాడు. ఈ వీరోచిత ఇన్నింగ్స్‌కు గుర్తింపుగా భారత హెడ్ కోచ్ గౌతం గంభీర్, జడేజాను 'మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్'గా ప్రకటించాడు. "జడేజా అద్భుతమైన పోరాటం చేశాడు. అతని ప్రదర్శన అసాధారణం," అని గంభీర్ బీసీసీఐ వీడియోలో పేర్కొన్నాడు. సహాయక కోచ్ రియాన్ టెన్ డస్చేట్ కూడా జడేజా బ్యాటింగ్‌ను ప్రశంసిస్తూ, అతను డ్రెస్సింగ్ రూమ్‌కు ప్రశాంతత తీసుకొచ్చాడని, నిఖార్సైన బ్యాటర్‌గా పరిణతి సాధించాడని చెప్పాడు.

**సిరీస్‌లో భారత్‌కు కీలక దశ, జడేజా అరుదైన రికార్డుకు సమీపం**

అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో భారత జట్టు మొదటి టెస్టులో కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, బర్మింగ్‌హమ్‌లో జరిగిన రెండో టెస్టులో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (రెండు శతకాలు), పేసర్ ఆకాశ్ దీప్ (9 వికెట్లు)ల స్ఫూర్తితో 336 రన్స్ తేడాతో చారిత్రక విజయం సాధించింది. లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్టులో కేఎల్ రాహుల్ (100), జస్ప్రీత్ బుమ్రా (5 వికెట్లు) అద్భుతంగా రాణించగా, ఇంగ్లండ్‌ను రెండో ఇన్నింగ్స్‌లో 192 రన్స్‌కే కట్టడి చేసింది. అయితే, నాలుగో రోజు బ్రైడన్ కార్సే, జోఫ్రా ఆర్చర్ విజృంభణతో భారత్ 58/4తో కష్టాల్లో పడింది. ఐదో రోజు మిడిలార్డర్ కూడా విఫలమవగా, జడేజా నితీశ్ రెడ్డి (30 రన్స్ భాగస్వామ్యం), బుమ్రా (35 రన్స్, 132 బంతులు), సిరాజ్‌లతో (131 బంతులు) పోరాడి విజయానికి 22 రన్స్ దూరంలో ఓడిపోయింది. షోయబ్ బషీర్ బౌలింగ్‌లో సిరాజ్ (4 రన్స్, 30 బంతులు) బంతిని అడ్డుకున్నప్పటికీ, అది బౌన్స్ అవుతూ లెగ్ స్టంప్‌ను తాకడంతో భారత్ ఆశలు ఆవిరయ్యాయి. ఈ సిరీస్‌లో జడేజా వరుసగా నాలుగో హాఫ్ సెంచరీ (327 రన్స్, సగటు 109.00) సాధించి, ఇంగ్లండ్‌పై 1,000 టెస్ట్ రన్స్‌కు 58 రన్స్ దూరంలో ఉన్నాడు. ఈ మైలురాయి సాధిస్తే, దిగ్గజం గ్యారీఫీల్డ్ సోబర్స్ సరసన చేరతాడు. ఇంగ్లండ్ 2-1 ఆధిక్యంలో ఉండగా, జూలై 23 నుంచి మాంచెస్టర్‌లో నాలుగో టెస్టు ప్రారంభం కానుంది, భారత్ సిరీస్‌ను సమం చేయాలని ఆశిస్తోంది.

**తెందుల్కర్-అండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా అద్భుత ప్రదర్శనతో రాణిస్తున్నాడు. రెండు టెస్టుల్లో రెండు సార్లు ఐదు వికెట్లు తీసి ఇంగ్లండ్ బ్యాటర్లను కట్టడి చేశాడు. అయితే, వర్క్‌లోడ్ నిర్వహణ కారణంగా మిగిలిన రెండు టెస్టుల్లో అతడు ఒకటి మాత్రమే ఆడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో, జులై 23 నుంచి మాంచెస్టర్‌లో జరిగే నాలుగో టెస్టుపై భారత జట్టు, అభిమానుల ఆశలు నెలకొన్నాయి. ఇంగ్లండ్ 2-1 ఆధిక్యంతో ఉన్నందున, సిరీస్‌ను సమం చేయాలంటే ఈ మ్యాచ్‌లో గెలుపు కీలకం. బుమ్రా ఈ టెస్టులో ఆడతాడా అన్నది ఇంకా స్పష్టం కానప్పటికీ, అతడి లేని లోటు భర్తీ చేయడం టీమ్ ఇండియాకు సవాల్. మాంచెస్టర్‌లో భారత్ గత రికార్డు బలహీనంగా ఉంది, తొమ్మిది టెస్టుల్లో ఒక్క విజయం లేకుండా, 2014లో ధోనీ సారథ్యంలో 54 రన్స్ తేడాతో ఓడిపోయింది. అయినప్పటికీ, బుమ్రా స్ఫూర్తితో జట్టు చరిత్ర సృష్టించాలని అభిమానులు ఆశిస్తున్నారు.**

# రెజ్లింగ్‌లో భారత్‌కు స్వర్ణం!

పోలీయాక్ ఇమ్రే-వర్గా జానోస్ మెమోరియల్ 2025 రెజ్లింగ్ టోర్నీలో భారత రెజ్లర్ సుజీత్ కల్కల్ స్వర్ణ పతకం సాధించాడు. హంగేరీలోని బుడాపెస్ట్ వేదికగా గురువారం జరిగిన 65 కేజీల పురుషుల ఫ్రీస్టైల్ ఫైనల్లో సుజీత్ కల్కల్ 5-1 తేడాతో రహీమ్‌జాదేను ఓడించాడు. ఈ ఏడాది జరిగిన రెజ్లింగ్ ర్యాకింగ్ సిరీస్‌ల్లో భారత్‌కు ఇదే తొలి స్వర్ణం కావడం విశేషం. అమ్మాన్, మంగోలియా వేదికగా జరిగిన రెజ్లింగ్ టోర్నీల్లో భారత రెజ్లర్లు పతకాలు సాధించకుండానే వెనుదిరిగారు. ఫైనల్లో సుజీత్ ఆరంభం నుంచే ఆధిపత్యం చెలాయించాడు. తొలి పిరియడ్‌లోనే ఒక యాక్టివిటీ పాయింట్ సాధించిన సుజీత్.. రెండో పిరియడ్ పూర్తయ్యేసరికి రెండు యాక్టివిటీ పాయింట్స్‌తో ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. ఆఖరి వరకు ఇదే జోరును కొనసాగించి విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ టోర్నీలో సుజీత్ తొలి రౌండ్‌లో 11-0 తేడాతో పారిస్ 2024 ఒలింపిక్స్ బ్రాంజ్ మెడలిస్ట్ అల్బేనియా రెజ్లర్ ఇస్లాం దుదాయేవ్‌ను ఓడించాడు. క్వార్టర్ ఫైనల్లో యూరోపియన్ రెజ్లర్, సిల్వర్ మెడలిస్ట్ ఖమ్జాత్ అర్సామెర్జ్యూయెవ్‌ను చిత్తు చేశాడు. సెమీఫైనల్లో ఆర్మేనియాకు చెందిన వాజ్‌జెన్‌ను 6-1 తేడాతో ఓడించాడు.ఇదే టోర్నీలో పురుషుల 57 కిలోల విభాగంలో భారత్‌కు మరో పతకం దక్కింది. కాంస్య పోరులో భారత రెజ్లర్ రాహుల్ 4-0తో జర్మనీకి చెందిన నిక్లాస్ స్టెచెలేపై విజయం సాధించి బ్రాంజ్ దక్కించుకున్నాడు. అంతకుముందు జరిగిన క్వార్టర్-ఫైనల్లోరాహుల్ 5-3 తేడాతో కొరియాకు చెందిన కిమ్ సంగ్‌ను ఓడించాడు. కానీ సెమీఫైనల్లోరాహుల్ 6-7 తేడాతో అమెరికా రెజ్లర్ ల్యూక్ జోసెఫ్ చేతిలో ఓటమి పాలయ్యాడు.ఇతర పోటీల్లో భారత్‌కు చెందిన ఉదిత్(61 కిలోల విభాగం), విక్కీ(97 కిలోల విభాగం) ఓటమిపాలయ్యారు. ఈ టోర్నీలో పొందే ర్యాకింగ్ పాయింట్స్.. ఈ ఏడాది సెప్టెంబర్‌లో క్రొయేషియాలోని జాగ్రెబ్ వేదికగా జరిగే వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో సీడింగ్ పొందేందుకు ఉపయోగపడుతాయి.

## ప్రజ్ఞానందకు అనూహ్య ఓటమి

**అర్జున్ ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ సెమీస్‌లో**

**అర్జున్ ఎరిగేసి అద్భుత ప్రదర్శన, ప్రజ్ఞానంద క్వార్టర్స్‌లో ఔట్**



ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ టూర్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఎరిగేసి అద్భుతంగా రాణించి సెమీఫైనల్‌కు చేరాడు. లాస్ వేగాస్‌లో జరిగిన క్వార్టర్స్‌లో ఉజ్బెకిస్థాన్ స్టార్ నొద్రిబెక్ అబ్దుసత్రోవ్‌ను 1.5-0.5తో చిత్తు చేసిన తెలంగాణ కుర్రా డు, వ్యూహాత్మక ఎత్తుగడలతో టైటిల్‌కు ఒక అడుగు దూరంలో నిలిచాడు. అయితే, వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఓడించి ఊపుమీదున్న ప్రజ్ఞానంద క్వార్టర్స్‌లో కరౌనాతో 3-4తో ఓడి టైటిల్ రేసు నుంచి నిష్క్రమించాడు. అమెరికా గ్రాండ్‌మాస్టర్లు లెవొన్ అరోనియన్, హన్స్ మొకే నీమన్‌లు సెమీస్‌లో బరిలో ఉన్నారు.

## సిరాజ్‌పై అసిస్టెంట్ కోచ్ డస్కాటే ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్‌పై అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే ప్రశంసల జల్లు కురిపించాడు. సిరాజ్.. టీమిండియా బౌలింగ్ సింహం అని కొనియాడాడు. అతని అంకిత భావం, పోరాట స్ఫూర్తి అద్భుతమన్నాడు. సిరాజ్ వంటి ఆటగాడు జట్టులో ఉండటం టీమిండియా అదృష్టమని తెలిపాడు. ఎన్ని ఓవర్లు వేసినా అలిసిపోడని, జట్టు కోసం అదనపు బాధ్యత తీసుకునేందుకు ఎప్పుడూ ముందుంటాడని చెప్పుకొచ్చాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో సిరాజ్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడిన సిరాజ్ 32 సగటుతో 13 వికెట్లు తీసాడు. జస్‌ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో (6/70) ఆరు వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. లార్డ్స్ టెస్ట్‌లో బ్యాట్‌తోనూ జడేజాతో కలిసి టీమిండియా విజయం కోసం పోరాడాడు. కానీ దురదృష్టవశాత్తు ఆఖరి వికెట్‌గా వెనుదిరగడంతో భారత్‌కు ఓటమి తప్పలేదు. నాలుగో టెస్ట్ బుధవారం నుంచి మాంచెస్టర్ వేదికగా జరగనుంది.ఈ మ్యాచ్ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన ర్యాన్ టెన్ డస్కాటే.. సిరాజ్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుతూ ప్రశంసల జల్లు కురిపించాడు. ' మహమ్మద్ సిరాజ్ వంటి ఆటగాడు జట్టులో ఉండటం టీమిండియా అదృష్టం.

## సింగరేణి పీఆర్ఓకు జర్నలిజంలో డాక్టరేట్

- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా స్వీకరణ
- అభినందించిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి హైదరాబాద్ కార్యాలయంలో ప్రజా సంబంధాల అధికారి (పీఆర్ఓ)గా పనిచేస్తున్న శ్రీరాముల శ్రీకాంత్ తాను సమర్పించిన పరిశోధన అధ్యయనానికి తెలంగాణ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు. నిజామాబాద్‌లోని తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ నుంచి డాక్టరేట్ సర్టిఫికెట్‌ను శ్రీరాముల శ్రీకాంత్ స్వీకరించారు. 'సాంఘిక, రాజకీయ ఉద్యమాల్లో సామాజిక మాధ్యమాల పాత్ర, తెలంగాణ ఉద్యమంపై కేసు స్టడీ'అనే అంశంపై తాను సమర్పించిన పరిశోధనా త్మక అధ్యయనానికి ఆయనకు ఈ డాక్టరేట్‌ను బహూకరించారు. ఉవ్వెత్తున సాగిన తెలంగాణ ఉద్యమంలో యువత అగ్రభాగంలో నిలిచారు. దీనికి ఉద్యమ ఆకాంక్షను విస్తృతంగా జనబహుళ్యంలోకి తీసుకెళ్లడంలో, సామాన్యుల భావ వ్యక్తీకరణకు సోషల్ మీడియా దోహదపడిరది. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ విధంగా సోషల్ మీడియా కీలక భూమిక పోషించింది అని వివరిస్తూ శ్రీకాంత్ తన పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఇప్పటి వరకు సింగరేణి ఉద్యోగుల్లో పీహెచ్‌డీ సాధించిన వారు అతి కొద్ది మంది మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత చదువుల పట్ల జిజ్ఞాసతో శ్రీకాంత్ పీహెచ్‌డీ సాధించటంపై ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ తన అభినందనలు తెలిపారు. వృత్తి బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత విద్యార్హతలు సాధించాలనుకునే వారికి ప్రేరణను ఇస్తుందన్నారు. తన పరిశోధన అనుభవంతో సింగరేణి ప్రజా సంబంధాల విభాగానికి కూడా మంచి పేరు తీసుకువస్తారని ఆకాంక్షించారు. అలాగే ఈడీ(కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, జీఎం (మార్కెటింగ్) టి.శ్రీనివాస్, సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

## చెరువును తలపిస్తున్న నాంపల్లి ఎంపీడీవో కార్యాలయం

- ప్రజలు కార్యాలయంలోకి వెళ్లడానికి ఇబ్బందిగా మారిన వైనం
- అధికారుల నిర్లక్ష్యానికి నిండు నిదర్శనం
- కనీసం మట్టి పోయించుకునే సోయిలేని అధికారులు
- మండలం అభివృద్ధి కార్యాలయం పరిస్థితి ఇలా ఉంటే?
- గ్రామాల అభివృద్ధి దేవుడు ఎరుగు



**మర్రిగూడ నాంపల్లి. జూలై 18(జనంసాక్షి)** చెరువును తలపిస్తున్న నాంపల్లి ఎంపీడీవో కార్యాలయం నల్లగొండ జిల్లా, నాంపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం గురువారం రాత్రి కురిసిన వర్షం వల్ల, కార్యాలయ ఆవరణ మొత్తం నీటితో నిండి చెరువును తలపిస్తుంది. నాంపల్లి మండలం అభివృద్ధి కార్యాలయం ఈ విధంగా ఉంటే. గ్రామాల అభివృద్ధి దేవుడు ఎరుగని ప్రజలు ఆరోపిస్తున్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలోకి ప్రజలు వెళ్లడానికి చాలా ఇబ్బందులకు గురి అయ్యారు. ముఖ్యంగా కార్యాలయంలో వివిధ పనుల నిమిత్తం వచ్చిన వృద్ధులు. వికలాంగులు కార్యాలయంలోకి వెళ్లలేక ఇబ్బంది పడ్డారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల, శుక్రవారం పూర్తిగా పౌరసేవలు నిలిచిపోయాయి. వర్షకాలంలో కనీసం కార్యాలయం ఆవరణంలో మట్టి పోయించుకునే సోయి లేకుండా పోయింది అధికారులకు అంటూ ప్రజలు హేళన చేస్తున్నారు. తక్షణమే కార్యాలయం ఆవరణ మొత్తం మట్టి పోయించి, నీరు నిలవకుండా ప్రజలకు ఇబ్బంది లేకుండా, చూడాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## ఇషాన్ కిషన్‌కు సన్‌రైజర్స్ గుడ్ బై?

ఐపీఎల్ 2025 సీజన్‌లో తీవ్రంగా నిరాశపర్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్ అప్‌కమింగ్ సీజన్‌పై ఫోకస్ పెట్టింది. టైటిలే లక్ష్యంగా జట్టును తయారు చేస్తోంది. ఇప్పటికే కొత్త బౌలింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ పేసర్ వరుణ్ ఆరోన్‌ను నియమించింది. జట్టు ప్రక్షాళనపై కూడా ఫోకస్ పెట్టింది. జట్టులో కొనసాగించే ఆటగాళ్లతో పాటు రిలీజ్ చేసే ఆటగాళ్ల జాబితాను రూపొందిస్తోంది. రిటెన్షన్ ప్రక్రియకు ముందే ట్రేడింగ్ విండో ద్వారా ఆటగాళ్లను మార్చుకునే వెసులు బాటు కూడా పరిశీలిస్తోంది. ట్రేడింగ్ విండో ద్వారా కోల్‌కతా నైట్‌రైడర్స్ స్టార్ బ్యాటర్ వెంకటేష్ అయ్యర్‌ను జట్టులోకి తెచ్చుకోవాలని సన్‌రైజర్స్ భావిస్తున్నట్లు జాతీయ మీడియాలో పలు కథనాలు వచ్చాయి. వెంకటేష్ అయ్యర్‌కు బదులు ఇషాన్ కిషన్‌ను ఇచ్చేందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ సిద్దమైనట్లు తెలుస్తోంది. మరోవైపు వెంకటేశ్ అయ్యర్‌ను వదులుకునేందుకు కేకేఆర్ ట్రేడింగ్ విండో ఓపెన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో వెంకటేశ్ అయ్యర్‌ను కేకేఆర్.. రూ. 23.75 కోట్ల భారీ దరకు కొనుగోలు చేసింది. కానీ అతను దారుణంగా విఫలమయ్యాడు. 20 పరుగుల సగటుతో 142 పరుగులు మాత్రమే చేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ 354 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ ఉంది. అయితే చాలా మ్యాచ్‌ల్లో ఇషాన్ కిషన్ విఫలమయ్యాడు. అతని వైఫల్యం సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయవకాశాలను ప్రభావితం చేసింది. క్యాష్ డీల్ ద్వారా వెంకటేష్ అయ్యర్ తీసుకోవడానికి సన్‌రైజర్స్ ప్రయత్నం చేయవచ్చని కూడా ప్రచారం జరుగుతోంది.

## పాఠశాలలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తనిఖీ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, జూలై 18 (జనం సాక్షి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలో నిర్మాణంలో ఉన్న పాఠశాలల పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పర్యటించి, అంకంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మడిపల్లి గ్రామంలో ఎంపీపీఎస్, నిర్మాణంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల, ఉషన్నపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మెట్లపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కిష్టంపేట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలను తనిఖీ చేశారు. అంకంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని, అధికారులు పూర్తి సహకారం అందించాలని, నిర్మాణ పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. మడిపల్లి, ఉషన్నపల్లిలోని పాఠశాలల నిర్మాణ పనులను వేగవంతం చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని, మడిపల్లి పాఠశాలలో ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులు చేపట్టాలని ఆదేశించారు. మొట్లపల్లిలో జడ్‌పీహెచ్‌ఎస్ ఆవరణలో కలెక్టర్ మొక్క నాటారు. పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచాలని మండల పంచాయతీ అధికారికి సూచించారు. ఈ పర్యటనలో ఎంపీడీవో పూర్ణ చందర్ రావు, మండల పంచాయతీ అధికారి ఆరిఫ్, పంచాయతీరాజ్ ఏఈ శ్రవణ్, మండల విద్యాశాఖ అధికారి మహేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**ఆధార్ అప్డేట్ కోసం ఆగస్టు 5-8 వరకు ప్రత్యేక క్యాంపు**

ఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్‌లో ఆధార్ అప్డేషన్ కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ప్రకటించారు. నూతన ఆధార్ కార్డు కోసం మీసేవ ద్వారా జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్, తల్లి లేదా తండ్రి అప్డేటెడ్ ఆధార్ కార్డు అవసరమని, అడ్రస్ మార్పు కోసం ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్, నివాస సర్టిఫికెట్, బ్యాంకు పుస్తకం లేదా పోస్టల్ బుక్‌తో అటెస్టెడ్ దరఖాస్తు ఉండాలని తెలిపారు. పేరు స్పెల్లింగ్ సవరణకు ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్, పాన్ కార్డు, ఎస్ఎస్‌సీ మార్కుల మెమో, డ్రైవింగ్ లైసెన్స్ లేదా మైనర్ అయితే బర్త్ సర్టిఫికెట్, పెళ్లి తర్వాత పేరు మార్పు కోసం సబ్ రిజిస్టర్ జారీ చేసిన మ్యారేజ్ సర్టిఫికెట్, పెళ్లి ఫోటో, ఇతర గుర్తింపు కార్డులు, పూర్తి పేరు మార్పు కోసం గెజిటెడ్ నోటిఫికేషన్ అవసరమని పేర్కొన్నారు. డేట్ ఆఫ్ బర్త్ కరెక్షన్ కోసం బర్త్ సర్టిఫికెట్, 21 ఏళ్లు పైబడినవారికి ఫోటోతో మార్కుల మెమో లేదా ఇండియన్ పాస్‌పోర్ట్ ఉండాలని, బయోమెట్రిక్ అప్డేట్‌కు సాధారణంగా రూ.100 చెల్లించాల్సి ఉన్నా, ఈ క్యాంపులో ఉచితమని తెలిపారు. ఆధార్ అప్డేషన్ అవసరమైనవారు 15 రోజుల్లో డాక్యుమెంట్లు సిద్ధం చేసుకోవాలని, క్యాంపును ప్రజలు, ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

**బక్కిని నరసింహులు, నన్నూరి నర్సిరెడ్డి పిలుపు**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 18 (జనంసాక్షి) :**

శుక్రవారం రోజు తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం పార్లమెంట్ అడ్ హాక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ కార్యాలయంలో జరిగింది. ముఖ్య అతిథులుగా జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కిని నరసింహులు , జాతీయ పార్టీ అధికార ప్రతినిధి, టీటీడీ బోర్డు సభ్యులు, కరీంనగర్ పార్లమెంట్ పరిశీలకులు నన్నూరి నర్సిరెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్న కమిటీలు పూర్తిచేసి గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని, గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ ఉందని, పార్టీ ప్రభావం ఎంత ముఖ్యమో స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి విజయం సాధించే ఇమేజ్ ఉంటే ముఖ్యమన్నారు. పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులు వ్యక్తిగత ఓటు బ్యాంక్ కలిగి ఉంటే ఎన్నికలలో గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. గ్రామ స్థాయి నుండి పార్టీ కార్యకర్తలు సమన్వయంతో కలిసి పనిచేయాలని, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి, రైతుల కోసం, బీసీల కోసం, మహిళల కోసం, యువత కోసం చేసిన కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచే విధంగా కార్యకర్తలు సైనికుల పనిచేయాలని అన్నారు. పార్టీ శ్రేణులు ఎన్నికలలో కసితో పనిచేసి తెలుగుదేశం పార్టీ సత్తా చాటాలన్నారు.



టిఆర్ఎస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉండి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని, గ్రామాలలో అభివృద్ధి కుంటుపడేసి కుట్రలు కుట్రంతాలతో పాలన సాగించారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు అధికారం కోల్పోగానే చంద్రబాబుపై పిచ్చెక్కి మాట్లాడుతున్నా రన్నారు. నిధులు రాహుల్ గాంధీకి, నీళ్లు చంద్రబాబుకు అని మళ్ళీ ఆంధ్ర, తెలంగాణ సెంటిమెంటు తెరమీదకి తెస్తున్నారు. తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ పార్టీ పట్ల అప్రమత్తంగా ఉండి తెలంగాణలో వారి కుట్రలు కుతంత్రాలు, డ్రామాలు, సాగనివ్వకుండా తిప్పుకొట్టాలన్నారు. బిఆర్ఎస్ నాయకులు గోదావరి బనకచర్ల ప్రాజెక్టుల నీటి సమస్య తెరపైకి తెచ్చి సెంటిమెంట్తో పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. బనకచర్లపై కేసీఆర్ కుటుంబం రాజకీయం మానుకోవాలని అన్నారు. కేంద్రంకు స్పష్టత ఉందని, గోదావరి నుంచి సముద్రంలో కలిసే మిగులు జలాలు ఆంధ్రప్రదేశ్ వాడుకుంటుందని దీనివల్ల తెలంగాణకు ఎలాంటి నష్టం లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని ప్రజలు తూ అని గద్దె దింపిన వారికి సిగ్గు లేదన్నారు.

తెలంగాణలో ఎన్నికలు వస్తే చంద్రబాబు పేరును వాడుకొని సెంటిమెంట్ రగిల్చి కాలం గడపాలని చూస్తున్నారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన ప్రజలకు తెలుసు కెసిఆర్ నాయకత్వంలో సామాజిక తెలంగాణ రాలేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వము అధికారంలో ఉన్నప్పుడు నీళ్లు నిధులు, నియామకాల గురించి ఎందుకు మాట్లాడలేదు అన్నారు. రోజా ఇంట్లో చేపల పులుసు, రొయ్యల పులుసు తిని రాయలసీమను రతనాలసీమ చేస్తానన్నది కేసీఆర్ కాదా? చంద్రబాబు అంటే నిప్పు కణం తాకితే మసైపోతారని తెలిసి కూడా బాబు పేరు తలవనిదే కెసిఆర్ కుటుంబానికి నిద్ర పట్టడం లేదు. రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయి అభివృద్ధిలో పోటీ పడుతున్నాయి. ఇంకా తెలంగాణ గురించి కేసీఆర్ కుటుంబం ఏడుపు ఎందుకు? తెలంగాణను అభివృద్ధి చేయలేక రజాకర్ల పాలన సాగించిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. తెలుగుదేశం పార్టీ నాడు అభివృద్ధి చేసింది, అధికారంలోకి వస్తే అభివృద్ధి చేసేది కూడా తెలుగుదేశం పార్టీ అని గ్రామాలలో ప్రతి ఇంటి తలుపు తట్టి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించాలని అందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ గొల్లపల్లి ఆనంద్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ వెంకటేష్ గౌడ్, పార్లమెంట్ అడ్ హాక్ కమిటీ సభ్యులు కళ్యాణపు ఆగయ్య, దామెర సత్యం, ఆవునూరు దయాకర్ రావు, బత్తుల శ్రీనివాస్ మచ్చ ఆంజనేయులు, నాగుల బాల గౌడ్, టీగుట్ల రమేష్ కుమార్ ,రొడ్డ శ్రీనివాస్, రోడ్డ శ్రీధర్, లంక భాస్కర శర్మ, తాటికొండ శేఖర్, ఆకుల కాంతయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
19 జూలై 2025

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



వరంగల్ ప్రతినిధి, జూలై 18 (జనంసాక్షి): కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ ఎల్బీనగర్ లోని ఏ వన్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం పురపాలికల్లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ముఖ్య అతిధిగా పాల్గొని, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలసి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 100 మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ. 2.41 కోట్ల వడ్డీలేని రుణాలు, 98 మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ.12.46 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కులు, 2690 లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబాలతో పాటుగా రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరు మీద అన్ని పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్ళుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన విద్య అందించడంతోపాటు విద్యార్థులకు గతంలో ఉన్న స్కాలర్షిప్ బకాయిలు కూడా ప్రభుత్వం చెల్లిస్తూ పాఠశాల ప్రారంభమైన రోజే విద్యార్థులకు యూనిఫాములు టెక్ట్స్ నోట్బుక్కులు అందించడం జరిగిందన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ బల్దియా పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి మహిళలను శిక్షణ ఇప్పించి వారికి టెక్స్టైల్ పార్క్ లో ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. బల్దియా ఆధ్వర్యంలో శిక్షణ పొంది ధూప నైవేద్యం అగర్బత్తుల తయారీ ద్వారా, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం 17 రకాల వ్యాపారాలను గుర్తించి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇటుకల సప్లై చేసే కాంట్రాక్టులను కూడా పొదుపు సంఘ మహిళలకు కట్టబెడుతున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో కార్యచరణలు అమలు చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి కోసం ఆర్టీసీ అద్దె బస్సులు కుట్టుమిషన్లు, పెట్రోల్ పంపులు ఎంటర్ప్రైజెస్, పాడి గేదెలు పెరటి కోళ్లు, పౌల్ట్రీ మదర్ యూనిట్లు సంచార చేపల వ్యాపార కేంద్రాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ధాన్యం కొనుగోలు కేంద్రాల స్థాపన వంటి అనేక సేవలను జిల్లాలో మహిళా సంఘాల ద్వారా అందజేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

అంతకుముందు విద్యార్థులచే ప్రదర్శించిన నృత్య రూపకాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం మహిళ సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన వివిధ రకాల చేనేత ఉత్పత్తులు, తినుబండారాలు తదితర స్టాల్స్ లను మంత్రి, మేయర్, కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఏసిపి శుభం, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిసిఎస్ ఓ కిష్టయ్య, ఆదనవు కమిషనర్ జోనా, కార్పొరేటర్లు మహమ్మద్ ఫురా?న్ కావేటి కవిత పల్లం పద్మ గుండు చందన పూర్ణచందర్, మరుపల్ల రవి, చింతాకుల అనిల్ కుమార్, భోగి సువర్ణ పోశాల పద్మ , ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రమేష్, సంభందిత శాఖల అధికారులు, మెప్మా రజిత, టీఎం సి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాట్లు వేయడానికి నీళ్లు ఇవ్వండి

- రైతులపై కక్ష సాధింపులు వద్దు
- కన్నెపల్లి పంపుహౌస్ మోటార్లు అన్చేసి..నీటిని ఎత్తిపోయాలి
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్కుమార్ డిమాండ్



కరీంనగర్ బ్యూరో (జనంసాక్షి) : ఉత్తర తెలంగాణలో రైతులు నాట్లు వేసుకోవడానికి కావాల్సిన సాగునీరును అందించేందుకు కన్నెపల్లి పంపుహౌస్లను వెంటనే అన్చేసి నీటిని ఎత్తిపోయాలని మాజీ ఎంపీ వినోద్కుమార్ డిమాండ్చేసారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సాగునీరు అందక రైతులు పడుతున్న ఇబ్బందులపై అందోళన వ్యక్తం చేస్తూనే.. కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోసే విషయంలో ప్రభుత్వం చూపుతున్న కక్షసాధింపు చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేసారు. మేడిగడ్డ ఎగువన ఉన్న ఎల్లంపల్లి, మధ్యమానేరు, దిగువమానేరు జలాశయాలు, చెరువులు వెలవెల బోతున్నాయన్నారు. ఈ ప్రాజెక్టుల నుంచి అతి త్వరలోనే మంచినీరు సరఫరాచేయలేని దుస్థితి ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. మేడిగడ్డ బరాజ్ వద్ద 82వేల పైచిలుకు క్యూసెక్కులు అంటే రోజుకు 7 నుంచి 8 టీఎంసీల నీరు సముద్రం పాలవుతుందన్నారు. మేడిగడ్డ బరాజ్తో ఎటువంటి సంబంధం లేకుండా.. కన్నెపల్లి పంపుహౌస్ నుంచి నీటిని ఎత్తిపోయడానికి అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం మేడిగడ్డ వద్ద ఉన్న రివర్ లెవల్ను పరిగణలోకి తీసుకొని చూస్తే.. అక్కడ 96 మీటర్ల మేరకు ప్రవాహం ఉందన్నారు. మేడిగడ్డ బరాజ్తో ఎటువంటి సంబంధం లేకుండానే కన్నెపల్లి పంపుహౌస్ నుంచి నీటిని ఎత్తి పోయడానికి కేవలం 93.5 నుంచి 94 మీటర్ల ప్రవాహం ఉంటే సరిపోతుందన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను లోతుగా చూస్తే మేడిగడ్డ బరాజు తో ఎటువంటి సంబంధం లేకుండానే కన్నెపల్లి పంపుహౌస్ నుంచి రోజుకు 20వేలపై చిలుకు క్యూసెక్కుల నీటిని ఎత్తిపోసుకునే అవకాశం ఉందన్నారు. తద్వారా రోజుకు రెండు టీఎంసీల చొప్పున నీటి ఎత్తిపోసి.. ఎగువన ఉన్న అన్ని ప్రాజెక్టులను నింపుకోవడానికి అస్కారం ఉందన్నారు. నిజానికి కన్నెపల్లి పంపుహౌస్ నుంచి అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకు ఎత్తిపోయడానికి నేషనల్ డ్యాం సెప్టీ అధారిటీ (ఎన్డీఏ) ఎక్కడ అభ్యంతరం తెలుపలేదని గుర్తుచేసారు. అక్కడి నుంచి ఎల్లంపల్లి–మధ్యమానేరు– దిగువమానేరు–మల్లన్నసాగర్–కొండపోచమ్మ రిజర్వాయర్తో పాటుగా ఎగువమానేరు వరకు ప్రస్తుతం నీటిని ఎత్తిపోసుకునే అవకాశం ఉందన్నారు. నీటిని ఎత్తిపోసే విషయంలో కాంగ్రెస్ సర్కారు ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, అలాగే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి చూపుతున్న వివక్ష, నిర్లక్ష్యం వల్ల ఇప్పుడు లక్షలాది మంది రైతుల జీవితాలు ఆగమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సమయంలో నార్లు వేసుకోవడానికి ఒక్కసారి సాగునీరు అందిస్తే రైతులకు అండగా నిలిచినట్లు అవుతుందన్నారు. విలేకరుల సమావేశంలో.. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, సిరిసిల్ల జెడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు సిద్దం వేణు, మాజీ గ్రంథాలయ ఛైర్మన్లు ఏనుగు రవీందర్రెడ్డి, పొన్నం అనిల్, ప్రాథమిక సహకార సంఘం ఛైర్మన్ రమణరావు తదిరులు పాల్గొన్నారు.

# ఏసీపీ మహేష్ బాబు ఆకస్మిక మృతి

- నేడు కరీంనగర్లో అంత్యక్రియలు





కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 18 (జనంసాక్షి) : కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో విషాదం అలుముకుంది. పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో ఏసీపీగా పనిచేస్తున్న మహేష్ శుక్రవారం గుండెపోటుతో ఆకస్మిక మృతిచెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో మహేష్ బాధపడుతున్నారు. ఈ క్రమంలో హుజురాబాద్ నుండి కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో విధులు నిర్వర్తించేందుకు నిత్యం వెళ్తుంటారు. శుక్రవారం ఉదయం ఉన్నట్లుండి ఒక్కసారిగా అపస్మారక స్థితికి చేరుకున్న ఏసీపీ మహేష్ను వెంటనే హుజురాబాద్ సర్కారు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అప్పటికే పరిస్థితి చేయిదాటిపోయిందని గమనించిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు గంటకుపైగా సీపీఆర్ చేసినా ఫలితం లేకుండాపోయింది. మహేష్ మరణించినట్టుగా డాక్టర్లు ధృవీకరించడంతో ఆయన మృతదేహాన్ని స్వగ్రామమైన కరీంనగర్ తరలించారు. శనివారం ఉదయం అంత్యక్రియలు జరగనున్నాయి. 1995 బ్యాచ్కు చెందిన మహేష్ మృతిపట్ల పోలీసు ఉన్నతాధికారులు సంతాపం వ్యక్తంచేశారు. ఆయన సతీమణి వి.మాధవి హుజురాబాద్ డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఎస్సైగా వృత్తిని ప్రారంభించిన మహేష్, తన సతీమణి మాధవితో కలిసి ఒకేసారి సీఐగా, ఆపై ఏసీపీగా పదోన్నతులు పొందారు. ఫ్రెండ్లీ పోలీస్ అధికారిగా ప్రజల మన్ననలు పొందిన ఆయన సేవలు అమోఘం. మహేష్ మృతి పట్ల కరీంనగర్ సీపీ గౌస్ ఆలం తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, డీఎస్పీ మాధవిని ఓదార్చారు.

### మహేష్ పార్థివ దేహానికి నివాళు లర్పించిన సీపీ

మహేష్ పార్థివ దేహానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం నివాళు లర్పించారు. కరీంనగర్లోని కట్టరాంపూర్లో ఉన్న మహేష్ నివాసానికి చేరుకున్న సీపీ గౌస్ ఆలం, పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. మహేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శోకసంద్రంలో ఉన్న మాధవికి, ఆమె కుమారులకు ధైర్యం చెప్పారు. కమీషనర్తో పాటు అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ, కమిషనరేట్కు చెందిన పలువురు పోలీస్ ఉన్నతాధికారులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# ప్రాణాపాయ స్థితి నుంచి.. పరీక్ష హాల్కు..

- 17 ఏండ్ల యువతికి పునర్జన్మను ప్రసాదించిన ఉస్మానియా డాక్టర్లు
- సూపర్ అర్జెంట్ కేటగిరిలో లివర్ కేటాయించిన జీవన్దాన్
- 24 గంటల్లోనే ట్రాన్స్ప్లాంటేషన్.. రెండువారాలకే సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జి
- ఉస్మానియా డాక్టర్లను అభినందించిన మంత్రి దామోదర రాజనర్సింహ





హైదరాబాద్, జులై 18 (జనంసాక్షి) : సరిగ్గా రెండు నెలల కిందట ప్రాణాపాయ స్థితిలో కోమాలో ఉన్న ఓ యువతి, ఇప్పుడు బీటెక్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు హాజరవుతోంది. ఆమెకు లివర్ ట్రాన్స్ప్లాంటేషన్ చేసి పునర్జన్మను ప్రసాదించిన ఉస్మానియా హాస్పిటల్ డాక్టర్లు, ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. జూబ్లిహిల్స్లో తల్లితో పాటు నివాసం ఉంటున్న బ్లెస్సీ గౌడ్ ఈ ఏడాది మే నెలలో జ్వరం బారిన పడింది. చికిత్స కోసం తల్లి ఆమెను ప్రైవేటు హాస్పిటల్లో అడ్మిట్ చేయించింది. 5 రోజుల తర్వాత ఆ యువతి కోమాలోకి వెళ్లింది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆమెను మే 12వ తేదీన కుటుంబ సభ్యులు ఉస్మానియా హాస్పిటల్లో చేర్పించారు. బ్లెస్సీని పరీక్షించిన ఉస్మానియా వైద్యులు, ఆమె లివర్ పూర్తిగా పాడైపోయిందని గుర్తించారు. 48 గంటల లోపల ఆమెకు లివర్ ట్రాన్స్ప్లాంటేషన్ చేస్తేనే బతుకుతుందని, లేదంటే ఆమె చనిపోయే ప్రమాదం ఉందని కుటుంబ సభ్యులకు వివరించారు. కాలెయ దానానికి ఆమె తల్లి, కుటుంబ సభ్యులు ముందుకొచ్చారు. వారిని పరీక్షించిన వైద్యులు, బ్లెస్సీకి వారి కాలెయం సరిపోలడం లేదని తేల్చారు. బ్లెస్సీ పరిస్థితిని వివరిస్తూ, అన్ని ఆధారాలతో లివర్ కోసం జీవన్దాన్ సూపర్ అర్జంట్ కేటగిరీలో డోనర్ కోసం రిజిస్టర్ చేశారు. జీవన్దాన్ సూపర్ అర్జంట్ లివర్ ట్రాన్స్ప్లాంటేషన్ ఎక్స్పర్ట్ టీమ్ ఈ రిక్వెస్ట్ను పరిశీలించి, లివర్ ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అదే సమయంలో ఓ ప్రైవేటు హాస్పిటల్లో బ్లెస్సీ బ్లడ్ గ్రూప్నకు మ్యాచ్ అయ్యే వ్యక్తి బ్రెయిన్ డెత్ అయ్యారు. ఆ వ్యక్తి లివర్ను, బ్లెస్సీ కోసం జీవన్దాన్ కేటాయించింది. మే 12వ తేదీన బ్లెస్సీ ఉస్మానియాలో అడ్మిట్ అవగా, మే 14వ తేదీన ఉస్మానియా సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం హెచ్వోడీ మధుసూదన్ నేతృత్వంలోని వైద్యుల బృందం ఆమెకు ట్రాన్స్ప్లాంటేషన్ చేసింది. రెండు వారాల తర్వాత బ్లెస్సీని హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం ఆమె పూర్తిగా కోలుకుని, ఫస్ట్ ఇయర్ బీటెక్ ఎగ్జామ్స్కు హాజరవుతోంది. ఈ సందర్భంగా బ్లెస్సీ, ఆమె తల్లి తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బ్లెస్సీ, ఈరోజు పరీక్షలకు హాజరవుతుండడం పట్ల ఉస్మానియా డాక్టర్లు సంతోషం వ్యక్తం చేశారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం హెచ్వోడీ మధుసూధన్ శుక్రవారం ఈ కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. దేశంలో సూపర్ అర్జెంట్ కేటగిరీలో ప్రభుత్వ హాస్పిటల్లో ట్రాన్స్ప్లాంటేషన్ జరగడం ఇదే తొలిసారి అని ఆయన తెలిపారు. ఉస్మానియా వైద్యులు, జీవన్దాన్ టీమ్ వేగంగా స్పందించడంతో పాటు, బ్లెస్సీ అదృష్టంకొద్దీ సకాలంలో ఆమెకు మ్యాచ్ అయ్యే లివర్ దొరికిందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. బ్లెస్సీకి పూర్తి ఉచితంగా లివర్ ట్రాన్స్ప్లాంటేషన్ చేశామని, ఇందుకు సహకరించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సీఎం రేవంత్రెడ్డికి మధుసూదన్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బ్లెస్సీని సంపూర్ణ ఆరోగ్యవంతురాలిగా మార్చి, ఆమెకు పునర్జన్మను ప్రసాదించిన ఉస్మానియా డాక్టర్ల బృందాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించారు. ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లతో సమానంగా ప్రభుత్వ హాస్పిటళ్లలో వైద్య సేవలు అందిస్తున్నామని, ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. జీవన్దాన్ను బలపర్చి, ఆపదలో ఉన్న పేద ప్రజలకు అవయవాలు అందేలా చర్యలు తీసుకున్నామని మంత్రి గుర్తు చేశారు.

# ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక దృష్టి: భట్టి

నాగార్జునసాగర్, జులై18 (జనంసాక్షి) : రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులన్నింటినీ పర్యవేక్షిస్తున్నామని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రాజెక్టుల ఆధునీకరణ జరగాల్సి ఉందని చెప్పారు. నాగార్జునసాగర్ హైడ్రో పవర్ప్లాంట్ను భట్టి విక్రమార్క సందర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఏడాదిలో 2వేల మెగావాట్ల అధిక విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అంచనాలకు మించి విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. హరిత విప్లవం కోసం కాంగ్రెస్ అనేక ప్రాజెక్టులు నిర్మించింది. ప్రపంచదేశాలకు పంట ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగిందని అన్నారు.

# ఔటర్పై లారీని ఢీకొన్న కారు

**ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం**

హైదరాబాద్, జులై18 (జనంసాక్షి) : రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున 3గంటల సమయంలో లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు చనిపోయారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కారులో చిక్కుకుపోయిన మృతదేహాలను బయటకు తీశారు. మృతులను మాలోత్ చందులాల్ (29), గుగులోత్ జనార్దన్ (50), కావలి బాలరాజు (40), జాడ కృష్ణ, దాసరి భాస్కరరావుగా గుర్తించారు.

# పుట్టిన రోజునే కొడుకును అరెస్ట్ చేశారు

- విపక్ష నేతలను టార్గెట్ చేస్తున్న మోడీ
- ఇడిని దుర్వినియోగం చేస్తున్నారు: భగేల్


రాయ్పూర్, జులై18 (జనంసాక్షి) : మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు తన కుమారుడిని అరెస్టు చేయడంపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఛత్తీస్గఢ్ మాజీ సీఎం భూపేశ్ బఘేల్ తీవ్రంగా స్పందించారు. విపక్ష నేతలను భాజపా టార్గెట్ చేస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. భూపేశ్ తనయుడు చైతన్య బఘేల్ను దుర్గ్ జిల్లా భిలాయ్లోని నివాసంలో ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ పరిణామంపై భూపేశ్ బఘేల్ భిలాయ్లో మీడియాతో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా నా ఇంటికి ఈడీని పంపారు. భూపేశ్ బఘేల్ ఇలాంటి వాటికి భయపడడు. మేం తలవంచం. సత్యం వైపు నిలబడి పోరాడతాం. ఓ వైపు ఈసీ సహకారంతో బిహార్లో ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. మరోవైపు, ఈడీ, ఐటీ, సీబీఐ, డీఆర్ఐ వంటి సంస్థలను దుర్వినియోగపరుస్తూ విపక్ష నేతలను అణచివేస్తున్నారు. ఇప్పుడు దేశ ప్రజలు వీటిని బాగా అర్థం చేసుకుంటున్నారని అన్నారు. గతంలో ఈడీ అధికారులు నా ఇంట్లో సోదాలు చేసి రూ. 33 లక్షలు గుర్తించారు. ఇప్పుడు మళ్లీ వచ్చారు. దీఈడీ అధికారుల దర్యాప్తునకు మేం పూర్తిగా సహకరిస్తాం. వారు నమ్మినా, నమ్మకపోయినా ప్రజాస్వామ్యం, న్యాయ వ్యవస్థలపై మాకు విశ్వాసం ఉంది. చైతన్య పుట్టిన రోజున అరెస్టు చేశారు. ప్రపంచంలో ఏ ప్రజాస్వామ్యంలోనైనా మోదీ, అమిత్ షా ఇచ్చినటువంటి బర్త్డే గిఫ్ట్ ఎవరూ ఇవ్వలేరు. నా పుట్టిన రోజున ఈ గౌరవ నేతలు నా సలహాదారుడు, ఇద్దరు ఓఎస్డీల ఇళ్లకు ఈడీని పంపారు. ఇప్పుడేమో నా తనయుడి పుట్టిన రోజున ఈడీ బృందం నా ఇంటిపై దాడులు చేస్తోంది. ఈ బహుమతులకు కృతజ్ఞతలు. వీటిని నా జీవితాంతం గుర్తుంచుకుంటాను అని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. ఈడీ అధికారులు చైతన్యను రాయ్పూర్లోని ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు.

# కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన

## రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన

**రెండు రాష్ట్రాల సిఎంలు మాట్లాడుకోవద్దా?**

**కెటిఆర్, హరీష్ రావుల తీరుపై జగ్గారెడ్డి ఫైర్**



హైదరాబాద్, జులై 18 (జనంసాక్షి) : కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన, రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన అని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. బావ బామ్మర్దులది పనికిమాలిన ఏడుపు అంటూ కెటిఆర్,హరీష్రావులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ ప్రజల పట్ల బాధ్యత లేదని విమర్శించారు. 'మీరు ఫాం హౌజ్లో పడుకున్నారని, మమ్మల్ని కూడా ఫాం హౌజ్లోనే పడుకోమంటారా?' అంటూ జగ్గారెడ్డి దుయ్యబట్టారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని.. తెలంగాణ హక్కుల కోసమే సీఎం, మంత్రులు ఢిల్లీకి వెళ్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల అంశాలపై ముఖ్యమంత్రులు కూర్చుని చర్చించడంలో తప్పేముందని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు కళ్ళు దొబ్బినయా అంటూ మండిపడ్డారు. సెక్రటేరియట్ కట్టడానికే ఒక టర్మ్ అంత వాడుకున్నారంటూ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. కేసీఆర్ పర్మినెంట్గా ఫాం హౌజ్కే పరిమితమయ్యారంటూ వ్యాఖ్యలు చేశారు. పదేండ్లు రాజభోగాలు అనుభవించి పదవి పోయే సరికి షాక్లో ఉన్నారంటూ సెటైర్ విసిరారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం కేసీఆర్ ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్ళారా అని ప్రశ్నించారు. బట్ట కాల్చి సీఎంపై మంత్రులపై వేస్తానంటే ఎలా అంటూ ఫైర్ అయ్యారు. కేటీఆర్కు పదవి పోయాక పదవిలేదనే స్ట్రోక్, ఒకవైపు చెల్లెలి స్ట్రోక్, మరోవైపు బామ్మర్ది స్ట్రోక్ వచ్చిందంటూ సె–టైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని జగ్గారెడ్డి అన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత జై తెలంగాణ అనడం ఎందుకు అని ప్రశ్నించారు. పార్టీ నుంచి తెలంగాణ పదాన్ని తీసేసిన వాళ్లు తెలంగాణ కోసం అడిగే అర్హత ఎక్కడిదని నిలదీశారు. పార్టీ పేరులో టీ– ఎందుకు తీశారు? బీ ఎందుకు పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ పేరు నుంచి తెలంగాణ పదం తీసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పి ముక్కు నెలకు రాయాలన్నారు. 'హరీష్ రావు ఎక్కడ పడుకుంటే మాకెందుకు? ఎవడిని గోకితే మాకేంటి? మేం తొక్కేది ఉంటే డైరెక్ట్ తొక్కుతాం. పోలీసులను అడ్డు పెట్టు–కోవాల్సిన అవసరం మాకేంటి? కేటీ–ఆర్ జోకులు వేస్తున్నాడు. రేవంత్కు కేసీఆర్కు క్రేజ్ ఉంది. కేటీఆర్, హరీష్లకు క్రేజ్ ఉండడం ఏంటి? కేసీఆర్ ఉన్నన్ని రోజులే కేటీ–ఆర్, హరీష్ రావుకు ఉనికి ఉంటు–ంది. అసెంబ్లీలో రేవంత్ ఉంటాడు కాబట్టే కేసీఆర్ రావడానికి భయపడుతున్నారు. అసెంబ్లీ పెట్టమని ప్రతిపక్షం డిమాండ్ చేస్తది. ప్రభుత్వం అసెంబ్లీ పెడుతామంటే ప్రతిపక్షం భయపడుతుంది. హరీష్ అంత యాక్టింగ్ మాకు రాదు. ఉత్తమ్ యాక్టర్ కాదు... ఫైటర్. కాళేశ్వరం విషయంలో కేసీఆర్, హరీష్ చేసింది మామూలు ఓవర్ యాక్షన్ కాదు. హరీష్, కేటీ–ఆర్, బండి సంజయ్ అచానక్ లీడర్లు' అంటూ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంచలన కామెంట్స్ చేశారు. ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగం అయ్యి బనకచర్ల గురించి మాట్లాడినట్లు–న్నారన్నారు. ఫస్ట్ –టైం మంత్రి కాబట్టి అవగాహన లేకుండా ఎజెండాలో లేని అంశాన్ని మాట్లాడారని తెలిపారు. జలశక్తి శాఖ ప్రకటనలో బనకచర్ల అంశం లేనేలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# సమాచార భవన్లో బోనాల ఉత్సవాలు



హైదరాబాద్, జులై18 (జనంసాక్షి) : మాసబ్ ట్యాంక్ సమాచార పౌర సంబంధాల శాఖ సమాచార భవన్ లో బోనాల ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సమాచార శాఖ ఉద్యోగుల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపులు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సమాచార భవన్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో బోనాల సంబరాలు జరిగాయి. సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సి. హెచ్.ప్రియాంక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో సమాచార శాఖ సంచాలకులు ఎల్.ఎల్.ఆర్. కిషోర్ బాబు, అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, సమాచార శాఖ మాజీ డైరెక్టర్ సుభాష్ గౌడ్, రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, జి.ప్రసాద్ రావు, కె.వి.సురేష్, జయ రామ్మూర్తి, సహాయ సంచాలకులు ప్రణీత్ కుమార్, సత్య నారాయణ రెడ్డి, బిమల్ దేవ్, నర్సింహా గౌడ్, అకౌంట్స్ ఆఫీసర్లు పద్మ, హేమ, అనిల్, జితేందర్, దుర్గప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370